

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



v i s y i t a u m h t t p : / / e సంపుటి 10 | సంచిక 295a
శుక్రవారం | 25 ఆగస్టు 2017 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : చవితి రా. 9.32, నక్షత్రం : హస్త సా. 4.38, వర్జ్యం రా. 1.00 నుంచి రా.2.41 వరకు, రాహుకాలం: ఉ. 10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుంచి 9.08 వరకు, తిరిగి మ.12.32 నుంచి 1.23 వరకు సూర్యోదయం: ఉ. 6.05 గం; సూర్యాస్తమయం: సా. 6.32 గం.



వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కే!

సుప్రీంకోర్టు కీలక తీర్పు

- సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో పలు పిటిషన్లు
- కేసు విచారణకు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం
- ఆగస్టు 2న తీర్పును రిజర్వ్‌లో పెట్టిన ధర్మాసనం
- సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ
- సుప్రీంకోర్టు నిర్ణయం ఫాసిస్టు శక్తులకు ఎదురుదెబ్బ
- ఆధార్‌ను ప్రవేశపెట్టిన గత యూపీఏ ప్రభుత్వం
- ఆర్టికల్ 21కి ఇచ్చిన నిర్వచనమే వ్యక్తిగత గోప్యత హక్కు
- ఆధార్ పథకంపై నీలినీడలు కమ్ముకునే అవకాశం

న్యూఢిల్లీ: వ్యక్తిగత గోప్యత అంశం వ్యక్తుల ప్రాథమిక హక్కేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వ్యక్తిగత గోప్యతపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు తదితర వాటికి ఆధార్ కార్డును తప్పనిసరి చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ఆధార్‌పై విచారించేందుకు ఏర్పాటు చేసిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం.. ఈ విషయంలో ముందుగా వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కా, కాదా అన్న అంశంపై చర్చ జరగాలని కోరింది. దీంతో ఈ విషయంపై చర్చించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. కొద్ది రోజులపాటు వాదోపవాదాలు విన్న రాజ్యాంగ ధర్మాసనం.. ఆగస్టు 2న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కిందకు

మిగతా 6లో



సూర్య పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు.

వినాయక చవితి పండుగ సందర్భంగా మా కార్యాలయానికి శుక్రవారం (25 -8-2017) శెలవు. కావున శనివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం ఆదివారం (27-8-2017)

- సూర్య యాజమాన్యం



నేడు రూ. 200 నోటు విడుదల

- అధికారికంగా ప్రకటించిన ఆర్‌బిఐ
- నోటు వెనుక వైపు సాంచీ స్తూపం
- దేశ అత్యున్నత సంస్కృతిని వెల్లడించే క్రమం
- లేత పసుపు రంగులో మెరిసిపోతున్న నోటు
- ఈ నోటు రాకతో కరెన్సీ కష్టాలకు చెక్

5లో

ప్రభుత్వాన్ని దించేందుకు వ్యూహం!



11లో

- తమిళనాడులో దినకరన్ వర్గం యత్నం
- స్పీకర్ ద్వారా బలనిరూపణకు యత్నాలు
- శశికళ వ్యవహారాలపై దర్యాప్తు ముమ్మరం
- 19 ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు విజ్ఞప్తి

సాంకేతిక పాలనవైపు పరుగు

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- అక్రమ ఇసుక తరలింపు అడ్డుకట్టకు సీసీ కెమెరాలు
- జనావాసాలకు మధ్య ఉండే మద్యం షాపుల తొలగింపు
- రాష్ట్ర నీటి వాటాల విషయంలో రాజీ లేదు- అవసరమైతే న్యాయస్థానానికి
- హిజ్రాలకు పెన్షన్‌పై ఆలోచన



అమరావతి, మేజర్‌న్యూస్ : సంప్రదాయ పాలనా విధానం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికత అనుసంధానమైన పాలనా వ్యవస్థవైపు మరలుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సాంకేతికత సాయంతో మెరుగైన, పారదర్శకతతో కూడిన పాలన అందిచేందుకు అహర్నిషలు కృషిచేస్తున్నామని ఆయన వెల్లడించారు. అవినీతి అనే జబ్బు కొందరికి ఎక్కిందని దాన్ని తగ్గించేందుకే సాంకేతికతను వినియోగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని తగ్గించేందుకు, ప్రభుత్వ సేవల్ని మరింత మెరుగు పరిచేందుకు పరిష్కార వేదిక పేరిట 1100 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. దీని ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని సీఎం స్పష్టం చేశారు. ఉచిత ఇసుక, మద్యం విధానం, బెల్టు షాపులు, విశాఖలో భూ అక్రమాలపై సిట్, టౌన్ ప్లానింగ్ వంటి అంశాల్లో ప్రజల నుంచే సమాచారం తీసుకుని వారి సంతృప్తి స్థాయిని గుర్తించామని తెలిపారు. వారి నుంచి ఫిర్యాదులు తీసుకుని పరిష్కరించటంలో ప్రభుత్వ శాఖలు మెరుగ్గానే వ్యవహరిస్తున్నాయని తెలిపారు. విశాఖలో పట్టాల పంపిణీకి సంబంధించి కొందరు అధికారులు లంచాలు అడిగిన అంశంపై విచారణకు ఆదేశించామన్నారు. సమస్యల్ని సవాల్‌గా తీసుకుని పాలన అందిస్తున్నామని సీఎం అన్నారు. ఇసుక అక్రమాల్ని తగ్గించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతరాష్ట్ర రవాణాకు సంబంధించి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు పెట్టి అరెస్టు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే మద్యం అమ్మకాలకు ప్రభుత్వం వ్యతిరేకమని సీఎం వెల్లడించారు. నివాసప్రాంతాల్లో ఉండే మద్యం దుకాణాలను కూడా తొలగిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రానికి నీటి వాటాను పొందే విషయంలో ఎక్కడా రాజీ పడబోమని సీఎం స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని హిజ్రాలకూ పెన్షన్లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు సీఎం వివరించారు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

నంద్యాలలో ఉద్రిక్తత

- టీడీపీ నేతపై శిల్పా వర్గీయుల దాడి
- మధును కారులోంచి లాక్కొచ్చేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నం
- ఆత్మరక్షణ కోసం మధు గన్‌మన్ కాల్పులు
- శిల్పా చక్రపాణిపై కేసు నమోదు



నంద్యాల,సూర్యప్రతినిధి: కర్నూలు జిల్లా నంద్యాలలో గురువారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. సూరజ్ గ్రాండ్ సమీపంలోని టీడీపీ, వైసీపీ కార్యకర్త భాషా కుటుంబాన్ని పరామర్శించి తన అనుచరులతో కలిసి శిల్పా చక్రాపాణిరెడ్డి తిరిగి వస్తుండగా అదే సమయంలో గన్‌మెన్‌తో కలిసి అభిరుచి మధు పరామర్శకు వెళ్లాడు. ఇరుకైన రహదారి కావడంతో ఇద్దరి వాహనాలు ఎదురుపడటంతో వాహనాలు నిలిసిపోయాయి. వెనక్కుతీసేందుకు ఇరు వర్గాలు అంగీకరించకపోవడంతో గొడవ చెలరేగింది. అభిరుచి మధు కారు వద్దకు వెళ్లి జగదీశ్వర్‌రెడ్డి,శిల్పా అనుచరులు దాడాకి పాల్పడ్డారు. ఆయన కారుపై రాళ్లురువ్వి కారు అద్దాలు ధ్వసం చేశారు. కారులోంచి మధును లాక్కొచేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో మధు గన్‌మెన్ గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. తనను తాను కాపాడుకొనేందుకు మధు కొబ్బరి బోండాలు

మిగతా 6లో



నేపాల్-భారత్ రక్షణలో సహకారం అవసరం

నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంది

- నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టం
- ఇంధనం, జల వనరుల రంగాల్లో రెండు దేశాలు ఉమ్మడి కృషి
- నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబాతో ద్వైపాక్షిక చర్చల్లో మోడీ
- ఇరు దేశాల మధ్య 8 కీలక ఒప్పందాలు
- భూకంపం తరువాత సహాయ చర్యలపై అవగాహన ఒప్పందం
- నేపాల్ అభివృద్ధికి భారత్ ఎంతగానో సహకరించించింది: నేపాల్ ప్రధాని

న్యూఢిల్లీ: భారత్– నేపాల్‌ల మధ్య రక్షణ రంగంలో పరస్పర సహకారం అవసరమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య 8 కీలక ఒప్పందాలు కుదిరాయి. సరిహద్దు ఒప్పందాలతో పాటు భూకంపం తరువాత సహాయ చర్యలకు సంబంధించి అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా దేవుబా మాట్లాడుతూ నేపాల్ అభివృద్ధికి భారత్ ఎంతగానో సహకరించిందని అన్నారు. మరింత సహకారాన్ని అందించాల్సిందిగా భారత ప్రధానిని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, దేవుబా మధ్య సమగ్ర చర్చలు సాగడంతో పాటు ఇరు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ప్రాంతీయ సంబంధాలు, వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. దేవుబా ఉన్నతస్థాయి వ్యాపార బృ ందంతో తరలివచ్చారు. నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోడీ ఉమ్మడి పత్రికా సమావేశంలో హామీ ఇచ్చారు. నేపాల్.. భారత వ్యతిరేక కార్యకలాపాలకు వేదిక కాబోదని నేపాల్ ప్రధాని దేవుబా హామీ ఇచ్చారు. నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టమనీ, ఇంధనం, జలవనరులు తదితర రంగాలలో ప్రాజెక్టుల కోసం రెండు దేశాలు ఉమ్మడి కృషి సాగిస్తున్నాయని

మిగతా 6లో

అంతే ఇంతే!



మనమిక ఆధార్ వివరాలివ్వకపోయినా ఫర్వాలేదేమో స్వామీ

కేంద్రంలో కీలక మార్పులు

- రెండు రోజుల్లో కేంద్ర మంత్రివర్గ విస్తరణ?
- ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా మంతనాలు
- విస్తరణలో ఏడుగురు కేంద్రమంత్రులపై వేటు
- సీనియర్ మంత్రుల శాఖల్లోనూ పలు మార్పులు
- రైల్వే మంత్రి సురేశ్ ప్రభు రాజీనామాకు అంగీకారం?
- కొత్తగా మంత్రివర్గంలోకి జేడీయూ, అన్నాడీఎంకే
- అనిల్ దవే, వెంకయ్యనాయుడు స్థానాల భర్తీ
- ఎన్నికల్లో మంత్రుల సేవల వినియోగానికి పెద్దపీట
- రక్షణశాఖ జైట్లీ నుంచి మరొకరికి అప్పగింత?



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణపై ఢిల్లీలో మంతనాలు జోరందుకున్నాయి. మంత్రివర్గ విస్తరణ దిశగా పార్టీ నేతలు, కేంద్రమంత్రులతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, ప్రధాని నరేంద్ర మోడీ మంతనాలు సాగిస్తున్నారు. ఎన్డీయేలో చేరేందుకు పలు పార్టీలు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో చేపట్టనున్న ఈ మంత్రివర్గ విస్తరణలో ఏడుగురు కేంద్రమంత్రులపై వేటు పడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. సీనియర్ మంత్రుల శాఖల్లోనూ పలు మార్పులు చేయాలని మోడీ, అమిత్‌షా భావిస్తున్నట్టు సమాచారం. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఇటీవల విలీనమైన అన్నాడీఎంకే వర్గాలు ఎన్డీయేలో చేరే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా సుమారు ఒకటిన్నర సంవత్సరాలు గడువు ఉండటంతో ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ అని పలువురు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన రైల్వే ప్రమాదాల దృష్ట్యా

మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
25 ఆగస్టు 2017

టీడీపీ, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ

(నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి):కర్నూలు జిల్లా నంద్యాలలో గురువారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. సూరజ్‌గ్రాండ్ల సమీపంలోని టీడీపీ, వైకాపా వర్గాల మధ్య జరిగిన ఘర్షణ రణరంగాన్ని సష్టించింది. వైకాపా కార్యకర్త బాషా కుటుంబాన్ని పరామర్శించి తన అనుచరులతో కలిసి శిల్పా చక్రపాణిరెడ్డి తిరిగి వస్తుండగా అదే సమయంలో గన్‌మెన్‌తో కలిసి అభిరుచి మధు పరామర్శకు వెళ్లారు. ఇరుకైన రహదారి కావడంతో ఇద్దరి వాహనాలు ఎదురుపడటంతో వాహనాలను నిలిచిపోయాయి. వెనక్కి తీసేందుకు ఇరు వర్గాలూ అంగీకరించకపోవడంతో గొడవ చెలరేగింది. అభిరుచి మధు కారు వద్దకు వెళ్లి జగదీశ్వర్‌రెడ్డి, శిల్పా అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఆయన కారుపై రాళ్లురువ్వి కారు అద్దాలను ధ్వంసం చేశారు. కారులోంచి మధును లాక్కొచ్చేందుకు వైకాపా కార్యకర్తలు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో మధు గన్‌మెన్ గాలిలోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. తనను తాను కాపాడుకొనేందుకు మధు కొబ్బరి బోండాల దుకాణం నుంచి కత్తి తీసుకున్నాడు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.నంద్యాల నియోజకవర్గంలో నిన్న ఉపఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో తెదేపా తరవున భూమా బ్రహ్మానందరెడ్డి, వైకాపా తరవున శిల్పా మోహన్‌రెడ్డి పోటీ చేశారు. ఇరు పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నంద్యాలలో ప్రచారం హోరెత్తింది. ఇరు పార్టీలు గెలువు కోసం సర్వశక్తులూ ఒడ్డటంతో నంద్యాలలో గతంలో ఎన్నడూ లేనంతగా పోలింగ్ శాతం నమోదైంది. ఈ నెల 28న ఓట్ల లెక్కింపు జరిపి విజేతను ప్రకటించనున్నారు.

నంద్యాల పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు

నంద్యాల రెండో పట్టణ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన మధు తనపై హత్యాయత్నానికి శిల్పా చక్రపాణిరెడ్డి, ఆయన అనుచరులు పాల్పడ్డారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు శిల్పా చక్రపాణిరెడ్డి సహా ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశారు.

పార్టీ నేతల్లో ఆత్మస్థైర్యం నింపేదెలా?

- కాంగ్రెస్ హైకమాండ్‌లో అంతర్మథనం
- ఏపీ కాంగ్రెస్ దూకుడుగా వెళుతున్నా పార్టీలో నిలవని కార్యకర్తలు?
- వారిలో ఆత్మస్థైర్యం నింపేదెలా అని అధిష్ఠానం సమాలోచనలు
- తెరపైకి షారిష్మ ఉన్న నేతను తెద్దామా?
- ఏపీలో పార్టీ బలోపేతానికి ఏఐసిసి నాయకత్వం కసరత్తు?
- అస్త్రాలు కలిసొస్తున్నా బలపడలేని దుస్థితి



హైదరాబాద్, మేజర్‌న్యూస్:రాష్ట్రవిభజన పాపం వెంటాడుతున్నా విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఏఐసిసి నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు ప్రజా సమస్యలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడటంలో ఏపీ కాంగ్రెస్ నాయకత్వం సమర్థవంతంగా వ్యవహరిస్తోందని ఆ పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. అయినా పార్టీలో కార్యకర్తలు, క్షేత్రస్థాయిలోని నేతలు చెలాచెదురు కావడం, పార్టీలో కాస్తోకూస్తో కొనసాగుతున్న నేతలు సైతం పక్కదార్లు వెతుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంలో అలజడి మొదలైనట్లు సమాచారం. రాష్ట్రవిభజనకు ముందే చాలా వరకు ఖాళీ అయిన ఏపీ కాంగ్రెస్ పార్టీ గత సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమిపాలయ్యాక ఒకొక్కరుగా ఆ పార్టీ నుంచి బయటకు వస్తున్న విషయం తెలిసిందే. మున్ముందు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీలోకి వలసలు కొనసాగవచ్చన్న సమాచారమున్న ఏఐసిసి నాయకత్వం ఇకపై వాటిని అడ్డుకోవాలని సమాలోచనలు చేస్తోంది. పార్టీ నుంచి వలసలు కొనసాగకుండా అడ్డుకట్టవేసి పార్టీలో కొనసాగేలా నేతల్లో, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఏ చర్యలు తీసుకొంటే బాగుంటుందన్న సమాలోచనలు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంలో మొదలైనట్లు సమాచారం. ఇతర పార్టీలోకి తమ పార్టీ నేతలు వెళ్లడానికి గల కారణాలలో రాష్ట విభజన ఒకటైతే పార్టీని నడిపించేందుకు చరిష్మ ఉన్న నేత లేకపోవడం మరోకారణమని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఆ దిశగా పార్టీ హైకమాండ్ నిర్ణయాలు తీసుకొంటే తిరిగి ఏపీలో పార్టీ పుంజుకొంటోందని వారు చెబుతున్నారు. పార్టీలోని నేతల అభిప్రాయాలు తీసుకొంటున్న కాంగ్రెస్ అధిష్ఠానం ఏపీలో పార్టీ బలోపేతానికి ఏలాంటి చర్యలు తీసుకోవాలి అన్న దానిపై అంతర్మథనం పడుతున్నట్లు తెలుస్తోంది.

అధికారం ఇక కలేనా...?

ఒకప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలలో తిరుగులేని ఆధిపత్యంతో అధికారం చలాయించిన కాంగ్రెస్ పార్టీ క్రమక్రమంగా వివిధ రాష్ట్రాలలో నేడు ఉనికిని చాటుకోలేని దుస్థితికి చేరుకొంది. తమిళనాడు, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటోంది. పరిమిత సీట్లకు పరిమితం అవడం తప్పా ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న పరిణామాల వల్ల ఇక్కడ కూడా ఇక అధికారం శాశ్వతంగా దూరం అవుతామా అన్న ఆందోళన ఏఐసిసి నాయకత్వంలో నెలకొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచిన సమయంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్ వెంట నిలిచారు. 2004, 2009లో కేంద్రంలో యూపిఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అందించిన మెజార్టీ ఎంపీలు కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. అయితే రాష్ట్ర విభజన నిర్ణయంతో అటు తెలంగాణలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ నష్టపోయింది. మెజార్టీ ఎంపీ సీట్లు ఇతర పార్టీలు సాధించుకొన్నాయి. దీంతో రానున్న కాలంలో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఇక పార్టీకి పునాదులు ఏమేర ఉంటాయి అన్న ఆందోళన కాంగ్రెస్ హైకమాండ్‌లో నెలకొంది. మున్ముందు ఈ రాష్ట్రంలో ఇక పార్టీకి అధికారం కలేనని ఆయా పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. ఇదే అందోళన ఏఐసిసిలోనూ ఉందని ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రక్షాళనయే మార్గమా...?

రాష్ట్రవిభజన అనంతరం సార్వత్రిక ఎన్నికలకు ముందే విభజిత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నూతల అధ్యక్షులను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్యను మార్చిన కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన స్థానంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డిని నియమించింది. అయితే ఏపీలో మాత్రం పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఎన్.రఘువీరారెడ్డినే కాంగ్రెస్ అధిష్ఠానం ఇంకా కొనసాగిస్తోంది. ఆయన పనితీరుపై సంతృప్తిగా ఉన్న ఏఐసిసి నాయకత్వం పార్టీ నుంచి నేతలు, కార్యకర్తలు చేజారడంపై ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ నేతలు, కార్యకర్తలలో ఆత్మస్థైర్యం నింపేలా నాయకత్వ మార్పు చేయాలని, పార్టీలో పూర్తిస్థాయి ప్రక్షాళన చేయాలన్న దిశగా ఏఐసిసి నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం.

కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారం జోరు



(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి):కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28వ డివిజన్‌లో కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడులు పర్యటించారు. 19, 24 వార్డుల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్ బాబు, ఎన్నికల ఇన్ చార్జ్, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి వుల్లారావులు పర్యటించారు. 41 వ డివిజన్ బిజెపి అభ్యర్థి గోడి సత్యవతి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి వుల్లారావు, ఎంపి తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యేలు గోరుంట్ల బుచ్చియ్యచౌదరి, శ్రీరాం తాత య్య, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి గోడి సత్యవతిని గెలిపించాలని మంత్రి వుల్లారావు, ఎంపి సీతారామలక్ష్మి, ఎమ్మెల్యేలు కోరారు. 33 వ డివిజన్ తేదెపా అభ్యర్థి గుజ్జి దుర్గ తరువున కరపత్రాలు పంచుతూ ఇంటింట ప్రచారం చేస్తున్న మంత్రి వుల్లారావు, ఎంపి అవంతి శ్రీనివాస రావు.మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజులు కాకినాడను స్మార్ట్ సీటి చేసి ప్రగతిపథం లో నడిపిస్తున్న టీడీపీకి కార్పొరేషన్ ఎన్నికలలో విజయం చేకూర్చాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేశారు.

రాష్ట్ర గ్రామీణ గహ నిర్మాణ ప్రగతి, ప్రణాళికపై సమీక్ష



(అనంతవురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి):సమాచార, పౌర సంబంధాల శాఖా మాత్యులు కాలవ శ్రీనివాసులు అనంతవురం లోని జెడ్పీ ప్రాంగణంలో గల ఉపాధి వనరుల కార్యాలయంలో ఈరోజు మధ్యాహ్నం నిర్వహించిన రాష్ట్ర గ్రామీణ గహ నిర్మాణ ప్రగతి, ప్రణాళికపై సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాయలసీమలో పేదలకు గహాలు నిర్మించే దిశగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు 10 లక్షల ఇళ్లు నిర్మించేందుకు కత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఇప్పటికే 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనిలోనే నిజమైన ఆనందం ఉందన్నారు. సమీక్షలో హౌసింగ్ డీఎం క్రాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ వీరపాండియన్, జేసీ2 ఖాజా మొహిద్దీన్, హౌసింగ్ ఏయిలు, డీఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

పెట్టుబడులకు కేంద్రంగా విశాఖ



- విశాఖలో 8 ఐటీ సంస్థలు
- రియల్ ఎస్టేట్ డెవలపర్లతో మంత్రి లోకేష్ భేటీ
- ఐటీ సంస్థలకు స్థల సేకరణపై చర్చ

విశాఖపట్నం, మేజర్‌న్యూస్:రానున్న కాలంలో నవ్యాంధ్ర ఆర్థిక ప్రగతికి విశాఖ ముఖ్య కేంద్రం కానుందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖలో టెమ్స్ ఆఫ్ ఇండియా విశాఖ ఎడిషన్ ప్రారంభోత్సవానికి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రోన్‌ల తయారీ కేంద్రంగా విశాఖ రూపొందనుందని ఈ పరిశ్రమ ప్రారంభానికి తాను 60రోజుల్లో మళ్లీ విశాఖకు రానున్నట్లు లోకేశ్ స్పష్టం చేశారు. ఒకవైపు విశాఖలో భూమి కొరత ఉందని అంటుందే మరోవైపు తమ తమ స్థలాలు కొనేవారే లేరని రియల్‌ఎస్టేట్స్ సంస్థలు చెబుతున్నాయని ఈ పరిస్థితిపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. రానున్న కాలంలో పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై డ్రోన్లతో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. దక్షిణాసియాలో పెట్టుబడులు పెట్టేవారికి విశాఖ ఉత్తమ ఆకర్షణగా నిలవనుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాఖ పర్యటనలో ఉన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈరోజు ఎనిమిది ఐటీ కంపెనీలను ప్రారంభించారు. ఏపెక్స్ కంటెంట్ సొల్యూషన్స్, వెంటర్ ఆఫ్‌షోర్ ఇన్‌ఫర్మాటిక్స్, ఐడీఏ ఆటోమేషన్, జీవా డిజిటల్ సర్వీసెస్, అవ్యా ఇన్‌వెట్రాక్స్, వర్చువల్ గార్డ్ సర్వీసెస్, అమ్‌జూర్ ఇన్ఫోటెక్, విస్మయ ప్రీమీడియా సంస్థలు విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించనున్నాయి. ఈ కంపెనీలు 770 మందికి ఉద్యోగాలు కల్పించనున్నాయి. రిషికొండ వద్ద టెక్ మహీంద్రాకు చెందిన లక్ష చదరపు అడుగుల కార్యాలయ స్థలం గల 11 అంతస్థుల భవనాన్ని ఎలక్ట్రానిక్స్ అండ్ ఏటీ ఏజెన్సీ(ఏపీటా) అద్దెకు తీసుకుని కంపెనీలకు కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఈ టెక్ హబ్ ద్వారా 4 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతలో 900మందికి ఉద్యోగాలు ప్రకటించినట్లు మంత్రి నారా లోకేష్ అన్నారు.

రియల్ ఎస్టేట్ డెవలపర్లతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ అభివృద్ధికి తీసుకొచ్చిన డీటీపీ పాలసీని ఆయన వివరించారు. 40 ఐటీ కంపెనీలు రావడానికి సుముఖంగా ఉన్నా ఆఫీస్ స్పేస్ అందుబాటులో లేదన్నారు. రాబోయే రెండేళ్లలో కోటి చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ కావాల్సి ఉంటుందన్నారు. చిన్న, మధ్య తరగతి సంస్థల వల్లే 70 శాతం ఉద్యోగాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. 21 రోజుల్లో ఆఫీస్ స్పేస్‌తోపాటు అనుమతులకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ఆఫీస్ స్పేస్ నిర్మించిన వాళ్లకి డీటీపీ పాలసీ ద్వారా రెంటల్ గ్యారంటీ, రాయితీలు ఇస్తామని చెప్పుకొచ్చారు

నంద్యాలలలో ఓడిపోతామని వైసీపీకి భయం పట్టుకుంది



కర్నూలు,సూర్యప్రతినిధి: నంద్యాలలో జరిగిన కాల్పులపై మంత్రి అఖిలప్రియ స్పందించారు. గురువారం మంత్రి అఖిలప్రియ మీడియాతో మాట్లాడుతూ పథకం ప్రకారమే టీడీపీ నేత అభిరుచి మధు కారుపై దాడి చేశారని మండిపడ్డారు. ప్రాణరక్షణ కోసమే మధు గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపారని ఆమె తెలిపారు. నంద్యాలలో ఓడిపోతామనే భయం వైసీపీకి పట్టుకుందన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న జగన్ మీడియాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.నంద్యాల ప్రజలు అన్నీ గమనించి తీర్పు ఇస్తారని తెలిపారు. నంద్యాల సీటు టీడీపీ కైవాసం చేసుకుంటుందని తెలిపారు.

ఎన్నికలు ముగిసిన వైసీపీ నేతలు కయ్యానికి కాలు దువ్వుతున్నారు



నంద్యాల,సూర్యప్రతినిధి: ఎన్నికలు ముగిసిన వైసీపీ నేతలు కయ్యానికి కాలు దువ్వుతున్నారని టీడీపీ నేత భూమా బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. గురువారం భూమా బ్రహ్మానందరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం నంద్యాలలో వాతావరణం ప్రశాంతంగా ఉందని, ఎవ్వరూ ఆందోళన చెందకూడదని ఆయన సూచించారు. వైసీపీ నేతలు ఎన్నికలప్పుడు కూడా గొడవలు చేయడానికి ప్రయత్నించారు. వైసీపీ కౌన్సిలర్ భర్త భాషా చనిపోతే అభిరుచి మధు చూడటానికి వెళ్లాడు. అదే సమయంలో వైసీపీ నేతలకు ఆయన ఎదురుపడేటప్పటికీ మధుపై దాడి చేయడం జరిగింది. ఆ సమయంలో ఏదో మాటామాట పెరిగింది. ఆ తర్వాత మధు కార్ అద్దాలను పగలకొట్టారు. శిల్పా చక్రపాణిరెడ్డి, ఆదిరెడ్డి ఘటనలో ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఘటన జరిగిన ప్రదేశం ప్రధాన కూడలి కావడంతో పోలీసులు చాలా తొందరగా స్పందించి అక్కడ గుమికూడిన వారిని అక్కడి నుంచి పంపించారు అని బ్రహ్మానందరెడ్డి వివరించారు.సలీం నగర్ వైసీపీ కౌన్సిలర్ భర భాషా ఇటీవలే మృతి చెందారు. అభిరుచి మధు ఆయనకు నివాళి అర్పించేందుకు వెళ్లారు. అక్కడే ఉన్న శిల్పా వర్గీయులు మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన తిరిగి వెళుతుండగా రాళ్ల దాడి చేశారు. దీంతో ఆయన గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపిన విషయం తెలిసిందే.

నంద్యాల ఘటనకు బాబు, జగన్ బాధ్యత వహించాలి



విజయవాడ, మేజర్‌న్యూస్:నంద్యాల కాల్పుల ఘటనకు చంద్రబాబు, జగన్ బాధ్యత వహించాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. అంత రించిపోతున్న ఫ్యాక్షనిజాన్ని మళ్లీ రెచ్చగొడుతున్నారని ఆయన తెలిపారు. టీడీపీ, వైసీపీలు రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సీమలో తగ్గు ముఖం పడుతున్న ఫ్యాక్షనిజాన్ని తిరిగి రెచ్చగొట్టేలా ఇరు పార్టీలు వ్యవహరిస్తున్నాయన్నారు. టీడీపీ, వైసీపీ నేతలు బాహాబాహీకి దిగి కాల్పులు జరపడంతో ప్రశాంతంగా ఉన్న సీమ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. నాయకులే నరికేయండి అంటూ అరుస్తూ రెచ్చిపోతుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? ఫ్యాక్షనిజాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు

రాజకీయాలలోకి తిరిగి రాను

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు ఖాయం

లగడపాటి రాజ్‌గోపాల్



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్:పొలిటికల్ రీఎంట్రీపై కాంగ్రెస్ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ క్లారిటీ ఇచ్చారు. గురువారంనాడు ఆయన ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొలిటికల్ ఎంట్రీపై లగడపాటిని మీడియా ప్రతినిధు లు అడగ్గా రాజకీయాలంటే నాకు ప్రాణం కానీ కొన్ని ప్రత్యేక కారణాల వల్ల రాజకీయాల నుంచి తప్పుకున్నా తిరిగి రాజకీయాల్లోకి రాను అని మరోసారి స్పష్టం చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నట్లు లగడపాటి చెప్పుకొచ్చారు.

సర్వే ఒక హాబీ.. నంద్యాలలో టీడీపీదే గెలుపు

రాజకీయాల్లో ఉన్నప్పట్నుంచీ సర్వేలు చేస్తున్నామన్నారు. సర్వే చేయడాన్ని ఒక హాబీగా తీసుకుని టీమ్స్ ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, ప్రజల నాడిని తెలుసుకునేందుకు సర్వే చేయిస్తున్నామన్నారు. అందులో భాగంగానే నంద్యాల ఉపఎన్నిక సందర్భంగా మా టీమ్‌ను నియోజకవర్గానికి పంపి సర్వే చేయించినట్లు లగడపాటి స్పష్టం చేశారు

నంద్యాలలో టీడీపీదే విజయం

ఏపీ మంత్రి నారా లోకేష్

విశాఖ, మేజర్‌న్యూస్:నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ నూటికి నూరు శాతం గెలుస్తుందని, అందులో సందేహమే లేదని ఏపీ మంత్రి నారా ల్కోష్ అన్నారు. గురువారం విశాఖలో జరిగిన టెక్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. టెక్ హబ్‌లో 8 కంపెనీల కార్యకలాపాలను ఆయన ప్రారంభించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్స్‌లో భాగంగా ఎన్నికలన్నీ ఒకేసారి నిర్వహిస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన కూడా అదేని లోకేష్ అన్నారు

పర్యావరణ పరిరక్షక దేవుడు గణనాథుడు

మట్టి వినాయకుణ్ణి పూజించండి

తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వినాయక చవితి శుభాకాంక్షలు



అమరావతి, మేజర్‌న్యూస్:వినాయకుడు ప్రకృతికి ప్రతీకగా నిలిచే ఆరాధ్యదైవం అని, గణేశ్ పూజలకు మట్టి ప్రతిమలనే ఉపయోగించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు దేశ, విదేశాల్లోని తెలుగువారికి ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పురోభివృద్ధికి విఘ్నాలన్నీ తొలగిపోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజలందరికీ గణనాయకుని ఆశీస్సులు లభించాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు.

విఘ్నేశ్వరుణ్ణి 21 రకాల చెట్ల ఆకులతో పూజించాలని శాస్త్రాలు చెబుతున్నాయని, ఔషధ గుణాలున్న అటువంటి వృక్ష జాతులను రక్షించి, భావితరాలకు అందించాలన్న సందేశం ఇందులో ఇమిడి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గణపతిని ఫల, పుష్పాలు, పత్రాలతో ఆరాధించడం అనాదిగా వస్తున్న సంప్రదాయని గుర్తుచేశా రు. శుభకార్యాల సందర్భాన గణనాథునికి తొలిపూజ శుభ ప్రదం, ఆచారమని చెప్పారు.

గణపతి ఆరాధన వెనుక పర్యావరణ సూత్రాలను మన పూర్వీకులు పొందుపరిచారని ముఖ్యమంత్రి చెప్పారు.

రసాయ నాలు పులిమిన ప్రతిమలను నిమజ్జనం చేస్తే జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. వినాయక చవితి సమానత్వాన్ని ప్రబోధించే పండుగ అని చంద్రబాబు అభివర్ణించారు

ఎక్కడ ఉన్నా మొదట ప్రాధాన్యత రైతులకే



అమరావతి,సూర్యప్రతినిధి: నంద్యాల ఉప ఎన్నికల్లో ఉన్నా తన శాఖను గాలి కొదిలేయలేదని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఉన్న మొదట ప్రాధాన్యత రైతులకు శాఖకే ఇచ్చానని అన్నారు. వైసీపీ అర్థం లేని ఆరోపణలు చేస్తోందన్నారాయన. జగన్ చేసిన కామెంట్ల వల్లే నంద్యాలలో వైసీపీ నేతలు టీడీపీ నేతలపై దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గొడవలకు ప్రేరేపిస్తోంది వైసీపీనే అని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున కూడా వైసీపీ నేతలే టీడీపీని రెచ్చగొట్టారని ఆయన చెప్పారు.బొత్సకు అధికార దుర్వినియోగం ఎక్కడ కన్పించిందో చెప్పాలన్నారు. అభివృద్ధి జరిగితే అధికార దుర్వినియోగం అంటారా అని ఆయన ప్రశ్నించారు. జగన్ చేసిన కామెంట్లపై కేసు పెట్టడంలో రాష్ట్ర ఎన్నికల సంఘం జాప్యం చేసిందన్నారు .ముందుగానే జగనుపై కేసు పెట్టి ఉంటే మా మెజార్టీ మరో పది వేలు పెరిగేదని చెప్పుకొచ్చారు.నా అంచనా ప్రకారం టీడీపీకి 25 వేల మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రూ.3600 కోట్ల మేర మూడో విడత రుణ మాఫీ నిధులను త్వరలో విడుదల చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.గతేడాది కంటే ఈ ఏడాది 30 శాతం మేర సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు.ఈ ఏడాది 26.72 లక్షల హెక్టార్లల్లో సాగు జరుగుతోందని చెప్పారు. 2 లక్షల మేర నవ ధాన్యాల కిట్లను పంపిణీ చేశాం.2017లో రూ. 28622 కోట్ల మేర పంట రుణాల అందించామని వివరించారు.4 లక్షలకు పైగా కౌలు రైతులకు రూ. 9 వేల కోట్ల మేర రుణాలు అందచేశామని ఆయన తెలిపారు.

మంత్రి గంటాకి నాన్ బెయిలబుల్ వారెంట్





అనకాపల్లి, మేజర్‌న్యూస్:ఒక కేసు విషయంలో వాయిదాలకు హాజరు కానందుకు అనకాపల్లి న్యాయస్థానం రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకు నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీచేసింది. కోర్టు సిబ్బంది అందించిన వివరాల ప్రకారం 2009లో జరిగిన సాధారణ ఎన్నికలో గంటా శ్రీనివాసరావు అనకాపల్లి నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. అదే సంవత్సరం ఏప్రిల్ 4న పట్టణంలోని ఆయన కార్యాలయంలో క్రికెట్ కిట్లు, చీరలు దొరికాయి. వీటికి సంబంధించి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై అనకాపల్లి రెండో అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతోంది. వాయిదాలకు మంత్రి హాజరు కాకపోవడంతో రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి జె.వి.వి.ఎన్.సత్యనారాయణ మూర్తి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేశారు. వచ్చేనెల 11న విచారణకు హాజరవ్వాలని వారెంట్‌లో పేర్కొన్నారు

శిక్షణతోనే ఉత్తమ ఫలితాలు: షఫీవుల్లా



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదని, సమున్నత స్థాయికి చేరుకోవడానికి ఉన్నతమైన ఆశయంతో ముందుకు వెళ్లాలని, అప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌లెన్సీ అవార్డు గ్రహీత షఫీవుల్లా తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సరోజిని క్రికెట్ అండ్ టెన్నిస్ అకాడమీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ ఎంత శిక్షణ పొందుతే అంత ఫలితాన్ని సాధించగలుగుతామని తెలిపారు. చదువు ఒక్కటే సార్థకత కాదని, తమ తమ అభిరుచులపై మను పెడితే నైపుణ్యాలను వెలికితీయడం అంద కష్టమేమీ కాదని అన్నారు.కాగా..కోచ్‌లు జగన్, పురుషోత్తం, రామకృష్ణ తదితరులు షఫీవుల్లానుంచి పలు సూచనలు, సలహాలను అడిగి తెలుసుకున్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేల పదవీకాలం నాలుగేళ్లకు తగ్గించాలి

గుంటూరు, మేజర్‌న్యూస్:ఎంపీ, ఎమ్మెల్యేల పదవీకాలం నాలుగేళ్ళకు తగ్గించాలని మాజీమంత్రి, టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన గుంటూరులో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపుల చట్టం కఠినంగా అమలుచేయాలన్నారు. రాజకీయ నేతల భాష హుందాతనంగా ఉండాలని, విద్వేష ప్రసంగాలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు స్వతంత్ర వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. స్వతంత్ర వ్యవస్థ కోసం మండలిలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెడతానని, జగన్ సహా ప్రతి ఒక్కరూ పద్ధతిగా మాట్లాడాలని డొక్కా అన్నారు



ప్రధాని మోడీ నిర్ణయంతో ఓబీసీలకు మేలు: డాక్టర్ కె.లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః కేంద్ర జాబితాలోని ఓబీసీల వర్గీకరణ చేపట్టేందుకు కమిషన్ వేయడానికి ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ స్థాయిలో ఓబిసి కేటగిరిలో క్రిమిలేయర్ గరిష్ట వార్షిక ఆదాయం రూ.6లక్షల నుండి రూ.8లక్షలకు పెంచడం వల్ల కోట్లాది మంది బీసీలకు లాభం చేకూరుతుందని, దీని వల్ల అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. ఓబీసీలను వర్గీకరించాలని 1992లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పనప్పటికీ 2012-13లో పార్లమెంటరీ స్థాయి సంఘం కూడా వర్గీకరించాలని సిఫారసు చేసినప్పటికీ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. 1993లో మండల్ కమిషన్ అమల్లోకి వచ్చినప్పటికీ, కేంద్ర, విద్య, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, ఏనాడూ 15శాతానికి మించి ఓబీసీలకు లబ్ది చేకూరలేదని, క్రిమిలేయర్ విధానం ఎస్సీ, ఎస్టీలకు లేకపోయినప్పటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ క్రిమిలేయర్ వార్షిక ఆదాయం రూ. 4లక్షలు తరువాత రూ. 6లక్షలకు పరిమితి విధించడం వల్ల మేలు జరగలేదన్నారు. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల ఎక్కువ మందికి మేలు చేకూరనుందని తెలిపారు. మండల్ కమిషన్ నిర్ణయం వల్ల 27శాతం ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించారు..కానీ ఉప వర్గీకరణ లేకపోవడం, తక్కువ వార్షిక ఆదాయం వల్ల చాలామంది ప్రయోజనం పొందలేక పోయారని తెలిపారు.

కోట్లాదిమంది ఓబీసీలకు లాభం చేకూర్చే విధంగా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అందుకు బీజేపీ రాష్ట్ర శాఖ తరపున కృతజ్ఞతలను తెలియజేశారు.

అధికార పార్టీకి అసలైన ప్రత్యామ్నాయం ఎవరు?

- తామంటే తామేనంటూ పోటీ పడుతున్న కాంగ్రెస్, బీజేపీ
- ప్రభుత్వ విధానాలపై దూకుడుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్
- పార్టీ పటిష్ఠతపై దృష్టి సారించిన బీజేపీ నాయకత్వం
- ఫిరాయింపుల ద్వారా బలపడాలని చూస్తోన్న కమలనాథులు
- ఎన్నికల నాటికి అధికార పార్టీ అసలైన ప్రత్యామ్నాయం తామేనంటూ ధీమా



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామంటే తామేనని విపక్షాలన్నీ చెబుతున్నాయి. అయితే అసలు ప్రత్యామ్నాయం ఎవరన్నదానిపై రాజకీయవర్గాల్లో వాడివేడిగా చర్చ కొనసాగుతోంది. టీఆర్ఎస్‌ను అసలు, సిసలైన ప్రత్యామ్నాయం తామేనని భావిస్తోన్న ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పార్టీ దూకుడుగా వ్యవహరిస్తుంటే, పార్టీ ఫిరాయింపుల ద్వారా రాష్ట్రంలో బలపడేందుకు బీజేపీ నాయకత్వం సన్నాహాలను చేసుకుంటోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం, 2019లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. దానిలో భాగంగానే ఇప్పటికే ఆపార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, రెండుమార్లు తెలంగాణలో పర్యటించి, పార్టీ పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చారు. త్వరలోనే రాష్ట్రానికి రానున్నా అమిత్ షా, ఈసారి పార్టీ పటిష్టతకు పక్కా రూట్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అధికార, ప్రధానప్రతిపక్షం నుంచే కాకుండా, ఇతర విపక్షాలకు చెందిన కీలక నేతల్ని తమ పార్టీలో చేర్చుకునేవిధంగా పథకరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. విపక్ష పార్టీలకు చెందిన పలువురు అగ్రనేతలు, అమిత్‌షాతో టచ్‌లో ఉన్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. సమయం వచ్చినపుడు వార్ని పార్టీలోకి ఆహ్వానించాలని ఆయన భావిస్తున్నారని పేర్కొంటున్నారు. రాష్ట్రనేతలిప్పటికే ఈమేరకు స్పష్టమైన సంకేతాలిచ్చినట్లు చెప్పారు. ఇతర పార్టీలకు చెందిన పలువురు నేతలు, సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీలో చేరే అవకాశాలున్నాయని సర్దుబాటు చేసుకోవాల్సిందేనని విస్పష్టం చేసినట్లు కమలనాథులు చెబుతున్నారు. దీంతో ఇతర పార్టీలకు చెందిన పలువురు కీలకనేతలు త్వరలోనే తమ పార్టీలో చేరే అవకాశాలుండడంతో, రాష్ట్రంలో అధికారపార్టీకి అసలు, సిసలైన ప్రత్యామ్నాయం తామేనని కమలనాథులు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దల ఆకాంక్షను నెరవేరుస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీనేనంటున్న ఆపార్టీ నేతలు, వచ్చే ఎన్నికల్లో తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2014 సాధారణ ఎన్నికల్లోనే కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు పట్టం కట్టేవారని, కాకపోతే తెలంగాణను ఇచ్చిన విషయాన్ని ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకువెళ్లడంలో తమ పార్టీ నాయకత్వం విఫలమయిందని చెబుతున్నారు. దాని వల్ల అప్పటి వరకూ ఉద్యమపార్టీగా కొనసాగిన టీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని, కానీ ఈమూడేళ్ల ఆపార్టీ పాలనను చూసిన తరువాత ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టంకట్టడం ఖాయమంటున్నారు.

రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్‌కు అసలు, సిసలు ప్రత్యామ్నాయం కాంగ్రెసేనన్న విషయం ఇప్పటికే ఎన్నోమార్లు రుజువ యిందని చెప్పారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్‌పార్టీ నిర్విరామంగా పోరాడు తోందని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలపై తమ పార్టీ నాయకత్వం ప్రజాందోళనలు నిర్వహిస్తూ కట్టడి చేసే ప్రయత్నాన్ని చేస్తోందంటున్నారు. ఎంసెట్ లీకేజీ, రాజధాని భూకుంభకోణం, రైతు ఆత్మహత్యలు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు, ఖమ్మంలో రైతుల చేతికి సంకెళ్లు వేసిన ఘటన ఇలా ఒక్కటేమిటి ప్రతి అంశంపై ధీటుగా స్పందిస్తూ, అధికార టీఆర్ఎస్ అసలైన ప్రత్యామ్నాయపార్టీగా నిరూపించుకున్నామని కాంగ్రెస్‌నేతలు చెబుతున్నారు.



తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్‌ను రాజ్‌భవన్‌లో ఏపీ, తెలంగాణ బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ అండ్రీవ్ అలెగ్జాండర్ ఫ్లేమింగ్ భేటీ అయ్యారు.

సైక్లింగ్ వీరుడికి సీఎం అభినందనలు



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః లండన్‌లో జరిగిన 1436 కిలోమీటర్ల సైక్లింగ్ రైడ్‌ను విజయవంతంగా పూర్తిచేసి, వెండి పథకాన్ని సాధించిన తెలంగాణ బృందాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అభినందించారు. లండన్ లో గత జులై 30 నుంచి ఆగస్టు 4 వరకు 1436కి.మీటర్ల సైక్లింగ్ రైడ్ జరిగింది. లండన్ నుంచి ఎడిన్‌బర్గ్ వరకు ఈ రైడ్‌ను నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇంటలిజెన్స్ డీఎస్పీ వి.సదానందరెడ్డి నాయకత్వంలోని సైక్లిస్టులు పాల్గొని వెండి పథకం సాధించారు.ఈ బృందంలో సదానంద రెడ్డితో పాటు రాజేశ్ కృష్ణమనేని, ప్రధ్యుమ్న పెన్నచ, గౌతమ్ నార్నె, సాయి రామకృష్ణ, కృష్ణకూనం, జితేందర్ దద్వాయి ఉన్నారు. వీరంత గురువారం నాడు ప్రగతిభవన్‌లో సీఎంను కలిశారు. వీరిని సీఎం అభినందించారు.

ఒబీసీలను గ్రూపులుగా విభజించడం హర్షణీయం



- అదే స్ఫూర్తితో చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- క్రిమిలేయర్ పూర్తిగా ఎత్తి వేయాలి
- అక్టోబర్ లో ప్రధానికి సన్మానం
- బీసీ సంక్షేమ సంఘ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఒ.బి.సి రిజర్వేషన్లను గ్రూప్ లుగా వర్గీకరించాలని మంత్రి వర్గంలో నిర్ణయించడం పట్ల జాతీయ బి.సి సంక్షెమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, జి.రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మకమని, ఇది బి.సి ల రెండవ విజయమన్నారు. గత 20 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాల రిజర్వేషన్లను నాలుగు గ్రూపు లుగా విభజించాలని ఉద్యమాలు చేశామని, ప్రధానమంత్రులతో పాటు పలువురు కేంద్రమంత్రులతో చర్చలు జరిపినా.. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని,మోదీ తాజా నిర్ణయంతో ఇప్పుడు విజయం సాధించామని తెలిపారు. ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయం వలన కేంద్ర ఒ.బి.సి జాబితాలో ఉన్న 2600 కులాలకు న్యాయం జరుగుతుందని, మండల్ కమిషన్ సిపార్సుల ప్రకారం కేంద్రంలో ఒ.బి.సి-రిజర్వేషన్ల ను 1993 నుంచి అమలు చేస్తున్నప్పటికీ 2600 బి.సి కులాలలో ఇంతవరకు 1470 కులాలు విద్య ,ఉద్యోగ రిజర్వేషన్లు ఫలితాలు పొందలేకపోయారని తెలిపారు. బి.సి కులాలలో కూడా చాల హెచ్చు-తగ్గుల వ్యత్యాసాలు ఉన్నవి. ఇప్పుడు వర్గీకరణ చేయడం వలన అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం క్రిమి లేయర్ సంవత్సరం ఆదాయ పరిమితి 6 లక్షల నుండి 8లక్షలకు పెంచారు. కాని బి.సి ల డిమాండ్ పెంచడం కాదు. పూర్తీగా క్రిమి లేయర్ ను తొలగించాలని కోరారు. సమాజంలో కుల వివక్షతకు గురవుతున్న కులాలకు విద్య,ఉద్యోగం,అధికారం ద్వారా కుల వివక్షత తోలాగించడం ఒక కారణమైతే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో ప్రాతీనిధ్యం లేని కులాలకు రిజర్వేషన్లు కల్పించడం మరో ప్రాతిపాదిక. ఈ వాస్తవాలను గుర్తించకుండా ఇదేదో పేదరిక నిర్మూలన పథకం లాగా ఆర్థిక పరిమితి నిర్ణయించడం సరికాదు.

వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కోరారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేయాలనీ కోరారు.

అక్టోబర్ లో ప్రధానమంత్రికి సన్మానం. జాతీయ బి.సి కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా కల్పించినందుకు,అలాగే ఒ.బి.సి రిజర్వేషన్లను వర్గీకరించినందుకు అక్టోబర్ నెలలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ని సన్మానించాలని నిర్ణయించాం. అలాగే పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రం పై వత్తిడి తెస్తాం. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బి.సి లు రాజకీయ రిజర్వేషన్లు సాధించడానికి పోరాడడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నీల వెంకట్, కె.నరసింహ గౌడ్, సి. రాజేందర్, చీపురు మల్లేష్ యాదవ్, జి.కృష్ణ యాదవ్, గంగనబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులకు ప్రాధాన్యత ఇవ్వండి
మంత్రి జగదీష్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః తెలంగాణ ప్రజలకు రాష్ట్ర విద్యుత్, యస్.సి అభివృద్ధి శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్దలతో జరుపుకునే తొలి పండుగ వినాయకచవితి అని ఆయన చెప్పారు. సనాతన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకోవాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్బోధించారు. అది దేవుడికి రాష్ట్ర ప్రజలు జరుపుకునే పూజలతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి జగదీష్ రెడ్డి ఆకాంక్షించారు. ఎటువంటి విఘ్నాలు ఎదురుకాకుండా ఉండేందుకు మనం పూజిస్తున్న విగ్నేశ్వరుడి విగ్రహాలను మట్టితో తయారు చేసిన ప్రతిమలకే ప్రాధాన్యత కల్పించి రసాయనాల బారిన పడకుండా చూడాలని మంత్రి ఉపదేశించారు. గడిచిన మూడు సవంత్సరాలుగా ప్రకృతి ప్రేమికులతో పాటు సూర్యాపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన విఘ్నేశ్వరుడి ప్రతిమలను అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

వ్యవస్థల్ని కాపాడాల్సిన పోలీసులే భ్రష్టు పట్టిస్తున్నారు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వ్యవస్థను కాపాడాల్సిన పోలీసులే వ్యవస్థను చెడగొడుతున్నారని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ విమర్శించారు. గురువారం ఆయన, సీఎల్పీనేత జానారెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నేరేళ్ల సంఘటనతోనైనా పోలీసులకు బుద్ధి వస్తుందని భావించామని, కానీ వారికి బుద్ధి వచ్చినట్లు కనిపసించడం లేదన్నారు. పోలీసులను వాడుకుని ప్రభుత్వం ప్రజా వ్యతి రేక నిర్ణయాలు అమలు చేయాలని చూస్తుందని షబ్బీర్‌అలీ ఆరోపించారు. కాళే శ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా పోలీసులను మోహ రించి ప్రజలను భయాందోళనకు గురిచేశారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసే సమ యంలో ఆ ప్రాంత రైతులు తమ అభిప్రాయాలు చెప్పకుండా నేతలు అడ్డుకు న్నారని మండిపడ్డారు. నిన్న పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని షబ్బీర్‌అలీ తీవ్రంగా ఖండించారు. రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలపై టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల దాడిని ఖండిస్తున్నామన్నారు. భూ సర్వేకు తాము వ్యతిరేకం కాదని, గతంలో చేసిన సమగ్ర సర్వేను ముందు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విదివిధానాలు లేకుండా సర్వే చేయటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు.

ఆరె కటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలి




హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి ఆరె కటికల సమస్యలపై సమగ్రంగా చర్చించాలని ఆరెకటిక పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గోగికార్ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్ని వర్గాలకు అండగా ఉంటూ.. ఆయా సామాజిక వర్గాలకు వరాలు కురిపించడం అభినందనీయమని, కానీ కటిక దరిద్రంలో బతుకు బండిని ఈడ్చుతున్న తమ సామాజిక వర్గానికి ఎలాంటి మేలు చేయడం లేదని వాపోయారు. తెలంగాణలో 54శాతం ఉన్న బిసి సామాజిక వర్గంలో దాదాపు 15లక్షలకు పైగా జనాభా ఉన్న ఆరె కటికలు అన్ని రంగాలలో అణచివేయబడుతున్నారని తెలిపారు. ఎన్నికలల్లో జయాపజయాలను ప్రభావితం చేసే ఓటు బ్యాంకు లేనందున, తమ సామాజిక వర్గాన్ని ఏ రాజకీయ పార్టీలు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. నూతన ఆర్థిక సరళీకృత విధానంతో బడా పారిశ్రామిక వేత్తలు కుల వృత్తుల్లోకి ప్రవేశించడంతో వారి వృత్తులు ధ్వంసమవుతున్నాయని చెప్పారు. దేశంలోని గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో కొనసాగుతుండగా, ప్రక్క రాష్ట్రమైన కర్ణాటకలో బిసి ఏ లో, తెలంగాణలో మాత్రం బిసి డి జాబితాలో కొనసాగడం బాధాకరమని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అత్యల్ప కులాల వారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించే విధంగా చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సుధాకర్ అన్నారు.

రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు, మీ కుటుంబ సభ్యులు చేపట్టే కార్యాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా జరగాలని ఆశిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే పథకాలు అమలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. ఈ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరి ఆత్మగౌరవంతో, ఆనందంతో జీవించాలని కోరుకొంటూ మరోసారి రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

గణేష్ ఉత్సవాలకు 24 వేల మంది పోలీసులు
నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నగరంలో గణేష్ ఉత్సవాలకు భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఉత్సవాలకు 24 వేల మంది పోలీసులతో భద్రత కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మండపాల్లో డీజేకు అనుమతి లేదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ఏ మాత్రం నమ్మొద్దని నగరవాసులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని సీపీ కోరారు. మండల నిర్వాహకులకు సలహాలు, సూచనలు చేశామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ తో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయని స్పష్టం చేశారు సీపీ.

వచ్చే నెల 5న గణేష్ నిమజ్జనం

సెప్టెంబర్ 5న గణేష్ నిమజ్జనం ఉంటుందని సీపీ మహేందర్ రెడ్డి వెల్లడించారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఒకే రోజులో నిమజ్జనం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

ఫార్మాసిటీ, టెక్స్‌టైల్స్ పార్కుల నిర్మాణానికి సత్వర చర్యలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ఫార్మాసిటీ, టెక్స్ టైల్ పార్కుల నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు డా. రాజీవ్ శర్మ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఫార్మాసిటీ, టెక్స్ టైల్ పార్కుల నిర్మాణాలపై ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి, డిల్లీలోని తెలంగాణ భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమీషనర్ అర్విందర్ కుమార్, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, పరిశ్రమల శాఖ కమీషనర్ నదీమ్ అహ్మద్, పి.సి.బి. కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, టి.యస్.ఐ.ఐ.సి.యం.డి వెంకట నర్సింహారెడ్డి, ఆర్ అండ్ బి, ఈ ఎన్ సి గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన సలహాదారు మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి రోడ్డు నిర్మాణంతో పాటు మాస్టర్ ప్లాన్, ఇంటర్ నెట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, నిధుల సమీకరణ, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు, వివిధ కంపెనీలతో , ఆంకర్ యూనిట్, డిపిఆర్, సి.ఇ.టి.పి నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ పార్కుల నిర్మాణం ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని ఆయన చెప్పారు. పార్కు నిర్మాణానికి డిటేల్డ్ ఇంజనీరింగ్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. ఫార్మాసిటికి సంబంధించి, రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కు నిర్మాణానికి సంబంధించి మాస్టర్ ప్లాన్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్, నిర్మాణపు ప్రణాళిక, కేంద్రం ద్వారా నిధులు సి.ఇ.టి.పి నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రియల్ పార్కులలో అందుబాటులో ఉన్న భూముల ల్యాండ్ బ్యాంకులపై సమీక్షించాలని డా.రాజీవ్ శర్మ అధికారులను కోరారు.

ఆరునెలల్లో కాళేశ్వరంపై 36 కేసులు వేసిన కాంగ్రెస్‌నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ పై గత ఆర్నెళ్ల వ్యవధిలో కాంగ్రెస్ నేతలు 36 కేసులు వేశారనని పెద్దపల్లి ఎంపీ బాల్కసుమన్ అన్నారు. పెద్దపల్లిలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను మాజీమంత్రి శ్రీధర్‌బాబు అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అభిప్రాయం చెప్పే అవకాశాన్ని ఇచ్చినా ఉద్దేశ్యపూర్వకంగా రచ్చ చేశారని సుమన్ మండిపడ్డారు. గురువారం టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఆయన ఎమ్మెల్సీ భానుప్రసాద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరిని రైతులే ఎండగట్టారని తెలిపారు.తెలంగాణను అడ్డుకున్న శక్తులతో కోదండరాం వేదికలు పంచుకుంటున్నారని ఆయన, కోదండరాం కాస్తా కోదండ రాంగ్‌గా మారారని విమర్శించారు. కోదండరామ్ ఎజెండా ఏమిటో ఇప్పటికే స్పష్టమైందన్న ఆయన, తెలంగాణాలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుంటే ఆయన యాత్రలు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేసే వారా అని ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకునే వారెవరైనా తెలంగాణా ద్రోహులేనన్నారు. అది కోదండరామ్ కావచ్చు, కొండ మీది గోపయ్య కావచ్చునంటూ సుమన్ వ్యాఖ్యానించారు.

కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నం చేస్తోందని సుమన్ ఆరోపించారు. ప్రజలు స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరిచేందుకు, అభి ప్రాయ సేకరణ వీలుకల్పిస్తోందని, కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసి నా శ్రీధర్ బాబు, ఆయన అనుచరులు వినిపించుకోకుండా సీఎం కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారన్నారు. కాంగ్రెస్ నేతల వైఖరిని టీఆర్ఎస్ ఖండిస్తోందన్నారు.

కోదండకు ఎలాంటి ప్రజాస్వామ్యం కావాలి
ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీ-జాక్ ఛైర్మన్ కోదండరామ్‌కు ఎలాంటి ప్రజాస్వామ్యం కావాలో చెప్పాలని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణలో అబద్ధాలు చెప్పి విఫలమైన కోదండరాం దిల్లీలో అవాస్తవాలు చెబుతున్నారని ఆరోపించారు. గురువారం కర్నె ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ కోదండరామ్ అబద్ధాలు చెబుతూ ఓ పార్టీ అజెండాను మోస్తున్నారని ఆరోపించారు. అప్పులు లేనిదే అభివృద్ధి సాధ్యమా? అని ప్రశ్నించారు. కోదండరాం విష ప్రచారాన్ని మానుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రాజెక్టుల అవినీతిపై మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఒక్క ఆధారమైనా చూపాలంటూ కర్నె ప్రభాకర్ సవాల్ విసిరారు.

అర్జున్‌రెడ్డి పోస్టర్లు తొలగించాలి

- వర్మకు తగినరీతిలో బుద్ధి చెబుతాం
- సెన్సార్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ముందు వీహెచ్ ఆందోళన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అర్జున్ రెడ్డి లిప్ లాక్ పోస్టర్ వివాదం అనంతరం పోస్టర్ల చించివేతపై సినీదర్శకుడు రాంగోపాల్ వర్మ వేసిన సెటైర్లపై కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభ మాజీసభ్యుడు వి. హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్ లాక్ పోస్టర్లను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లిప్ లాక్ పోస్టర్లను సమర్ధిస్తూ హీరో విజయ్ దేవరకొండ ట్వీట్ చేయడంపై ఆయన మండిపడుతూ, తనపై సెటైర్లు వేసిన రాంగోపాల్ వర్మకు తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

సినిమాల్లో ముద్దు సన్నివేశాలకు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సెన్సార్ బోర్డు కార్యాలయం ముందు గురువారం వీహెచ్ తన అనుచరులతో కలిసి నిరసనకు దిగారు. సెన్సార్ బోర్డు రీజినల్ ఆఫీసర్ రాజశేఖర్‌ను కలిసి అర్జున్‌రెడ్డి సినిమాలోని దృశ్యాలపై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మీడియాతో మాట్లాడుతూ అర్జున్ రెడ్డి అనే సినిమాలో ఏముంటుందో ఆ దేవుడికే తెలియాలన్నారు. ఆ చిత్రం పోస్టర్లు యువతీ, యువకులను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిత్ర పోస్టర్లు ఆర్టీసీ బస్సులకు అంటించడం వల్ల యువతీ, యువకులకు తప్పుడు సంకేతాలు వెళ్లేప్రమాదముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపెద్ద హోర్డింగ్స్ పెడుతున్నారని, ఆ ముద్దు పోస్టర్లను యువతీ, యువకులు వాహనాలపై వెళుతూ, చూసుకుంటే పోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వీహెచ్ అన్నారు. ముద్దులు ఉంటేనే సినిమా నడుస్తుందా? ముద్దు లేని సినిమాలు గతంలో తీయలేదా? అని ఈసందర్భంగా ఆయన చిత్ర దర్శక, నిర్మాతలను ప్రశ్నించారు. అర్జున్ రెడ్డి సీఎం కేసీఆర్ బంధువని తనకు తెలిసిందని, దీనిపై కేసీఆర్ స్పందించి అర్జున్ రెడ్డికి మంచి సూచనలు ఇవ్వాలని వీహెచ్ అన్నారు. వర్మ లాంటి డైరెక్టర్లవలనే సినిమా పరిశ్రమ నాశనం అవుతుందని వీహెచ్ అన్నారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బ్యాంకుల్లో ప్రొబెషనరీ ఆఫీసర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్ఏ.షకుర్ తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల అభ్య ర్థులు సెప్టెంబర్ 6 కల్లా దరఖాస్తు చేసుకోవాలని, 8 నుంచి శిక్షణ ప్రారంభమ వుతుందని తెలిపారు. దరఖాస్తులను ఎస్‌బీఐ గన్ ఫౌండ్రీలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ కార్యాలయానికి పంపించాలని సూచించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"వ్యక్తిగత గోప్యత అంశం వ్యక్తుల ప్రాథమిక హక్కేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తిగత గోప్యతపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కిందకు వస్తుందని రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం, వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని కోర్టు తేల్చింది. ఈ అంశంపై గతంలో ఇచ్చిన రెండు తీర్పులను న్యాయస్థానం కొట్టివేసింది. దీని తో ఆధార్‌ను అనుసంధానం చేయడంపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. ఇకపై ఆధార్ అనుసంధానంపై పరిమితులు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు మొదలైన వాటికి లబ్ధిదారుల ఎంపికలో ఆధార్ కార్డును తప్పనిసరి చేసిన నేపథ్యంలో 2015లో సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఆధార్ అనుసంధా నంతో వ్యక్తిగత హక్కును ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్‌లు ఆరోపించారు. ఈ పిటిషన్లను పలు మార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం జన బాహుళ్యంలో గోప్యత వివరాలు దుర్వినియోగమయ్యే అవకాశాలూ ఉన్నాయని గతంలో అభిప్రాయం వ్యక్తం చేసింది."

వ్యక్తిగత గోప్యతపై కీలక తీర్పు

వ్యక్తిగత గోప్యత అంశం వ్యక్తుల ప్రాథమిక హక్కేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తిగత గోప్యతపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కిందకు వస్తుందని రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం, వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని కోర్టు తేల్చింది. ఈ అంశంపై గతంలో ఇచ్చిన రెండు తీర్పులను న్యాయస్థానం కొట్టివేసింది. దీనితో ఆధార్‌ను అనుసంధానం చేయడంపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. ఇకపై ఆధార్ అనుసంధానంపై పరిమితులు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు మొదలైన వాటికి లబ్ధిదారుల ఎంపికలో ఆధార్ కార్డును తప్పనిసరి చేసిన నేపథ్యంలో 2015లో సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆధార్ అనుసంధానంతో వ్యక్తిగత హక్కును ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్‌లు ఆరోపించారు. ఈ పిటిషన్లను పలు మార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం జన బాహుళ్యంలో గోప్యత వివరాలు దుర్వినియోగమయ్యే అవకాశాలూ ఉన్నాయని గతంలో అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ దృష్ట్యా ఆధార్‌పై విచారించేందుకు ఏర్పాటు చేసిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో ముందుగా వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కా, కాదా అన్న అంశంపై చర్చ జరగాలని కోరింది. ఈ విషయంపై చర్చించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు జూలై 18న సుప్రీం కోర్టు తెలియజేసింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల్లో ఈ హక్కు ఉందా, లేదా అనే దానిపై చర్చించాలని, వీటిపై స్పష్టత వచ్చిన తరువాతే ఆధార్ పథకాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాల విచారణను చేపడతామని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్, పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు అరవింద్ దాతర్, శ్యామ్ దివాన్, గోపాల్ సుబ్రహ్మణ్యం, ఆనంద్ గ్రోవర్ తమ వాదనలను లిఖితపూర్వకంగా కోర్టుకు సమర్పించారు. తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనంలో చీఫ్ జస్టిస్ ఖేహర్‌తో పాటు న్యాయమూర్తులు జాస్తి చలమేశ్వర్, ఎస్ఎ బాబ్డే, డివై చంద్రచూడ్, ఎస్ అబ్దుల్ నజీర్, ఆర్‌కె అగర్వాల్, రోహిన్‌టన్ ఫాలీ నారీమన్, అభయ్ మనోహర్ సప్రే, సంజయ్ కిషన్ కౌల్ ఉన్నారు. కొద్ది రోజుల పాటు వాదోపవాదాలు విన్న రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 2న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. వ్యక్తిగత గోప్యత కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) కిందకు వస్తుందని సుప్రీం కోర్టు తాజాగా చరిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆధార్ పథకంపై నీలినీడలు కమ్ముకునే అవకాశాలు ఉన్నాయి.

కాగా, వ్యక్తిగత గోప్యతపై సుప్రీం కోర్టులో చర్చ జరగడం ఇదే తొలిసారి కాదు. 1954లో ఎంపి శర్మ కేసులో భాగంగా వ్యక్తిగత గోప్యతపై చర్చ జరిగింది. దాల్మియా జైన్ ఎయిర్‌వేస్ వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయని అప్పట్లో కేసు నమోదైంది. దీంతో దాల్మియా గ్రూపునకు చెందిన కొన్ని ప్రదేశాల్లో సోదాలు జరిపారు. దీంతో సోదాల్లో రాజ్యాంగ బద్ధతను ప్రశ్నిస్తూ ఎంపి శర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే, సోదాలు చేయడం అంటే తాత్కాలికంగా హక్కుల్లో జోక్యం చేసుకోవడమేనని, కాని, ఇది చట్టబద్ధంగా నిర్దేశించిన ప్రక్రియ ప్రకారం జరిగితే తప్పు లేదని కోర్టు అభిప్రాయపడింది. వ్యక్తిగత వివరాల గోప్యత ప్రాథమిక హక్కు కాదని, రాజ్యాంగంలో దీని ప్రస్తావన లేదని ఎనిమిది మందితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఆ తరువాత 1963లో మరొక సారి ఈ అంశం చర్చకు వచ్చింది. దోపిడీ కేసులో తగిన సాక్ష్యం లేదని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఖారక్ సింగ్‌ను విడుదల చేశారు. దీనితో యుపి పోలీసులు అతడిపై నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో తన ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఖారక్ సింగ్ 1963లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. అయితే, ఆ సమయంలో ఆరుగురు సభ్యులతో కూడిన ధర్మాసం ఖారక్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. రాజ్యాంగంలో ఎక్కడా వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుగా పేర్కొనలేదని కోర్టు స్పష్టం చేసింది. ఆ తరువాత 1970, 1980 దశకాలలో సుప్రీం కోర్టులో వివిధ బెంచ్‌లు దీనికి విరుద్ధంగా అభిప్రాయపడినా సంఖ్యాపరంగా అవి చిన్న ధర్మాసనాలు కావడంతో 1954, 1963 సంవత్సరాలలో ఇచ్చిన తీర్పునే కొనసాగిస్తూ వస్తున్నారు. తాజాగా ఆధార్ అనుసంధానం చేయడంతో మరొక సారి ఈ ప్రశ్న ఉత్పన్నమైంది. అయితే, గతంలో పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చిన నేపథ్యంలో ఈ అంశాన్ని విస్తృతమైన రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయించవలసిన అవసరం ఉందని ఇంతకు ముందు అటార్నీ జనరల్‌గా ఉన్న ముకుల్ రోహత్గీ కోర్టుకు నివేదించారు. దీనితో తొమ్మిది మంది న్యాయమూర్తులతో విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టి గతంలో ఇచ్చిన రెండు తీర్పులను కొట్టివేసింది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని సుప్రీం కోర్టు తాజాగా ఏకగ్రీవంగా తేల్చింది.

కాగా వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మిశ్రమ స్పందనలు వచ్చాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సహజంగానే ఈ తీర్పును స్వాగతించింది. గత యుపిఎ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆధార్ పథకంలో ఎటువంటి లోపమూ లేదని, వ్యక్తిగత గోప్యతకు ఇది విరుద్ధం కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిదంబరం వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వమే వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా ఆధార్‌ను దుర్వినియోగం చేస్తోందని ఆయన విమర్శించారు. సుప్రీం కోర్టు నిర్ణయం ఫాసిస్టు శక్తులకు ఎదురుదెబ్బ అని, నిఘా వేసి అణచివేయాలన్న బిజెపి భావజాలానికి ఇది తిరస్కృతి అని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మరొక వైపు ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించింది. అయితే, వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కే అయినా సర్వోన్నతం కాదని ప్రభుత్వం వ్యాఖ్యానించింది. దీనికి పరిమితులు ఉంటాయని, ఏ కేసుకు ఆ కేసును బట్టి వీటిని గుర్తించవలసిన ఆవశ్యకత ఉందని కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు. వ్యక్తిగత గోప్యత అంశం వ్యక్తులకు సంబంధించి తిరుగులేని హక్కు అని ప్రభుత్వం ఎల్లప్పుడూ భావిస్తోందని ఆయన చెప్పారు. అయితే, ప్రభుత్వ వైఖరి సరి కాదనే ధోరణిలో ప్రతిపక్షాలు సుప్రీం తీర్పు వచ్చినప్పటి నుంచి వ్యాఖ్యానించడం ఆక్షేపణీయమని కేంద్ర మంత్రి అన్నారు.

వర్తమానం

కాంగ్రెస్ పుట్టి ముంచుతారా?



కప్పర ప్రసాదరావు : 9676776622

- క్రమశిక్షణ లోపిస్తున్న కాంగ్రెస్
- అధిష్ఠానాన్నే ధిక్కరిస్తున్న నేతలు
- గ్రూపులు కడుతూ, గొడవలు పడుతున్నారు
- కాంగ్రెస్‌పుట్టి ముంచి ఒడ్డెక్కేందుకే కొందరి ప్రయత్నం
- క్రమశిక్షణా రాహిత్యాన్ని పట్టించుకోని అధిష్ఠానం

ప్రజాస్వామ్యంలో అందరికీ అన్ని రకాల స్వేచ్ఛలు ఉన్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం భావప్రకటనా స్వేచ్ఛ ప్రతి పౌరుడికీ లభించింది. భావప్రకటనా స్వేచ్ఛతో పాటు ఆ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తే అందుకు తగ్గట్టుగా చట్టాలుచేసి శిక్షించే విధానం కూడా రాజ్యాంగమే కల్పించింది. అంటే ఎక్కడికక్కడ స్వేచ్ఛ ఉన్నా ఆ స్వేచ్ఛను దుర్వినియోగం పర్చడం, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం జరిగితే అవి శిక్షార్హమైనవని మన చట్టాలు చెపుతున్నాయి. అంటే స్వేచ్ఛతో పాటే ఆ స్వేచ్ఛకు పరిధిని కూడా నిర్దేశించాయి. అంటే భావప్రకటనా స్వేచ్ఛ, వాక్‌స్వాతంత్ర్యం ఉందని ఎలా పడితే అలా మాట్లాడినా, తమ భావాలను ప్రకటించినా అవి ఇతరులకు ఇబ్బందులు కలిగించినపుడు అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుంది. అలాగే ప్రతి ఒక్కరికి తమ మనోభావాలు దెబ్బతిన్నా, తమ హక్కులకు భంగం కలిగినా అలా కలిగించిన వారిపై చర్యలు తీసుకోమని కోరే హక్కు ఉంటుంది. ఇదే అసలైన ప్రజాస్వామ్యం. అయితే ఇలాంటి ప్రజాస్వామ్యం భారతజాతీయ కాంగ్రెస్ పార్టీలో మరీ ఎక్కువగా ఉంది. శతవంతాలు ఎప్పుడో పూర్తి చేసుకుని మళ్ళీ పాతికేళ్ళ వయస్సుకొచ్చిన కాంగ్రెస్‌పార్టీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పేరుతో క్రమశిక్షణ అనే అంశాన్నే పూర్తిగా పక్కన పెట్టినట్లు కనపడుతుంది. అసలు కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంలో క్రమశిక్షణ అనే పదం ఉందా అనిపిస్తున్నది. ఎవ్వరు ఏమైనా మాట్లాడొచ్చు. పార్టీలో ఎంతటివారినైనా విమర్శించొచ్చు. అలాంటి వారిని ఆపే అధికారం , దమ్ము, ఎవ్వరికీ ఉండదు. వారు పార్టీ కొంపముంచి బయటికి వెళ్ళే వరకు వారిపై చర్యలు తీసుకునే వారే ఉండరు. గ్రూపులు కట్టడం, ఉన్న అధికారాన్ని ఊడబెరుక్కోవడం కాంగ్రెస్‌పార్టీలో కొత్తేమీ కాదు. ఇప్పుడూ తెలంగాణాలో కాంగ్రెస్ పరిస్థితికి ఈ క్రమశిక్షణా రాహిత్యమే కారణంగా చెప్పొచ్చు. తెలంగాణ ఇచ్చినా ప్రజల్లో తెలంగాణ ఇచ్చిందన్న పేరున్నా నాయకుల్లో ఉన్న గ్రూపు తగాదాల వల్లే ఇబ్బందులెదురై అధికారాన్ని చేజార్చుకుంది. ఇప్పుడు అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలున్నా కూడా గ్రూపు గొడవలతో నాయకత్వం పార్టీకి జవసత్వాలు ఇవ్వలేక పోతున్నది. నూటా ఇరవై ఐదేళ్ళ కాంగ్రెస్, స్వతంత్రం వచ్చినప్పటి నుంచి 90 శాతం కాలం దేశాన్నేలిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు దేశంలో ఉనికికోసం కిందామీదా పడుతోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం ఆ పార్టీకి కుదరడం లేదు. బీహార్‌లో సంకీర్ణ బీటలు వారింది. నితీష్ కాంగ్రెస్ కూటమి నుంచి బయటకు వచ్చి ఎన్‌డియేతో జతకట్టారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితి కానీ తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే ఇందుకు పూర్తిగా భిన్నం. తెలంగాణా ఇచ్చిన పార్టీగా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ గుర్తుంది. తెలంగాణలో స్వరాష్ట్ర ఉద్యమం సాగినన్ని రోజులు కాంగ్రెస్ నేతలు తెలంగాణ పక్షాన్నే నిలి చారు. అయితే అదే స్థాయిలో ఆంధ్రా కాంగ్రెస్ నేతలు తెలంగాణను వ్యతిరేకిం చారు. అందుకే తెలంగాణ రావడం కొంత ఆలస్యమైనా కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం సాకారమైంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలతో పాటు రాష్ట్రప్రజల కలఫలించింది. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వక పోయుంటే పరిస్థితి ఏవిధంగా



ఉండేవో ఊహించడం కష్టమేమీ కాదు. తామే తెలంగాణ ఇచ్చాము కాబట్టి ఓటర్లు తమను ఆదరిస్తారని తమకే ఓటువేస్తారని గంపెడాశతో ఉన్న కాంగ్రెస్ నేతలు 'పిల్లపుట్టక ముందు కుల్ల కుట్టిన చందంగా' ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రయత్నించడం పక్కనపెట్టి ఎవరు ముఖ్యమంత్రి కావాలన్న దానిపైనే దృష్టి పెట్టారు. ఇంకా కొంచెం ముందుకెళ్లి తమకు పడని నేతలను ఓటమి పాలు చేసేందుకు ఒకరివెనుక ఒకరు గోతులు తవ్వారు. ఇలా ఏకంగా పార్టీనే ముంచేసిన వైనం గత ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యమంత్రిని ఎవరిని చేస్తారనేది తెలుసుకునేందుకు అదిష్టానంపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. చివరకు అప్పటి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కూడా ఓటమి పాలయ్యేలా గ్రూపు రాజకీయాలు పనిచేశాయి. గెలిచిన శాసనసభ్యులు వెంకటరెడ్డి, కనకయ్య, రెడ్యానాయక్, అజయ్‌కుమార్,భాస్కర్‌రావు, రామ్మోహన్‌రెడ్డిలు, ఎంపి గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు పిసిసి మాజీ అధ్యక్షులు డి.శ్రీనివాస్ కూడా టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు పార్టీని వదిలి పెడుతూ వచ్చారు. కాంగ్రెస్‌పార్టీ ఖాళీ అవుతుందా అన్న రీతిలో వలసలు కొనసాగాయి. బలమైన నేతలు, టిఆర్ఎస్‌ను తట్టుకుంటారనుకున్న నేతలందరు గులాజీ జెండా పట్టారు. దీంతో కాంగ్రెస్‌పార్టీ ఆత్మస్థైర్యం దెబ్బతిన్నది. కేంద్రనాయకత్వం కూడా షాక్‌కు గురైంది. పార్టీలో ఉన్న నేతలు పార్టీ అధిష్టానాన్ని ధిక్కరిస్తున్నారు. ఏకంగా పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ కుంతియానే ఆయనెవరు అంటూ పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నారు. పార్టీలో ఎవ్వరూ సుప్రీంలేరంటూ, తామే కాబోయే నేతలమంటూ కోమటిరెడ్డి సోదరులు బాహాటంగా మాట్లాడుతున్నారు. కొందరు నేతలు పార్టీని వదిలి బిజెపిలోకి వెళతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతున్నా రాష్ట్రంలో పార్టీకేమీ కాదన్నట్లు అంతా బాగానే ఉన్నట్లు అధిష్టానం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది.

కదలికలేని కాంగ్రెస్: ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అన్నీ అనుకూలతలే ఉన్నాయి. దేశమంతటా కాంగ్రెస్ ఓటమి చవిచూసిన రోజుల్లో ఇక్కడి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు తెలంగాణాలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ నిలబడింది. అయితే ప్రజల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల వస్తున్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతున్నట్లు కనపడుతున్నది. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ గ్రామాలలో పోరాటాలకు ముందుకు వస్తున్నా నాయకత్వం సమస్యే పార్టీని పట్టి పీడిస్తుంది. గత ఎన్నికల్లో ఎలాగైతే పదవులకోసం ఒకరినొకరు ఓడించుకున్నారో ఇప్పుడూ అదే పరిస్థితి.

తెలంగాణాలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి అధికార పార్టీ అన్ని జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. బిజెపి కూడా జిల్లా అధ్యక్షులను నియమించింది. టిడిపి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ ఏదో ఒక ఉద్యమం చేపడుతూనే ఉంది. కానీ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలను నియమించనేలేదు. ఉమ్మడి జిల్లాలలనే ఇంకా కొనసాగిస్తున్నది. పార్టీలో అక్కడక్కడా కొన్ని పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలేవీ లేవు. ఇప్పటికీ పిసిసి అధ్యక్షుడు ఎవరైతారు, రాబోయే ఎన్నికల్లో ఎవరు ముఖ్యమంత్రి అవుతారు అన్న అంశాలపైనే నేతలు దృష్టి పెట్టి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. . ఇప్పటి నుంచే పార్టీ పటిష్టతకు చర్యలు చేపట్టాలి. కానీ అలాంటిదేమీ కనిపించడం లేదు. అయితే ఇప్పటికీ తెలంగాణాలో గ్రామ,గ్రామాన పార్టీ క్యాడర్, గ్రామ నాయకత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే. తెలంగాణలో టిడిపి ఇక పైకి లేచే అవకాశాలు కనిపించడం లేదు. బిజెపి ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్నా గ్రామస్థాయిలో పార్టీకోసం స్వతంత్రంగా పనిచేసే నాయకత్వం బిజెపికి లేదు. ఇక జెఏసి లేదా ఇతర ప్రజా సంఘాలు కూడా బిజెపితో సిద్దాంత వైరుధ్యం ఉండటంవల్ల అంత సులువుగా బిజెపిని బలపర్చలేవు. కాబట్టి అన్ని అనుకూలతలు కాంగ్రెస్ పార్టీకే ఉన్నాయి. కానీ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉందన్నట్లు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి ఎన్ని అనుకూలతలున్నా వాటిని సొమ్ము చేసుకునేందుకు రాష్ట్ర నాయకత్వం సరైన దిశలో ప్రయాణించడం లేదు.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 25

జననాలు

1694: థియోడోర్ వాన్ న్యుహాఫ్ జర్మన్ సాహసికుడు. కింగ్ ఆఫ్ కోర్సికాగా ప్రసిద్ధుడు.

1926: మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యము, కవి, రచయిత, చిత్రకారుడు.

మరణాలు

1822: విలియం హెర్షెల్, ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త.

1867: మైకేల్ ఫెరడే, ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త .

1999: సూర్యదేవర సంజీవదేవ్ చిత్రకారుడు, రచయిత, కవి.

డా. సూర్యదేవర సంజీవ్‌దేవ్


డా.సూర్యదేవర సంజీవ దేవ్ (జూలై 3, 1924–ఆగష్టు 25, 1999) ప్రముఖ తత్వవేత్త, చిత్రకారుడు, రచయిత, కవి. తన స్వీయ చరిత్రను తెగిన జ్ఞాపకాలు పేరిట రచించాడు. ఈయన జీవితమే మహత్తరమైనది. బాల్యంలోనే ఇల్లు విడిచి పెట్టి దేశ సంచారం చేసాడు. హిమాలయాలలో కొంత కాలమున్నారు. అక్కడ ప్రకృతి చిత్రాలను వేయడం జరిగింది. ప్రకృతి ఆస్వాదన వారికెంతో ఇష్టం. 20 ఏళ్ళ లోపలే హిమాలయాలతో సహా ఉత్తరభారతదేశం మొత్తం తిరిగాడు. హిందీ, బెంగాలీ, ఉర్దూ, ఫ్రెంచ్, జపానీస్ నేర్చు కున్నాడు. ఎస్పరాంటో అనే కృత్రిమ అంతర్జాతీయ భాషలో కూడా ఈయనకు ప్రవేశం ఉంది. లక్నోలో అసిత్ కుమార్ హాల్దార్‌వద్ద చిత్రలేఖనం అభ్యసించాడు. ఇతని కలం స్నేహం అపరితమైనది.

మైఖేల్ ఫారడే



మైకేల్ ఫెరడే, (సెప్టెంబర్ 22, 1791 ఆగష్టు 25, 1867) ఒక ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త (లేదా ఆనాటి పరి భాషలో సహజ తత్వవేత్త). ఆయన విద్యుదయస్కాంతం మరియు విద్యుత్ రసాయన శాస్త్రం రంగాలలో గొప్ప సాధనలు చేసారు. విద్యుత్ ప్రవాహంతో కూడిన ఒక వాహకం చుట్టూ ఉన్న అయస్కాంత క్షేత్రాన్ని ఫారడే అధ్యయనం చేసి, భౌతిక శాస్త్రములో విద్యుత్ అయ స్కాంత ప్రేరణ అనే క్రొత్త సిద్ధాంతాన్ని నెలకొల్పారు. అయిన విద్యు దయస్కాంత ప్రేరణ, డయా అయస్కాంతత్వం, మరియు విద్యుత్ విశ్లేషణ సూత్రాలను కనుగొన్నారు. అయస్కాంత శక్తి కాంతి కిరణాల మీద ప్రభావం చూపుతుందని, ఈ రెండు ప్రక్రియలకు సం బంధం ఉందని అయిన నిర్ధారించాడు. ఆయన రూపొందించిన విద్యుదయ స్కాంత ప్రేరణ సాధనాలే విద్యుత్ మోటార్ టెక్నాలజీకి పునాదిగా నిలిచాయి.

విలియం హెర్షెల్



సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్చెల్ (నవంబర్ 15, 1738 – ఆగష్టు 25, 1822) ఖగోళ శాస్త్రవేత్త. ఈయన ఆధునిక పరికరాలు లేని కాలంలోనే అంతరిక్షంలోని అద్భుతాలను ఆవిష్కరించిన ఖగోళ శాస్త్రవేత్త సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్చెల్. వరుణ (యురేనస్) గ్రహాన్ని కనుక్కొన్నారు. తన పరిశోధనలతో ప్రపంచంలోని మేటి ఖగోళశాస్త్రవేత్తలలో ఒకరిగా ఎదిగారు. అతడే సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్చెల్. తొమ్మిది గ్రహాలలో ఒకటైన యురేనస్‌తో పాటు దానికున్న రెండు ఉపగ్రహాలను, శని, గురు గ్రహాలకు చెందిన రెండేసి ఉపగ్రహాలను కనుక్కున్నారు. స్వయంగా రూపొందించుకున్న టెలిస్కోపులతోనే ఆయన నక్షత్రమండలాల (గెలా క్సీలు) ఆకారాలతో పాటు, విశ్వం స్వరూపాన్ని కూడా అంచనా వేయడం విశేషం. దాదాపు 2500 నక్షత్ర సముచ్ఛయా (నెబ్యులా)లను, వాటికి సంబంధించిన సిద్ధాంతాలను వెలువరించారు. సూర్యుని చలన మార్గాన్ని నిర్ధరించి, పరారుణ ఉష్ణతరంగాల ఉనికిని చెప్పినది కూడా ఆయనే. ఆయన సుమారు 400కు పైగా టెలిస్కోపులను తయారు చేశారు. చంద్రునిపై గల పర్వతాలను చూడడమే కాదు, వాటి ఎత్తును కూడా కనుగొన్నారు.

మండల్‌ను మరచిపోలేము

ప్రొఫెసర్. ప్రభంజన్ యాదవ్

- బడుగులకు బలమిచ్చిన నేత
- ఆయన బాటలోనే పయనించాలే
- అగ్ర వర్ణాలకు వణుకు పుట్టించాడు
- నిబద్ధత నిజాయితీ కలిగిన వాడు
- మండల్, కమండల్‌కు మధ్య యుద్ధం

మండల్ అనే మాట భారతదేశంల చాలా శక్తివంతమైనది. అంబేద్కర్ తర్వాత నిచ్చెనమెట్ల కులదొంతరలను కుదిపేసిన మహనీయుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్. వెనకబడ్డ జాతుల హితకారి. ఆధునిక సమాజంల మను ధర్మం కుల్లు వ్యవస్థను కుల్లబొడిసిన ఘనుడు. దేశ సంపదను సృష్టించే బహుజనులే దొడ్డవాళ్లన్నడు. కుట్రలు కుంత్రాలతో బ్రాహ్మణీయవ్యవస్థ కొనసాగిస్తున్న మోసాన్ని మండల్ పసిగట్టిండు. చేసిది మేమైతే, మేసేది మీరా? అని ప్రశ్నించిండు. దేశ సంపదను దోచుక తినే పరాన్నజీవులను కట్టడి చేసిండు. వెనకబడ్డ జాతుల ఈతిబాధలు బాప ఓబీసీ రిజర్వేషన్లే భవిష్యత్తుని ప్రతిపాదించిండు. భారతావనిల వెనకబడ్డజాతులకు భరోసా ఇచ్చిన అభినవ అంబేద్కర్ మండల్. అపర ప్రజాస్వామ్య తాంత్రికుడు ఆ మహనీయుడు. భవిష్యత్ బహుజనులదేనని దేశ రాజకీయాలను శాసించిన దార్శనికుడు. అందుకే బీహారీ బిడ్డబిందేశ్వరీ ప్రసాద్ మండల్ విగ్రహాన్ని హైదరాబాద్ మహానగరంలనే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రంల స్థాపించాలనే ఆలోచన ప్రశంసనీయం. గతంల కూడా ఆ ఆలోచన చేసినం. కానీ ఆచరణల కార్యరూపం దాల్చలె. ఈ సారైనా ఆ ఆలోచన సాకారం అయితే సంతోషం.

భారత దేశంల కొనసాగుతున్న కుల వివక్ష మీద అధ్యయనం చేయనికి 1979 జనవరి 1న రెండో బ్యాక్వర్డ్ కమిషన్ ఏర్పాటైంది. అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో కమిషన్ ఏర్పాటు చేసిండు. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ అధ్యక్షతన ఏర్పడ్డ ఆ కమిషన్ కు మండల్ కమిషన్ అని పేరు పెట్టిండు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలల్ల ఇతర వెనుకబడ్డ కులాలకు రిజర్వేషన్స్ ఇవ్వాలని 1980 డిసెంబర్ 31న మండల్ కమిషన్ సిఫార్స్ చేసింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి మండల్ కమిషన్ నివేదిక సమర్పించింది. దశాబ్దం పాటు ఇందిరా, రాజీవ్ గాంధీల ప్రభుత్వాలు ఆ నివేదికను ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోలె. 1989ల జనతాదళ్ ప్రభుత్వం కేంద్రంల అధికారంలకు వచ్చింది. అదీ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు కాన్షీరాం ప్రోద్బలంతో అప్పటి ఉపప్రధాని దేవీలాల్ వత్తిడి చేసిండు. దాంతో వి పి సింగ్ కు ముందు నుయ్యి వెనక గొయ్యి అన్నట్టు అనివార్య పరిస్థితి ఏర్పడింది. 1990 ఆగష్టు 7న అప్పటి భారత ప్రధాని వి పి సింగ్ మండల్ కమిషన్ అమలు చేస్తున్నట్టు ప్రకటించిండు. విద్య, ఉద్యోగ, రంగాలల్ల ఇతర వెనుకబడ్డ కులాలకు మండల్ కమిషన్ ప్రకారం 27% రిజర్వేషన్స్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వైపు బ్రాహ్మణీయ శక్తులు మండల్ కమిషన్ వ్యతిరేకించిండ్లు. మండల్ కమిషన్ సిఫార్స్ లను అమలు చేయొద్దని బ్రాహ్మణీయ శక్తులు మందిర్ వివాదాన్ని ముందుకు తెచ్చిండ్లు. మండల్ వర్సెస్ కమండల్ దేశ వ్యాప్తంగా పెద్ద యుద్ధమే జరిగింది. బహుజనుల మండల్ ముందు బ్రాహ్మణీయ కమండల్ చిత్తయ్యింది. మండల్ కమిషన్ అమలుకు నోచుకొని అప్పుడే ఇరవై ఐదు ఏండ్లు గడిచినై. కానీ ఇప్పటికీ మండల్ కమిషన్ చేసిన 40 సిఫార్స్ లల్ల ఏ ఒక్కటీ పూర్తిగా అమలు అవుతలేదు. అగ్రకులాల నాయకత్వంల నడుస్తున్న కేంద్ర ప్రభుత్వాలకు మండల్ కమిషన్ అమలు చేసుట్ల చిత్తశుద్ధి లేదు. అగ్రకులాల కుట్రలతో సుప్రీంకోర్టు జోక్యం వల్ల క్రీమీలేయర్ ముందుకు వచ్చింది. మరే ఇతర రిజర్వేషన్స్ వర్గాల వారికి లేని విధంగా ఓబిసిలకే క్రీమీలేయర్ అమలు అవుతున్నది. ఎంత దారుణం ఇది? ఓబిసిలంటే ఎందుకీ వివక్ష?

బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 1918 ఆగస్ట్ 25న బీహార్ రాష్ట్రం మొరో



ప్రాంతంల యాదవ కులంల జన్మించిండు. తండ్రి రాస్ బీహారీ లాల్ మండల్. రాస్ బీహారీ లాల్ పెద్ద జమీందార్. సంఘసంస్కర్త. స్వతంత్ర సమరయోధుడు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు బిందేశ్వరీ ప్రసాద్ బాల్యం నుంచే మంచి భావాలను, నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకున్నడు. 1952ల తొలిసారి బీహార్ శాసనసభకు ఎమ్మెల్యేగా ఎన్నికైండు. బీహార్ నుంచి రెండు సార్లు లోకసభకూ ఎన్నికైండు. 1967 నుంచి 1970 వరకు, మల్లా 1977 నుంచి 1979 వరకు పార్లమెంటు సభ్యుడిగా సేవలు అందించిండు. బీహార్ రాష్ట్రానికి ఆయన తొలి ఓబిసి ముఖ్యమంత్రి. 1968 ఫిబ్రవరి 1న మండల్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిండు. రాజకీయ అస్థిరత్వం చాలా తీవ్రంగా ఉన్న రోజులు అవి. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంల ఉన్న కాంగ్రెస్ పార్టీ బయటినుంచి మద్దతిచ్చి మండల్ ను ముఖ్యమంత్రిని చేసింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ బీహార్ రాష్ట్రనాయకత్వం మీద విచారణకు ఆదేశించిండు. ఇందిరాగాంధీ మద్దతు విరమించుకుంటమని బెదిరించింది. అయినా ఆమె మాటనే ఖాతర్ చేయలె. మండల్ భలే మొండి ఘటం. తలబిరుసు. ధైర్య సాహసాలు ఆయన సొంతం. ముక్కుసూటిగా, దేనిని లెక్క చేయకుండా నిక్కచ్చిగా మాట్లాడే వ్యక్తిత్వం. బీహార్ రాజకీయ చరిత్రల నిర్భయంగా మాట్లాడుడు, నీతి,నిజాయితీ, నిబద్ధతగల అతి కొద్ది మంది నాయకులల్ల బిందేశ్వరీ ప్రసాద్ మండల్ ఒకరు అని బిపి మండల్ ప్రత్యర్థి కేకే మండల్ స్వయంగా కితాబిచ్చిండు. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 1982 ఏప్రిల్ 13న మరణించిండు. మండల్ జ్ఞాపకార్థం ప్రభుత్వం 2001ల పోస్టల్ స్టాంప్ విడుదలచేసి గౌరవించింది. 2007ల బిపి మండల్ పేరిట బీహార్ ల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటైంది.

సామాజ హితం కోరిన మహనీయుల విగ్రహాల ఏర్పాటు భావి తరాలకు స్ఫూర్తి. దేశంల, రాష్ట్రంల పలు చోట్ల మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల స్థాపన జరిగింది. సంతోషం. కానీ అందుకు అనేక ఆటుపోట్లు, అవమానాలు ఎదురైనై. అడుగడుగునా ఆటంకాలే. అడ్డుకోనీకి అగ్రకుల దొరలు చేయని కుట్రలు లేవు. పన్నని పన్నాగాలు లేవు. ఎందుకంటే ఆ విగ్రహాలు కేవలం నిర్జీవమైన బొమ్మలే కాదు. అణగారిన కులాల ఆత్మగౌరవ ప్రతీకలు. బహుజనుల చైతన్యానికి సజీవ సంకేతాలు. బ్రాహ్మణీయ బానిస భావజాలం నుంచి విముక్తి మార్గం చూపే వెలుగు రేఖలు. వేగు చుక్కలు. అగ్రకుల బ్రాహ్మణీయ భావజాల కుత్తుకలపై నర్తించే కత్తులు. అన్యాయం ఏరూపంల ఉన్నా నిగ్గదీసి అడగాలని అణగారిన ప్రజలకు పాఠం నేర్పే గొంతుకలు. వ్యవస్థ లోపాలను ఎత్తిచూపే దివిటీలు. బహుజన భావజాల వ్యాప్తికి స్ఫూర్తినిస్తున్న భుజకీర్తులు ఆ మూర్తులు. బ్రాహ్మణీయ బానిస భావజాలం నుంచి బయట పడమని మహాత్మా జ్యోతిరావు పూలె బోధించిండు. నిచ్చెన మెట్ల కులతత్వ మనువాదాన్ని సమాధి చేయమని అంబేద్కర్ ప్రబోధించిండు. దేశ సంపదనుదోచుకతినే పరాన్నజీవులను కట్టడి చేసిండు బి పి మండల్. వెనకబడ్డ జాతుల ఈతిబాధలు బాప ఓబీసీ రిజర్వేషన్లే భవిష్యతని ప్రతిపాదించిన మహనీయుడు.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e @

లంబోర్గిని కొత్త ఫోన్ : ధర అదిరింది



న్యూఢిల్లీ : ఇటలీకి చెందిన లగ్జరీ కార్ల ఉత్పత్తుల సంస్థ లంబోర్గిని స్మార్ట్ ఫోన్ రంగంలోనూ అడుగు పెట్టింది. తన బ్రాండ్‌కు తగినట్లుగా లగ్జరీ ఫోన్లను సంస్థ ఉత్పత్తి చేస్తోంది. ఇప్పటికే ఈ కంపెనీ నుంచి కొన్ని మోడళ్లు అంతర్జాతీయ మార్కెట్‌లోకి రాగా తాజాగా మరొక కొత్త ఫోన్‌ను తీసుకువచ్చింది. ఆల్ఫా వన్ పేరుతో మరొక లగ్జరీ ఫోన్‌ను సంస్థ విడుదల చేసింది. దీని ధర 2450 డాలర్లు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 1.57లక్షలు. ప్రస్తుతం ఈ ఫోన్ యుకె, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మార్కెట్‌లోకి వచ్చింది. ఫోన్ వెనుక భాగాన్ని ఐరన్‌తో కాకుండా ఇటాలియన్ బ్లాక్ లెదర్‌తో తయారుచేశారు. దీనితో పాటు కంపెనీ లోగోను కూడా ముద్రించారు. ఫోన్‌తో పాటు ఇటాలియన్ లెదర్ ఫోన్ కేస్ కూడా వస్తుంది. ఆండ్రాయిడ్ నోగట్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పని చేసే ఈ ఫోన్‌లో అన్ని అధునాతన ఫీచర్లు ఉన్నాయి. ఆల్ఫా వన్ ఫీచర్లు : 5.5 అంగుళాల డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ 7.0 ఆపరేటింగ్ సిస్టమ్, 4 జిబి ర్యామ్, 64 జిబి ఇంటర్నల్ మెమొరీ, డ్యుయల్ సిమ్ సదుపాయం, 20 మెగాపిక్సెల్ వెనుక కెమెరా, 8 మెగాపిక్సెల్ ముందు కెమెరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్ సదుపాయం, 3250 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం.

శుక్రవారం మార్కెట్లకు సెలవు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం సెలవు ప్రకటించారు. వినాయక చతుర్థి సందర్భంగా శుక్రవారం (25న) బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ పని చేయవు. శనివారం, ఆదివారం రెండు రోజులు కూడా సెలవే. (28న) యథావిధిగా ఉదయం 9.15కు ట్రేడింగ్ ప్రారంభమవుతుంది. మరొక వైపు దేశవాప్తంగా గణేష్ చతుర్థి వేడుకలకు సర్వం సన్నద్ధమవుతోంది. వాడవాడలా బొజ్జ గణపతి విగ్రహ స్థాపన, పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు, నవరాత్రి ఉత్సవాలను సంబరంగా చేసుకునేందుకు పిల్లా పెద్దా ఉత్సాహంగా కదులుతోంది.

జియోఫోన్ బుకింగ్స్‌కు అనూహ్య స్పందన

వెబ్‌సైట్ క్రాష్



న్యూఢిల్లీ : టెలికమ్ రంగంలో సంచలనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది రిలయన్స్ జియో. గురువారం సాయంత్రం 5.30 గంటలకు జియో ఫ్రీ ఫోన్ బుకింగ్ ప్రారంభమైన విషయం విదితమే. ఒక్కసారిగా లక్షలాది మంది వినియోగదారులు ఫోన్ బుకింగ్స్ కోసం ప్రయత్నించేటప్పటికి వెబ్‌సైట్ క్రాష్ అయింది. దీనితో వినియోగదారులు అసంతృప్తికి గురయ్యారు. జియో.కామ్ ఓపెన్ చేయగానే కంటెంట్ సర్వర్ ఎర్రర్ అని వచ్చింది. కొంత మంది యూజర్లు జియో.కామ్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నిస్తే అసలేమీ కనిపించడం లేదని వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. దాదాపు 50 కోట్ల మంది యూజర్లు జియో ఫోన్ కోసం ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వెబ్‌సైట్ క్రాష్ అవడంపై నెటిజన్లు ట్విటర్ ద్వారా తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. జియో ఫోన్ బుకింగ్స్ కోసం వెబ్‌సైట్ ఓపెన్ చేసిన నిమిషానికే సర్వర్ ఎర్రర్ అని చూపించింది. ఫోన్ కొనుగోలుకు ఎటువంటి లింక్ కూడా చూపించలేదు. 'మై జియో యాప్ కూడా జియో ఫోన్ బుకింగ్స్ చూపడం లేదు' అంటూ ట్వీట్లు చేస్తున్నారు. జూలై 21న రిలయన్స్ 40వ వార్షిక సర్వసభ్య సమావేశంలో జియోఫోన్ పేరుతో ఫీచర్ ఫోన్‌ను ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఫ్రీ ఫోన్ అయినా ఇందు కోసం రూ. 1500 సెక్యూరిటీ డిపాజిట్ చేస్తే మూడు సంవత్సరాల తరువాత ఆ డబ్బును వినియోగదారులకే ఇస్తామని జియో ప్రకటించింది.

ఇన్ఫీ ఇన్నోవేటర్స్ కంపెనీగా ఉండడం కష్టం

- విశాల్ సిక్కా వ్యాఖ్య
- ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంటే మక్కువ
- ఇన్ఫోసిస్ ఇన్నోవేటర్ల కంపెనీగా ఉండడం కష్టం
- జీవితంలో అతి కష్టతరమైన నిర్ణయాలలో ఒకటి రాజీనామా



ముంబయి : ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ సిఇఒగా రాజీనామా చేసిన అనంతరం విశాల్ సిక్కా తొలిసారి స్పందించారు. ఇన్ఫోసిస్‌ను వీడడం తన జీవితంలో అతి బాధాకరమైన సంఘటన అని ఫోర్బ్స్ ఇండియాకు ఇచ్చిన మొదటి ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. అనివార్య పరిస్థితుల కారణంగా రాజీనామా చేయక తప్పలేదని ఆయన చెప్పారు. అంతే కాదు. ఇన్ఫోసిస్ ఇన్నోవేటర్ల కంపెనీగా ఉండడం కష్టమని సిక్కా అభిప్రాయపడ్డారు. కానీ ఐకనిక్ ఇన్ఫోసిస్ నిలిచి గెలుస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఇన్ఫోసిస్ సిఎండిగా పదవీ విరమణ చేసిన తరువాత తన మొదటి ముఖాముఖి సందర్భంగా సిక్కా మాట్లాడుతూ, తన జీవితంలో అతి కష్టతరమైన నిర్ణయాలలో ఒకటి అంటూ తన రాజీనామాను గుర్తు చేసుకున్నారు. కానీ తనకు లభించిన మద్దతు, స్పందన చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో 72 గంటలలో కేవలం ఆరు గంటల పాటు నిద్రపోయానని సిక్కా తెలిపారు. తన 50వ పుట్టిన రోజు సందర్భంగా తన గురువు వంటి, గొప్ప స్నేహితుడు ఇచ్చిన హెర్మాన్ హెస్సే పుస్తకంతో పాటు జిడ్డు కృష్ణమూర్తి 'ఫ్రీడమ్ ఆఫ్ ది నోన్' పుస్తకాన్ని చదువుతున్నానని ఆయన చెప్పారు. గతాన్ని మరచిపోవడం ద్వారా కొత్తదనాన్ని ఆలింగనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. గతం నుంచి స్వేచ్ఛ పొందడం మనల్ని మనం కొత్తగా అన్వేషించుకోవడానికి సాయపడుతుదని అంటూ ఆయన తాత్వికంగా మాట్లాడారు. ప్రస్తుతం తనకు కొంత సమయం కావాలనీ, దీర్ఘ కాలంగా నిర్లక్ష్యం చేసిన విషయాలపె దృష్టి పెట్టాలని అనుకుం టున్నానని ఆయన చెప్పారు. ముఖ్యంగా పుస్తకాలను చదవాలనుకుంటున్నా నని, తన కుటుంబంతో సమయాన్ని గడపాలని కోరుకుంటున్నానని సిక్కా చెప్పారు. తనకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంటే మక్కువ ఎక్కువని ఆయన చెప్పారు. కాగా, సిక్కా 1996లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి కృత్రిమ మేధస్సు (ఎఐ)లో పిహెచ్‌డి చేశారు. సిలికాన్ వ్యాలీలో ఐ బ్రెయిన్, బోధా అనే రెండు సొంత సంస్థలను ఆయన ప్రారంభించారు. ఆ సమయంలో సిక్కాకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ ఎన్.ఆర్. నారాయణ మూర్తి , మరొక వ్యవస్థాపకుడు నందన్ నీలేకని బిగ్ హీరోస్.

రామ్‌దేవ్ టూత్‌పేస్టును ఢీకొట్టేందుకు శ్రీశ్రీ పళ్ల పొడి



బెంగళూరు : ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ తరువాత ఇప్పుడు ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ రవిశంకర్ కూడా ఎఫ్‌ఎంసిజి వ్యాపారంలోకి కాలు మోపనున్నారు. బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలిని ఢీకొట్టేందుకు శ్రీశ్రీ రవిశంకర్ సర్వసన్నాహాలు చేస్తున్నారు. శ్రీశ్రీకి చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ సారథ్యంలోని ఎఫ్‌ఎంసిజి శాఖ శ్రీ ఆయుర్వేద దేశ వ్యాప్తంగా సుమారు వెయ్యి రిటైల్ స్టోర్‌లను ప్రారంభించనుంది. ఈ స్టోర్స్‌లో హెర్బల్ ఉత్పాదనలు కొలువు తీరనున్నాయి. దీనికి తోడు క్లీనిక్‌లు కూడా ప్రారంభించనున్నారు. ముందుగా టూత్ పేస్ట్, డిటర్జంట్, నెయ్యి, చాక్లెట్లు తదితర ఉత్పత్తులను ప్రవేశపెట్టనున్నారు. శ్రీ శ్రీ ఆయుర్వేద (ఎస్‌ఎస్‌ఎ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ తేజ్ మీడియాకు దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. 'ప్రస్తుతం దేశంలోని ప్రజలు ఆయుర్వేదాన్ని ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటువంటి ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు వస్తున్న బ్రాండ్‌లకు భిన్నంగా మా ఉత్పత్తులు ఉంటాయి. 2003లో శ్రీశ్రీ రవిశంకర్ ఈ కంపెనీని ప్రారంభించారు. ఆయుర్వేద ఉత్పత్తులే లక్ష్యంగా కంపెనీ ముందుకు సాగుతున్నది' అని తేజ్ చెప్పారు. అయితే, ఇప్పుడు వీటికి తోడు ఆహార పదార్థాలు, హెల్త్ డ్రింక్స్, ఆయిల్, రెడీ టు కుక్ తదితర ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటి విక్రయాల కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించినట్లు తేజ్ తెలియజేశారు.

రూ. 200 నోటు నేడు విడుదల



ముంబయి : జనం ఎంతగానో ఎదురు చూస్తున్న రూ. 200 నోటు శుక్రవారం మార్కెట్‌లోకి వస్తోంది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ నోటుపై ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకం ఉంది. నోటు వెనుక వైపు సాంచీ స్తూపాన్ని ముద్రించారు. మన దేశ అత్యున్నత సంస్కృతిని వెల్లడించే క్రమంలో సాంచీ స్తూపాన్ని నోటుపై ముద్రించారు. లేత పసుపు రంగులో ఈ నోటు వస్తోంది. ఈ నోటు రాకతో కరెన్సీ కష్టాలు పూర్తిగా తొలగిపోనున్నాయి. మరొక వైపు, రూ. 2 వేలు, రూ. 500 నోట్ల సెక్యూరిటీ విషయంలో ఎంత జాగ్రత్త తీసుకున్నారో ఈ నోటు విషయంలో కూడా అంతే జాగ్రత్త తీసుకున్నారు. నిరుడు నవంబర్ 8న పెద్ద నోట్ల చలామణీ రద్దు తరువాత విడుదల కానున్న మూడవ నోటు ఇది. ఈ నోటు ఎంపిక చేసిన కొన్ని బ్యాంకులు, ఆర్‌బిఐ కార్యాలయాల్లో శుక్రవారం నుంచి అందుబాటులోకి రానుంది. పెద్ద నోట్ల అక్రమ నిల్వలు, వాణిజ్యానికి కళ్లెం వేయడమే లక్ష్యంగా రూ. 200 నోట్లను తెరపైకి తీసుకువస్తున్నారు. రూ. 100, రూ. 500 మధ్య మరొక కరెన్సీ నోటు ఇప్పటి వరకూ లేదు. దీనితో రూ. 200 నోటు మంచి ఆదరణ పొందుతుందని ఆర్‌బిఐ అంచనా వేస్తోంది. పెద్ద నోట్ల తరువాత ఎదురవుతున్న చిల్లర సమస్యలు కూడా రూ. 200 నోటు కారణంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. అక్రమ నగదు చలామణీ, నకిలీ కరెన్సీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు రూ. 200 నోటును ముద్రిస్తున్నట్లు గతంలోనే ఆర్‌బిఐ ప్రకటించింది.

మొబైల్ వినియోగదారులకు శుభవార్త చెప్పిన ఒప్పో



న్యూఢిల్లీ : మొబైల్ వినియోగదారులకు హ్యాండ్‌సెట్ మేకర్ ఒప్పో శుభవార్త చెప్పింది. జియోతో ఒప్పందం కుదుర్చుకున్న ఒప్పో అందులో భాగంగా వినియోగదారులకు అదనపు డేటాను ఆఫర్ చేస్తోంది. ఒప్పో ఫోన్ కొనుగోలు చేసిన వినియోగదారులు జియో ప్రైమ్ సభ్యత్వం తీసుకుంటే అదనపు డేటాను ఇవ్వనున్నట్లు సంస్థ ప్రకటించింది. రూ. 309, ఆపై రీచార్జ్‌తో ఈ ఆఫర్ వర్తిస్తుందని సంస్థ సూచించింది. ఎఫ్3, ఎఫ్3 ప్లస్, ఎఫ్1 ఫోన్లు కొనుగోలు చేసిన జియో కస్టమర్లు 10 జిబి డేటాతో పాటు అదనంగా 60 జిబి 4జి డేటాను పొందవచ్చు. ఎఫ్1ఎస్, ఏ57, ఏ37, ఏ33 మోడళ్లు కొనుగోలు చేసే వారికి 42 జిబి 4జి డేటా అదనంగా లభిస్తుంది. ఆరు రీచార్జ్‌ల వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని సంస్థ తెలిపింది.

బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనూ వడ్డీ రేట్లపై కోత




న్యూఢిల్లీ: పొదుపు నగదు నిల్వల వడ్డీ రేటుపై 50 బేసిస్ పాయింట్ల కోత విధిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు కూడా అదే బాట పట్టాయి. ఇప్పటికే ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్నాటక బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించగా తాజాగా ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) కూడా ఈ జాబితాలో చేరింది. పొదుపు ఖాతాల్లో రూ. 50 లక్షల కంటే తక్కువ ఉన్న నిల్వలపై వడ్డీ రేటును బిఒఐ 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.5 శాతం ఇవ్వనుంది. పొదుపు ఖాతాలపై బ్యాంక్ రెండు అంచెల విధానాన్ని తీసుకువచ్చింది. 'రూ. 50 లక్షల కంటే తక్కువ ఉన్న నగదు నిల్వలపై 3.5 శాతం వడ్డీ ఇస్తాం. రూ. 50 లక్షలు అంత కంటే ఎక్కువ ఉంటే యథా ప్రకారం 4 శాతం వడ్డీ రేటు ఉంటుంది' అని బిఎస్‌ఇ ఫైలింగ్ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్గాలు తెలిపాయి. గురువారం నుంచే ఈ వడ్డీ రేట్లు అమలులోకి వచ్చాయి.

12న ఆపిల్ ఐఫోన్ 8 విడుదల?



న్యూఢిల్లీ : మాక్ ప్రియులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నెక్ట్స్ జనరేషన్ స్మార్ట్ ఫోన్ ఆపిల్ ఐఫోన్ 8ను సెప్టెంబర్ 12న ఆవిష్కరించనున్నట్లు తెలుస్తోంది. అలాగే సెప్టెంబర్ 22 నుంచి వీటి అమ్మకాలు ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ప్రముఖ ఫ్రెంచ్ టెక్నాలజీ వెబ్‌సైట్ మాక్ 4ఎవర్ తెలియజేసింది. ఐఫోన్ 8ను సెప్టెంబర్ నెలలో విడుదల చేయనున్నట్లు ఆపిల్ ఇంతకు ముందే ప్రకంచింది. కాకపోతే అందుకు సంబంధించిన సరైన తేదీలను మాత్రం సంస్థ ప్రకటించలేదు. అయితే, కొన్ని టెక్నాలజీ అప్‌డేట్లు పునరుద్ధరించవసి ఉన్న కారణంగా ఐఫోన్ 8 ఆవిష్కరణ వాయిదా పడే అవకాశాలు కూడా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఫ్రెంచ్ వెబ్‌సైట్ ప్రకటన మేరకు అటువంటిదేమీ లేదని తెలుస్తోంది. వైర్‌లెస్ చార్జింగ్ ఫీచర్‌తో రానున్న ఐఫోన్ 8పై మార్కెట్‌లో భారీ అంచనాలు ఉన్న సంగతి తెలిసిందే. దీనితో పాటు 3డి కెమెరా, ఫేషియల్ రికగ్నిషన్ వంటి ఇతర ఫీచర్లతో ఉన్న ఈ ఫోన్ ధర రూ. 65 వేలకు పైనే ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఐఫోన్ 8తో పాటు ఐఫోన్ 7ఎస్, ఐఫోన్ 7ఎస్ ప్లస్‌లను కూడా విడుదల చేసేందుకు ఆపిల్ సిద్ధంగా ఉందని మాక్4ఎవర్ తెలియజేసింది. 2007లో ఐఫోన్ ఉత్పత్తులు ప్రారంభం కాగా ఇది పదవ సంవత్సరం. దీనితో ఈ స్మార్ట్ ఫోన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఐఫోన్ 8తో పాటు ఐఫోన్ 7ఎస్ మోడళ్లను కూడా విడుదల చేసే అవకాశం ఉంది. ఎప్పటికప్పుడు వినూత్నమైన ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకునే ఐఫోన్‌లో యాపిల్ సంస్థ ఈసారి కూడా కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్తగా విడుదలయ్యే ఐఫోన్ 8లో ఐఫోన్ 7ప్లస్‌లో వలె 3జిబి ర్యామ్ ఉండవచ్చని చైనాకు చెందిన వెబ్‌సైట్ వీబో సూచించింది. ప్రీమియం వేరియంట్ ఐఫోన్ 8లో 512జిబి అంతర్గత మెమొరీ సదుపాయాన్ని కల్పించే అవకాశం ఉంది. 64జిబితో పాటు 256జిబి అంతర్గత మెమొరీ గల ఐఫోన్ 8లను విడుదల చేసే అవకాశం ఉంది. దీనిపై ఇంకా స్పష్టత లేదు. ఈసారి 3డి సెన్సింగ్‌లో మరిన్ని మార్పులతో పాటు అమోఎల్ఇడి టచ్‌స్క్రీన్ వంటి కొత్త హంగులను కొత్తగా విడుదలయ్యే ఐఫోన్లలో సమకూర్చే అవకాశం ఉంది.

కోలుకుంటున్న ఇన్ఫీ షేర్లు



ముంబయి : దేశీయ రెండవ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ షేర్లు నెమ్మదిగా కోలుకుంటున్నాయి. సిఇఒ విశాల్ సిక్కా రాజీనామాతో ఆ కంపెనీ షేరు విలువ భారీగా పతనమైన సంగతి తెలిసిందే. తాజాగా ఇన్ఫీ సహ వ్యవస్థాప కుడు, మాజీ సిఇఒ నందన్ నీలేకని తిరిగి బోర్డులోకి అడుగు పెడతారన్న వార్తల నేపథ్యంలో ఇన్ఫోసిస్ షేర్లు క్రమంగా కోలు కుంటున్నాయి. షేర్లు బుధవారం 3 శాతం పెరగగా గురు వారం మధ్యాహ్నానికి 2.48 శాతం పెరిగి పెట్టుబడుదారులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఇన్ఫీ షేరు ధర రూ. 22.15 పెరిగి రూ. 914.95వద్ద ట్రేడింగ్‌లో కొనసాగుతోంది. సిక్కా రాజీనామా అనంతరం వరుసగా రెండు రోజుల్లో ఇన్ఫోసిస్ షేరు ధర 14 శాతం వరకూ కోల్పోయింది. సహ వ్యవస్థాప కుడు, మాజీ సిఇఒ అయిన నందన్ నీలేకనిని తిరిగి బోర్డులోకి తీసుకురావాలని ఇన్ఫోసిస్‌లో సంస్థాగత మదుపర్లుగా ఉన్న దాదాపు 12 ఫండ్ మేనేజర్లు కోరుతున్నారు. నీలేక నిని చైర్మన్‌గా నియమించాలని ఇన్ఫోసిస్ మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వి. బాలకృష్ణన్ ఇప్పటికే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనితో నీలేకని బోర్డు లోకి తిరిగి వస్తారన్న ఊహాగా నాలకు మరింత బలం చేకూ రింది. ఈ కారణాలతోనే ఇన్ఫీ షేర్లు క్రమంగా కోలుకుంటున్నాయి.

అమ్మకానికి ట్రంప్ వివాహ వేదిక హోటల్



ముంబయి : న్యూయార్క్‌లోని ప్లాజా హోటల్‌ను విక్రయించేందుకు సహారా ఇండియా పరివార్ ప్రయత్నాలు ప్రారంభించింది. దీనిని కొనుగోలు చేసే కొనుగోలుదారును వెతికేందుకు జోన్స్‌లాంజ్ లాసేల్ ఇంక్‌ను మధ్యవర్తిగా ఎంపిక చేసింది. ఈ విషయాన్ని జెఎల్‌ఎల్ సంస్థ డెరెక్టర్ జెఫ్ డేవీస్ ధ్రువీకరించారు. గతంలోనే ఈ హోటల్‌లో కొంచెం భాగాన్ని అష్కేన్జీ ఎక్విజైషన్స్ సంస్థ కొనుగోలు చేసింది. దీనిలో సౌదీ రాజ కుటుంబానికి చెందిన అల్వీద్ బిన్ తలాల్ కూడా భాగస్వామి. ప్రస్తుతం ఈ విక్రయం విషయమై సహారా, అష్కేన్జీ, అల్వీద్ కింగ్‌డమ్ హోల్డింగ్స్ స్పందించలేదు. జెఎల్‌ఎల్‌ను మధ్యవర్తిగా నియమించిన విషయాన్ని ఒక ఆంగ్ల పత్రిక బయటపెట్టింది.

చారిత్రక హోటల్ ది ప్లాజా

సహారా పరివార్ ఇప్పుడు విక్రయానికి పెట్టిన ది ప్లాజా హోటల్‌కు 110 ఏళ్ల చరిత్ర ఉంది. ఇది న్యూయార్క్‌లోని అత్యంత కీలకమైన ఫిఫ్త్ ఎవెన్యూలో ఉంది. ఇది ఎన్నో చారిత్రక ఘటనకు సాక్ష్యంగా నిలిచింది. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండవ వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఒకప్పటి దీని యజమానుల్లో ట్రంప్ కూడా ఒకరు. దీనిని విక్రయించేందుకు సుబ్రతో రాయ్ రెండు సంవత్సరాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు.

చెక్కులు జారీ చేస్తున్నారా?

- ఒకసారి సంతకం చూసుకోండి
- ఇప్పుడు అదే పెద్ద సమస్య


న్యూఢిల్లీ : ఖాతాదారుడి దరఖాస్తుని సంతకం, చెక్కుమీద పెట్టిన సంతకం సరిపోలని కారణంగా 10 శాతం చెక్కులు చెల్లకుండా పోతున్నాయని ఒక నివేదికలో తేలింది. నాగరిక జీవనంలో భాగంగా ప్రతి ఒక్కటి యాంత్రికంగా మారడంతో చేతిరాత అవరం లేకుండా పోయింది. దీనితో చాలా మంది చేతిరాత ప్రతి రెండు సంవత్సరాలకు మారిపోతోంది. ఈ కారణంగా బ్యాంకులో ఖాతా తెరిచిన సమయంలో పెట్టిన సంతకం, ఇప్పటి సంతకం సరిపోలడం లేదు. ఈ సంతకాల మధ్య చిన్న గీత తేడా ఉన్నా బ్యాంకులు చెక్కులను తిరస్కరిస్తున్నాయి. అంతే కాకుండా చెక్కులు తిరస్కరణకు గురైన కారణంగా జారీ చేసిన వారికి, తీసుకున్న వారికి బ్యాంకులు రూ. 150 నుంచి రూ. 300 వరకు జరిమానా విధిస్తున్నాయి. అదే విధంగా నగదు నిల్వలు లేకపోవడం, తేదీల్లో పొరపాట్లు, చేతిరాతలు దిద్దడం వంటి కారణాలతో కూడా 40 శాతానికి పైగా చెక్కులు చెల్లుబాటు కావడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. సిటిఎస్ విధానం వచ్చిన తరువాత ఆన్‌లైన్‌లో చెక్కుల మారకం జరుగుతోంది. అందుకే చెక్కుల క్లియరెన్స్‌లో సంతకం కీలకంగా మారింది. అలాగే తెరచిన ఖాతాను మూసివేయడంలో కూడా సంతకం కీలక పాత్ర పోషిస్తోంది. కాబట్టి చెక్కులు జారీ చేసే ముందు ఒకసారి సంతకాన్ని సరి చూసుకోండి. మీ సంతకంలో ఏవైనా తేడాలు కనిపిస్తే వెంటనే బ్యాంకుకు వెళ్లి పాత సంతకాన్ని కొత్త సంతకంలోకి ఎలా మార్చుకోవాలో తెలుసుకోండి.

స్వల్ప లాభాలతోనే సరి



ముంబయి : అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ ఫలితాలతో దేశీయ సూచీలు గురువారం స్తబ్ధుగా సాగాయి. శుక్రవారం అంతర్జాతీయ కేంద్ర బ్యాంకర్ల సదస్సు జరగనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనితో ఆరంభంలో మెరుగ్గా ట్రేడింగ్ మొదలు పెట్టినప్పటికీ చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. గత సెషన్‌లో 276 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ గురువారం ఉదయం 44 పాయింట్ల లాభంతో ప్రారంభమైంది. ఒకానొక దశలో 100 పాయింట్లకు పైగా లాభపడినా చివర్లో ఒత్తిడికి గురైంది. దీనితో మార్కెట్ ముగిసే సమయానికి 28 పాయింట్ల స్వల్ప లాభంతో 31,596 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 4 పాయింట్లు లాభపడి 9,857 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.06గా కొనసాగుతోంది. ఎన్‌ఎస్‌ఇలో అరబిందో ఫార్మా, లుపిన్, సిప్లా, సన్‌ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ షేర్లు లాభపడగా హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఏసీసీ లిమిటెడ్, బజాజ్ ఆటో, ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి.

ఇన్ఫోసిస్ నూతన ఛైర్మన్‌గా నందన్ నీలేకని



బెంగళూరు : ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నందన్ నీలేకని పేరును ప్రకటించారు. ఇప్పటి వరకు ఇన్ఫీ ఛైర్మన్‌గా వ్యవహరించిన ఆర్.శేషసాయి, కో ఛైర్మన్ రవి వెంకటేశన్‌లు రాజీనామాలు చేశారు. వీరిలో రవి వెంకటేశన్ స్వతంత్ర డెరెక్టర్‌గా కొనసాగుతారు. దీంతో పాటు విశాల్ సిక్కా, జెఫ్రీ ఎస్ . లెహ్‌మన్, జాన్‌ఎట్కిమెండీ బోర్డు నుంచి వెళ్లిపోయారు. గురువారం నీలేకనిని కంపెనీ బోర్డు ఛైర్మన్‌గా, నాన్ ఎగ్జిక్యూటీవ్, నాన్ ఇండిపెండెంట్ డెరెక్టర్‌గా కూడా నియమించింది. ఈ విషయాన్ని ఇన్ఫోసిస్ రెగ్యూలేటరీకి చేసిన ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి తర్వాత 2002 ఏప్రిల్‌లో నీలేకని సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 2009 వరకు ఈ పదవిలో కొనసాగారు. ఆ తర్వాత ఆయన యూనిక్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఇండియాకు (ఆధార్) బాధ్యుడిగా వ్యవహరించారు.

పీఎస్‌ఎల్‌వీ-సీ39 అనుసంధానం

- **30 గంటలపాటు సాగనున్న కౌంట్‌డౌన్**
- **వాతావరణం అనుకూలిస్తే 31న ప్రయోగం**



శ్రీహరికోట,సూర్యప్రతినిధి: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్ నుంచి వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఈ నెల 31వ తేదీన సాయంత్రం 6.58 గంటలకు పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్- సీ39 (పీఎస్‌ఎల్‌వీ) నింగిలోకి దూసుకెళ్లనుంది. షార్‌లోని రెండో ప్రయోగ వేదిక సమీపంలోని వ్యాబ్‌లో రాకెట్ అనుసంధాన పనులు పూర్తయ్యాయి. బుధవారం రాకెట్‌లోని శిఖర భాగాన ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్-1హెచ్ ఉపగ్రహాన్ని ఉంచి ఉష్ణకవచాన్ని అమర్చారు. ముందుగా 26వ తేదీన వ్యాబ్ నుంచి పీఎస్‌ఎల్‌వీ రాకెట్‌ను రెండో ప్రయోగ వేదిక వద్దకు తీసుకురావాలని నిర్ణయించారు. ఆ రోజు వర్షం వచ్చే సూచనలు ఉన్నాయని వాతావరణ పరిశోధనసంస్థ హెచ్చరించడంతో మానుకున్నారు. మళ్లీ 27వ తేదీన ఉదయం వ్యాబ్ నుంచి ప్రయోగ వేదికకు రాకెట్‌ను తీసుకొస్తారు. ఇక్కడ కొన్ని పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 29న రాకెట్‌సన్నాహాలు జరపనున్నారు.

అనంతరం రాకెట్ సన్నద్ధత సమావేశం, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు జరగనున్నాయి. అనంతరం ప్రీ కౌంట్‌డౌన్, కౌంట్‌డౌన్ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ దఫా రాకెట్ ప్రయోగానికి ముందుగా నిర్వహించే కౌంట్‌డౌన్ ప్రక్రియ 30 గంటలపాటు జరగనుంది. పీఎస్‌ఎల్‌వీ-సీ39 వాహకనౌక ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్-1హెచ్ ఉపగ్రహాన్ని నింగిలోకి తీసుకెళ్లనుంది

సుపరిపాలనకు ప్రాధాన్యం

- **అధికారులందరూ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి**
- **సామరస్యపూర్వక వాతావరణంతో అద్భుతమైన ఫలితాలు**
- **నిర్ణయాలకు ముందు మధ్యతరగతివారిని గుర్తు పెట్టుకోవాలి**
- **నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రోత్సాహం అందించాలి**
- **నిజాయతీతో తీసుకునే నిర్ణయానికి ప్రభుత్వ మద్దతు**
- **అదనపు కార్యదర్శుల సమావేశంలో ప్రధాని మోడీ**



మధుర: అభివృద్ధి, సుపరిపాలన అనేవి ప్రజా సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నా రు. అదనపు కార్య దర్శులు, సంయుక్త కార్యదర్శులతో గురు వారం సమావే శమైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారులందరూ ఈ విషయాన్ని మర్చి పోకుండా వీటికి ప్రాముఖ్యం ఇవ్వాల న్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో సామర స్యపూర్వక వాతావరణం నెలకొంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని మోడీ పేర్కొన్నారు. నిర్ణయాలు తీసుకునే ముందు సాధారణ, మధ్య తరగతి వారిని దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. అత్యున్నత స్థాయికి చేరుకోవాలని వచ్చే యువకులకు పరిమిత అవకాశాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులందరూ వారిని ప్రోత్సహించాలన్నారు. మంచి ఉద్దేశంతో, నిజాయతీతో తీసుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.

టీడీపీ కుట్రపై న్యాయ విచారణ'

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఎన్నికల సంఘానికి వైసీపీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ విజ్ఞప్తి చేశారు. నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డిపై టీడీపీ నేత కాల్పులకు దిగడంపై ఆయన స్పందించారు. ఈ నెల 31 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ చాలా మంది ఆయుధాలు పోలీ సులకు అప్పగించలేదని తెలిపారు. కర్నూలు జిల్లాలో మొత్తం 2,252 మందికి తుపాకీ లైసెన్సులు ఉన్నాయని, ఉప ఎన్నిక సందర్భంగా ఎన్నికల కోడ్ అమ ల్లోకి రావడంతో 1,211 మంది మాత్రమే స్థానిక పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేశారని వెల్లడించారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకె ళ్లనున్నట్టు చెప్పారు. ఆయుధాలు డిపాజిట్ చేయకుండా టీడీపీ పథక రచన చేసిందని ఆయన ఆరోపించారు. టీడీపీ కుట్రపై న్యాయ విచారణ జరిపి ంచాలని శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 28న నంద్యాల ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు జరగనుంది.

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- **నేటి నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు**
- **వాతావరణ శాఖ వెల్లడి**



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారంనాడు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గడిచిన 24 గంటల్లో మిర్యాలగూడ, రామన్నపేట, కొనిచెర్లలో 4 సెం.మీ చెప్పున, తల్లాడ, సదాశివనగర్, లింగంపేట, బాల్కొండ, నల్గొండలో 2 సెం.మీ, సూర్యాపేట, కాంపసాగర్, దుమ్ముగూడెం, జూరాల, మెట్పల్లి, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ఒక సెంటీమీటర్ చెప్పున వర్షపాతం నమోదు అయ్యినట్లు వాతావరణశాఖ తెలిపింది.

తిరుమలలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కడప జిల్లాలో భారీ వర్షం కురిసింది. కడప నగరంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో రహదారులపై భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. నగరంలోని చిన్నాచౌక్, అశోక్‌నగర్, ఎన్టీఆర్ కాలనీ, మృత్యుంజయకుంట ప్రాంతాల్లో భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుం టున్నారు. వర్షాభావంతో ఇబ్బంది పడుతున్న తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ప్రస్తుతం కుదుట పడుతోంది. గత వారంలో వర్షాలు పెరగడంతో ఆందోళనకర పరిస్థితుల నుంచి ఏపీ బయట పడగా, తెలంగాణలోని పలు జిల్లాల్లో మాత్రం ఇంకా లోటు కొనసాగుతోంది. ఈశాన్య బంగాళాకాతంలో ఉన్న రెండు ఉపరితల ఆవర్తనాలు ఒకదానిలో మరొకటి విలీనమయ్యాయి. వీటి ప్రభావంతో రుతుపవనాలు కోస్తాలో చురుగ్గా మారాయి. రానున్న 24గంటల్లో కోస్తా, తెలంగాణలో ఎక్కువ చోట్ల, రాయలసీమలో పలు చోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

కాల్పులు జరిపిన వ్యక్తిని అరెస్టు చేయాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డిపై కాల్పులకు పాల్పడ్డ అభిరుచి మధును తక్షణమే అరెస్ట్ చేయాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు పాలన అంతా రక్తచరిత అని అన్నారు. టీడీపీ నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, నడిరోడ్డుపై రౌడీలు వీరవిహారం చేస్తుంటే పోలీసులు పారిపోతున్నారన్నారు. రౌడీషీటర్‌కు గన్ ఎక్కడ నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఆయుధాలను పోలీస్ స్టేషన్‌లో ఎందుకు అప్పగించలేదని, టీడీపీ నేతలకు నిబంధనలు వర్తించవా అని అన్నారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా నంద్యాలలో నిన్నంతా టీడీపీ నేతలు వీరంగం సృష్టించారని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. ఇంకెంతకాలం అరాచకాలు చేస్తారని అన్నారు. ప్రభుత్వమే రౌడీయిజం చేయిస్తోందని, రౌడీలను పరోక్షంగా ప్రోత్సహిస్తోందని వ్యాఖ్యానించారు. నారాయణరెడ్డిని దారుణంగా చంపినా చంద్రబాబు కనీసం చర్యలు తీసుకోలేదని అన్నారు. పోలీసులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, తప్పు చేసినవారిని శిక్షించాలన్నారు. కళ్ల ఎదురుగానే కాల్పులు జరిపిన వ్యక్తిని ఎందుకు అదుపులోకి తీసుకోలేదని ప్రశ్నించారు. నడిరోడ్డుపై రౌడీలు వీరవిహారం చేస్తుంటే పోలీసులే పారిపోతున్నారన్నారు. నేతల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అభిరుచి మధును అదుపులోకి తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఇంటింటికి నీరు

ప్రభుత్వానికి జీవన్మరణ సమస్య

• అయినా మొక్కవోని దీక్షతో పనులు పూర్తి • జనవరి 1న ప్రజలకు తాగునీటి కానుక • సకాలంలో పూర్తిచేసి రాష్ట్ర గౌరవాన్ని ఇనుమడింపచేయాలి • తాగునీరివ్వకుంటే ఓట్లు అడగం అని చెప్పా • దేశంలో ఎవరూ చేయని సవాల్‌ను స్వీకరించా • సకాలంలో పనులుపూర్తి చేసి సురక్షిత నీటి సరఫరా • డిసెంబర్‌లోగా తాగునీటి సరఫరా చేయాలి • ఇక క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తా • పనులను మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలె • మిషన్ భగీరథ సమీక్షలో సీఎం కేసీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశంలో ఇంత వరకు ఎవరూ చేయని సవాల్ చేశా రాష్ట్రంలోని ప్రతి ఆవాసంలోని ఇంటింటికి తాగునీరు ఇవ్వకుంటే ఎన్నికల్లో పోటీచేయనని చెప్పా.. ఈ సవాల్‌ను సక్సెస్ చేసేందుకు మిషన్‌భగీరథ పనులు భగీరథ ప్రయత్నంతో పూర్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. తాను చేసిన సవాల్‌ను మరోమారు గుర్తుచేశారు. దేశంలో ఎవరూ తీసుకొని సవాల్ స్వీకరించామని, దానికి తగినట్లు పని చేయాలని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు సురక్షిత మంచి నీరు ఇవ్వడం మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికే గ్రామాలకు మంచినీరు అందాలని, ఈ లోపుగానే ఇన్ టెక్ వెల్స్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల నిర్మాణం పూర్తిచేసి, నీటిని అందించాలని చెప్పారు. సెప్టెంబర్ నుంచే పంపులు ప్రారంభించాలని, డిసెంబర్ నాటికి వందకు వంద శాతం పూర్తి కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మిషన్ భగీరథ జీవన్మరణ సమస్య అని, కాబట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్కింగ్ ఏజెన్సీలు రేయింబవళ్లు పని చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని సిఎం కోరారు. ఎక్కడ చిన్న జాప్యం జరిగినా ప్రభుత్వం దృష్టికి తేవా లని, ఏ సమస్య వచ్చినా జోక్యం చేసుకుని పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మిషన్ భగీరథపై ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు ఈటెల రాజేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, జగదీష్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, మహేందర్ రెడ్డి, డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎర్రవెల్లి దయాకర్ రావు, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, చిట్టెం రామ్మో హన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మికాం తరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్, ముఖ్య మంత్రి కార్యదర్శి స్మితా సభర్వాల్, గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీర్-ఇన్-చీఫ్ బి.సురెందెర్ రెడ్డి, ఎస్.పి.డి.సి.ఎల్. సిఎండి రఘుమారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, సీనియర్ అధికా రులు, వర్కింగ్ ఏజెన్సీలు పాల్గొన్నారు. రూ. 43 వేల కోట్ల వ్యయంతో, దేశంలో మరెక్కడా లేని విధంగా యావత్ రాష్ట్రం కోసం ఇంత పెద్ద పథకం తెస్తున్నారని సిఎం చెప్పారు. అది పెద్ద సవాల్ తీసుకున్నాం కనుక ఇకపై తానే స్వయంగా కార్యక్షేత్రాలను సందర్శిస్తానన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతిని దులు కూడా తమ పరిధిలో పనులను నిరంతరం సమీక్షించాలని, పర్యటనలు జరపాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సెగ్మెంట్ల పరిధిలో జరుగుతున్న ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు, విద్యుత్ సరఫరా, వర్కింగ్ ఏజెన్సీల పనితీరు, పైపులైన్ల నిర్మాణం,రిజర్వాయర్లలో నీటి నిలువ, అంతర్గత పనులు తదితర అంశాలపై కూలంకశంగా చర్చించారు. 19 ఇంటెక్ వెల్స్ లో 16 పూర్తయ్యాయని, మిగతావి త్వరలోనే పూర్తికాగలవని అధికారులు చెప్పారు. 50 వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లలో 15 పూర్తయ్యాయని, 27 పూర్తి దశలో ఉన్నాయని, మిగతా 8 పురొగతిలో వున్నాయని తెలిపారు. 49,238 కి.మీ పైపులెనుకు గాను 43,427 (88 శాతం) పైపులైన్లు సిద్ధంగా వున్నాయని చెప్పారు. 421 సంపుల్లో 247 పూర్తయ్యాయని, 143 జి.ఎల్.బి.ఆర్.లలో 73 పూర్తయ్యాయని, 562 ఒ.హెచ్.బి.ఆర్ లలో 192 పూర్తయ్యాయని సీఎం కు అధికారులు వివరించారు. 248 పంపుహౌజ్ లలో 51 పూర్తయ్యాయని, మిగతావి త్వరలోనే పూర్తికాగలవని అధికారులు చెప్పారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల పనులు అన్నీనిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయని అధికారులు వివరించారు. గ్రామాల్లో అంతర్గత పనులు మినహా మిగతావన్నీ డిసెంబర్ లోగా పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు.



కొత్త సంవత్సరంలో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు కానుక...

ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి పనులు పూర్తి చేసి అన్ని గ్రామాలకు శుద్ధి చేసిన నదీ జలాలను జనవరి 1 నాడు నూతన సంవత్సర కానుకగా ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ తరువాత ఆరు నెలల్లో గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు, నల్లాలు బిగించడం లాంటి పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. వచ్చే నెల నుండే ఇంటేక్ వెల్స్ నుండి డబ్ల్యూటిపిల ద్వారా మంచినీటిని పంపింగ్ చేయడం ప్రారంభిం చాలని చెప్పారు. మొదట్లో బాలారిష్టాలు తప్పవని, ఎప్పటికప్పుడు ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు మూడు...

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలు మూడు. ఒకటి నిరంతర విద్యుత్ సరఫరా, రెండవది రైతులకు సాగునీరు అందివ్వడం, మూడవది ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయడం. విద్యుత్ సమస్యను విజయవంతంగా అధిగమించగలిగామని, నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. విద్యుత్ రంగంలో అద్భుత విజయం సాధించాం.

మొదటి పేజీ తరువాయి


వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కే!

వస్తుందని పేర్కొంటూ తీర్పు వెల్లడించింది. కాగా వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆధార్ పథకంలో ఎలాంటి లోపం లేదని, వ్యక్తిగత గోప్యతకు ఇది విరుద్ధం కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిదంబరం పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వమే వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా ఆధార్‌ను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ప్రైవసీ హక్కుకు అనుగుణంగా ఆధార్ పథకాన్ని తీసుకొచ్చాం. ప్రస్తుత ప్రభుత్వం ఆర్టికల్ 21కి ఇచ్చిన నిర్వచనమే వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘిస్తోంది. ఆధార్ కాన్సెప్ట్‌లో ఎలాంటి లోపమూ లేదు. ఆధార్‌ను ఒక సాధనంగా వాడుకోవాలన్న, దుర్వినియోగం చేయాలన్న మోడీ ప్రభుత్వం ఆలోచనలోనే లోపముంది అని చిదంబరం విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ కూడా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించారు. సుప్రీంకోర్టు నిర్ణయం ఫాసిస్టు శక్తులకు ఎదురుదెబ్బ అని, నిఘా వేసి అణచివేయాలన్న బీజేపీ భావజాలానికి ఇది తిరస్కృతి అని ఆయన ట్వీట్ చేశారు.

సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఆధార్ కార్డును తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లను పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం ప్రజాబాహుళ్యంలో గోప్యత వివరాలు దుర్వినియోగమయ్యే అవకాశాలూ ఉన్నాయని గతంలో పేర్కొంది. వ్యక్తిగత గోప్యత కూడా రాజ్యంగంలోని ఆర్టికల్ 21(జీవించే హక్కు) కిందకు వస్తుందని సుప్రీంకోర్టు తాజాగా చరిత్రాత్మక తీర్పునిచ్చిన నేపథ్యంలో ఆధార్ పథకంపై నీలినీడలు కమ్ముకునే అవకాశాలున్నాయి.

మాజీ సీఎంలకు బంగ్లాలపై ఉత్తర్వులు వద్దు



న్యూఢిల్లీ: మాజీ ముఖ్య మంత్రులకు ప్రభుత్వ బంగ్లాల కేటాయి ంవులకు వ్యతిరేకంగా ఎలాంటి ఉత్త ర్వులు ఇచ్చినా దాని ప్రభావం విస్తృ తంగా ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొ ంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలు వేర్వేరుగా ఉన్నాయని గుర్తు చేసింది. ఈ చట్టాలపై పడే ప్రభావం దృష్ట్యా దీనిపై విస్తృతంగా చర్చించాల్సిన ఆవశ్యకత ఉందని జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ నవీన్ సిన్హాల ధర్మాసనం బుధవారం అభిప్రాయపడింది. మాజీ సీఎంలకు బంగ్లాల కేటాయింవుపై సుప్రీంకోర్టు ఆదేశాలున్నా దానికి విరుద్ధంగా ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కొన్ని చట్ట సవరణలు చేయడాన్ని లోక్‌ప్రహరీ స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ విషయంలో న్యాయస్థానానికి సహాయకునిగా సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రమణియాన్ని ధర్మాసనం నియమించింది.

పురోహిత్ విడుదల



ముంబై: మాలేగావ్ పేలుళ్ల కేసులో తొమ్మిదేళ్లుగా జైలులో ఉన్న లెఫ్టినెంట్ కల్నల్ శ్రీకాంత్ ప్రసాద్ వురోహిత్ బుధవారం విడుదల య్యారు. ఈ కేసులో నవీ ముంబయిలోని తలోజా జైలులో శిక్ష అనుభవిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ వురోహిత్‌కు సుప్రీం కోర్టు మంగళవారం బెయిలు మంజూరు చేసింది. మాలేగావ్ పేలుళ్ల కేసు నేపథ్యంలో వురోహిత్‌ను అప్పట్లో విధుల నుంచి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు గురైన సైనిక ఉద్యోగికి బెయిలు లభిస్తే 24 గంటల వ్యవధిలోగా తనశాఖ(యూనిట్)కు వెళ్లి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే బుధవారం జైలు నుంచి వెలుపలకు రాగానే వురోహిత్ అప్ప టికే అక్కడ సిద్ధంగా ఉన్న సైనికాధికారులతో కలిసి కొలాబాలోని ఆర్మీ యూని ట్‌కు బయలుదేరి వెళ్లారు.

ఆ చిన్నారి నా మేనకోడలే!



న్యూఢిల్లీ: కళ్లనీళ్లపర్యం తమౌ తూ ఒకటి రెండు మూడు అంటూ అంకెలు అప్పచెబుతున్న మూడేళ్ల చిన్నారి వీడియో వెరల్ అయి న తర్వాత ఆ అమ్మాయి తన మేన కోడలే అంటూ గాయ కుడు, సంగీ తదర్శకుడు తోషి సబ్రి (హంప్టీ శర్మాకీ దుల్హనియా, రాజ్ చిత్రాల సంగీత దర్శకుడు) వెల్లడించారు. వాస్తవానికి ఆ వీడియోను ఆ పాప తల్లే తీశారనీ...మొండిఘటం అయిన ఆ చిన్నారి చేత చదివించడమే ఓ పెద్ద భగీరథ యత్నమనీ చెప్పారు. గట్టిగా చెప్పకుంటే కనీసం వుస్తకం ముఖం కూడా చూడదనీ... వీడియోలో అంతలా ఏడుస్తూ కనిపించిన ఆ పాప మరుక్షణం వుస్తకాలు అక్కడ పారేసి ఆటలకు వెళ్లిపోతుందన్నారు. నిజానికి ఆ వీడియోను పాప తండ్రి, సోదరుడికి చూపడానికే తల్లి తీశారనీ...కుటుంబ వాట్సాప్ గ్రూప్‌నకు మాత్రమే పరిమితం చేయాలనుకున్నామన్నారు.

మొదటి పేజీ తరువాయి

నేపాల్-భారత్ రక్షణలో సహకారం అవసరం

ప్రధాని మోడీ వివరించారు. నేపాల్‌లో భారత్ చేపట్టే జలవిద్యుత్ కేంద్రానికి (అరుణ్ 3) భూమిని సమకూర్చినట్టు వెల్లడించిన దేవుబా, ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోడీని ఆహ్వానించారు. కాగా అంతకు ముందు భారత్‌లో పర్యటిస్తున్న నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబాకు ఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన అధికారిక స్వాగత కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ ఆత్మీయ స్వాగతం పలికారు. ఐదు రోజుల పర్యటనకు షేర్ బహదూర్ నేతృత్వంలోని బృందం భారత్‌కు చేరుకోగా గురువారం అధికారిక స్వాగతం పలికారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేవుబా తొలి విదేశీ పర్యటన ఇదేకావడం విశేషం.

కేంద్రంలో కీలక మార్పులు

రాజీనామా చేస్తానని ఇప్పటికే కేంద్ర రైల్వే మంత్రి సురేశ్ ప్రభు చెప్పగా, మోడీ వద్దన్నారని ఆయనే స్వయంగా తన ట్విటర్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. కొత్తగా మంత్రివర్గంలోకి జేడీయూ, అన్నాడీఎంకేను తీసుకొనే అవకాశం ఉంది. అలాగే కేంద్రమంత్రి అనిల్ దవే ఇటీవల కన్నుమూయడం, వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆయా శాఖలను భర్తీ చేసే అవకాశం ఉంది. గతంలో రక్షణశాఖ మంత్రిగా ఉన్న మనోహర్ పారికర్ గోవా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆ శాఖను ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీకి అప్పగించారు. ఈ సారి జరిగే మంత్రివర్గ విస్తరణలో వీటన్నింటినీ భర్తీ చేయనున్నట్టు సమాచారం. ఎన్నికలు దగ్గరపడుతున్నందున పార్టీకి అవసరమైన పలువురు కేంద్రమంత్రులను తప్పించి వారి సేవల్ని వినియోగించుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కొత్తగా మంత్రివర్గంలోకి జేడీయూ, అన్నాడీఎంకేను తీసుకొనే అవకాశం ఉంది. వినాయక చవితి తరువాత మంత్రివర్గ వునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

నంద్యాలలో ఉద్రిక్తత

దుకాణం నుంచి కత్తి తీసుకున్నాడు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకొ తీసుకొచ్చారు.

శిల్పా చక్రపాణి సహ పదిమందిపై కేసు నమోదు

నంద్యాల ఘటన పై శిల్పా చక్రపాణిరెడ్డి సహా మొత్తం 10 మంది పై పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం నగరంలో హోటల్ సూరజ్ గ్రాండ్ వద్ద జరిగిన ఘటనపై టీడీపీ నేత అభిరుచి మధు ఇచ్చిన పిర్యాదు మేరకు పూర్తి స్థాయిలో విచారణ జరిపి,వైసీపీకి చెందిన చక్రపాణి రెడ్డి,ఆయన బంధువులు,ముగ్గురు కౌన్సిలర్లపై మొత్తం పదిమంది పై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. చక్రపాణి రెడ్డి అనుచరులు తనపై దాడికి దిగారని,ఆత్మరక్షణ కోసం పక్కనే ఉన్న టెంకాయల షాపు వద్ద ఉన్న కత్తిని తీసుకుని ప్రాణాన్ని కాపాడుకున్నామని మధు తెలిపారు. శిల్పా గన్‌మెన్‌లు ఎక్కడ కాల్పులు జరుపుతారనే ప్రాణ భయంతో తనగన్‌మెన్ గాలిలోకి కాల్పులు జరిపాడని మధు తెలిపారు. శిల్పాను అరెస్టు చేయాలని టీడీపీ నేతలు, కార్యకర్తలు డిమాండ చేస్తున్నారు. అయితే మధు కారు ప్కకు తీయమని అడిగితే తమపై గొడవకు దిగారని శిల్పా వర్గీయులు చెపుతున్నారు. అతనిదే తప్పని,మధుపై కూడా పోలీసులు చర్యలు తీసుకోవాలని శిల్పా వర్గీయులు కోరుతున్నారు.



అనిశెట్టి హత్యపై ఎలాంటి విచారణకైనా సిద్ధమే!

మాజీమంత్రి జి. విజయరామారావు


మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః వరంగల్ నగరంలో ఇటీవల హత్యకు గురైన టిఆర్ఎస్ కార్పోరేటర్ అనిశెట్టి మురళీ హత్య కేసులో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరి నేతల పేర్ల ను ఎఫ్ఐఆర్‌లో చేర్చడం సరికాదని మాజీ మంత్రి జి. విజయరామారావు అన్నారు. గురు వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేసుల పేరుతో కాంగ్రెస్ నేతలను ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. మురళీని హత్య చేసిన ముగ్గురు నిందితులు నేరుగా హన్మకొండ పోలీసులకు లొంగిపోయారని వారిని పోలీసులు కోర్టులో హాజరుపరచా రని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయ అరా చక శక్తులు పేట్రేగిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చీమకు కూడ హానీ చేయని మనస్తత్వం నాయిని రాజేందర్‌రెడ్డిదని డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. గతంలో టిడిపిలో ఉండగా ఓ నేతను హత్య చేయించిన ఎర్రబెల్లి, కడియంలు దానిని కొండా మురళీపైకి నెట్టి రాజకీయ పబ్బం గడుపు కున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

టిఆర్ఎస్ నేతలు ఎన్ని కేసులు పెట్టినా వెరవవకుండా కాంగ్రెస్ నేతలను కాపాడుకుంటాని మన్నారు. నాయినిపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా మంగళవారం నగర బంద్ పాటించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కట్ట శ్రీనివాస్, రాజనాల శ్రీహరి, బిల్లా సుధీర్ రెడ్డి, ఇవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల ఐక్యత కోసం ప్రయత్నాలు?

- సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించిన తమ్మినేని వీరభద్రం
- కార్మికుల సమస్యలపై నిలదీస్తున్న చాడ వెంకట్‌రెడ్డి
- పార్టీ బలం పెంచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు
- శాసనమండలిలో ప్రాతినిధ్యం కోసం తహతహ
- చట్ట సభలలో వాణిని వినిపించలేకపోతున్న కమ్యూనిస్టులు
- రెండు రాష్ట్రాలలోను ఉనికి కోసం పాకులాట
- ప్రజా సమస్యలపై పోరుబాట పట్టిన ఎర్రజెండాలు
- తోక పార్టీలుగా ముద్రవేసుకుంటున్న వామపక్షాలు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : ఒకపుడు రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించిన వామపక్ష పార్టీలు రోజు రోజుకు ఉనికికోసం పాకులాడు తున్నాయి. ప్రజా సమస్యలపై పోరు సాగించే సిపిఐ, సిపిఎం లాంటి పార్టీలో తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగయిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వామపక్ష పార్టీలన్ని ఒక కూటమిగా తయారైందుకు ప్రణాళికలు సిద్దం అవుతున్నాయి. ఓ వైపు పార్టీ నిర్మాణంపై అగ్రనేతలు దృష్టి సారించకపోగా మరో వైపు ఉన్న క్యాడర్ కూడ చెల్లాచెదుర వుతున్నారు. రాష్ట్ర విభజనకు ముందు రెండు రాష్ట్రాలలోను ఎర్రజెండా పార్టీలు నిర్మాణపరంగా బలంగానే ఉండేవి. 2004 సార్వత్రిక ఎన్నికలలో అప్పటి అసెంబ్లీలో రెండు పార్టీలకు కలపి 16 మంది ఎమ్మెల్యేలు ఉండేవారు. కానీ ఆ తదనంతర పరిణామాలలో కొద్ది రోజులకే వామపక్ష పార్టీ లకు ఎదురుదెబ్బలు తగిలాయి. 2009 ఎన్నికల నాటికి సిపిఎం పార్టీకి ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉండగా సిపిఐకి నలుగురు ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో రెండు పార్టీలు బిన్న వైఖరులు తీసుకున్నాయి. సిపిఐ ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా ఉద్య మాలు చేపట్టగా సిపిఎం మాత్రం సమైక్యాంధ్రప్రదేశ్‌కు కట్టుబడి ఉంది. ఆయా ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నప్పటికి రెండు పార్టీలకు ఆయా శాసన సభలలో ప్రాతినిధ్యం కరువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సిపిఎం, సిపిఐ పార్టీలకు ప్రాతినిధ్యం లబించలేదు. ఒక్క స్థానంలో కూడ పార్టీ అభ్యర్థులు విజయం సాధించ లేకపోయారు. కాస్తో, కూస్తో రెండు పార్టీలకు తెలంగాణలోనే కొంత బల ముం దేది. గడిచిన ఎన్నికలలో కాంగ్రెస్ తో జట్టుకట్టిన సిపిఐ కేవలం దేవరకొండ అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే తన ఖాతాలో వేసుకుంది. మిగిలిన చోట్ల దారుణంగా ఓడిపోయింది. ఒంటరిగా పోటీచేసిన సిపిఎం ఖమ్మం జిల్లా లోని భద్రాచలం స్థానంలో గెలుపొందింది. నిన్న మొన్నటి వరకు తెలంగాణ అసెంబ్లీలో ఆ పార్టీలకు ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు.



గులాబీ గూటికి చేరుకున్న రవీంద్రనాయక్

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ సిపిఐ ఎమ్మెల్యే రవీంద్రనాయక్ ఇటీవలే సిఎం కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజక వర్గంలోని తన అనుచరులతో కలసి ఆయన గులాబీ గూటికి చేరుకున్నారు. దీంతో తెలంగాణ అసెంబ్లీలో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. గతంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీచేసినప్పటికి ఓటర్ల తిరస్కరణకు గురయింది. ఇక మండలిలోను ప్రాతినిధ్యం లే దు. రాష్ట్ర విభజన తదనంతర పరిణామాలలో సిపిఐ నేతలు ప్రజా ఉద్యమాలకు దూరం గా ఉన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు, పెరిగిన విద్యుత్, బస్సు ఛార్జీలకు వ్యతిరే కంగా పోరాటాలు చేసేవారు. కానీ ఇపుడు పత్రికా ప్రకటనలకే పరిమిత మవుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన నారా యణ ప్రత్యేక తెలంగాణ కోసం చివరి వరకు ఉద్యమం చేశారు. అయినప్పటికి పార్టీకి ఇబ్బందులు తప్పడం లేదు. బూర్జువా పార్టీలకు చెందిన నాయ కులు పార్టీ మారతారని కమ్యూనిస్టులు ఎపుడు పార్టీ మార్పుకు దూరంగా ఉంటారన్న ప్రచారానికి రవీంద్రనాయక్ తెరదించారు.

చెల్లాచెదురైన భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం

ఖమ్మం జిల్లాలోని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం చెల్లా చెదురైంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఆ నియోజకవర్గం లోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తీసుకువచ్చింది. దీంతో కేవలం భద్రాచలం పట్టణం మాత్రమే తెలంగాణలో ఉండగా మిగితా మండలాలు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో కలి శాయి. ఇక రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరో సారి అసెంబ్లీకి పోటీ చేయా లని ఆలోచిస్తున్న అక్కడి ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఎక్కువగా ఎపికి కేటాయిం చిన మండలాలలోను పర్యటస్తూ అక్కడి ప్రభుత్వంతో సన్నిహిత సంబందాలు నెరుపుతున్నారు. తెలంగాణ అసెంబ్లీకి హాజరవుతున్నప్పటికి పార్టీ వాయిస్‌ను వినిపించడంలో విఫలమవుతున్నారు. ఇక ప్రజా సమస్యలపై పోరుబాట పట్టే సిపిఎం నేతలు పైరవీలకు పరిమితమయ్యారన్న అపవాదులు వినిపిస్తున్నాయి. ఆ పార్టీ కాస్తో, కూస్తో బలంగా ఉండే ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాలో కూడ ఉనికి కోల్పోయింది. ఈ మద్య జరిగిన పాలేరు ఉప ఎన్నికలలో డిపాజిట్ కోల్పోవడం పార్టీకి పెద్ద మైనస్‌గా మారిందని చెప్పవచ్చు. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీలను సంస్థాగతంగా నిర్మిస్తూ పోరుబాట పట్టాల్సిన నాయ కులు ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుపై నిర్వాసితులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నప్పటికి ప్రజల నుండి ఏ మేరకు మద్దతు లబిస్తుందో తెలియని పరిస్థి తులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు కమ్యూనిస్టలు తోకపార్టీలుగా మిగిలే అవకాశాలు కనిపిస్తుండడంతో దీనిని అరికట్టేందుకు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సి ఉంది.

దళితుల అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం!



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి సీఎం కెసిఆర్ కట్టుబడి ఉన్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య అన్నారు. గురు వారం హన్మకొండలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు పలు రాజకీయ అవకాశాలను కల్పించారని గుర్తు చేశారు. అంతర్జాతీయ లెదర్ పార్కును స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసేందుకు సిఎం కెసిఆర్ అంగీకరించా రన్నారు. త్వరలోనే మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా దీనిని ప్రారంభిస్తా మన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు రావాల్సిన లెదర్ పార్కును ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోయారని విమర్శించారు. ఈ పార్కులో పాద రక్షలు, వస్త్రాల తయారీతోపాటు అనేక ఉపపరిశ్రమలు రానున్నాయని వెల్లడిం చారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ముప్పారం, దేవునూర్ గ్రామాల మద్య ఏర్పాటు కావాల్సిన టెక్సుటైల్ పార్కును గీసుకొండ మండలానికి తరలించుకు పోయారని ఆ ప్రాంతంలో వేరే ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమానికి నిధుల కొరత లేదన్న ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో దళిత ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు సోమిరెడ్డి, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, గుజ్జరి స్వరూప రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌కు నేపాల్ ప్రధాని



హైదరాబాద్ : నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా శుక్రవారం హైదరాబాద్ లో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న దేవుబా టి హబ్, ఇన్ఫోసిస్ క్యాంపస్ లను సందర్శించనున్నారు. అనంతరం ఫలక్‌నుమా ప్యాలస్‌లో తెలుగు రాష్ట్రాల గవర్నర్‌ఇఎస్ఎల్ నరసింహన్‌తో భేటీ అవుతారు. దేవుబ గౌరవార్థ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో గవర్నర్ విందు ఇవ్వనున్నారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోనే బస చేయనున్న నేపాల్ ప్రధాని శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి తిరుపతికి బయలుదేరి వెళతారు.

కాళేశ్వరంతో 20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు



- కోటి ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కేసిఆర్ ధ్యేయం
- ఎస్ఆర్ఎస్పిని నిండుకుండాల చేయడమే ప్రభుత్వ ధ్యేయం
- ప్రభుత్వ చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్

కరీంనగర్– సూర్యప్రధానప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాకు 20వేల ఆయకట్టుకు సాగునీరందుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్‌కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం జగిత్యాలజిల్లాలోని మెట్‌పల్లిలోని నరేందర్‌రెడ్డి గార్డెన్స్‌లో కాళేశ్వర ప్రాజెక్టు ప్యాకెజి నం 21 పర్యావరణపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన రాష్ట్రప్రభుత్వచీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతు జిల్లాలోని మెట్‌పల్లి, ఇబ్రహింపట్నం మండలాలోలని 17 ,20వేల ఎకరాలు ఆయకట్టుకు సాగునీరుకు కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజి –21 ద్వారా అందుతారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని 13 జిల్లాల ప్రభావితం అయి, 18 లక్షలపై చిలుకు ఆయకట్టుకు సాగునీరు అందు తుందని అన్నారు. కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టినట్లు వాటి విజయవంతానికి ప్రతి ఒక్కరు తోడ్పాడు నివ్వాలన్నారు. కార్యక్రమంలో పాల్గోన్న జిల్లా పరిషత్ ఛైర్మేన్ తుల ఉమ మాట్లాడుతు కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం కేసిఆర్ ధ్యేయమని రైతులు, కుల వృతులపై ఆధారపడే వారికి కాళేశ్వరం ప్రాజెక్టు చాలా అవసరమని అన్నారు. ప్రాజెక్టులతో చెరువులు నిండుతాయని ప్రాజెక్టు చాలా అవసర మని అన్నారు. ముఖ్యమంత్రి దురదృష్టితో గల్ఫ్, సౌది, దుబాయి వెళ్లిన వారు తిరిగి తమ గ్రామాలకు వచ్చి సారవంతమైన భూముల్లో ఏటా మూడు పంట్లు పండించే విధంగా కుటుంబంతో హాయిగా ఉండే విధంగా భూమిపై పడిన ప్రతి నీటి చుక్కనే ఒడిసి పట్టుకొని, ప్రాజెక్టులు కట్టి, సాగుకొగి విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును అతివేగంగా పూర్తి చేసి రైతులకు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాల్గోన్న జిల్లా కలెక్టర్ డా. ఏ. శరత్ మాట్లాడుతు కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజి 21ద్వారా 22 , మెయిన్, 260 కి. మి, సబ్‌ఫైప్ లైన్ ద్వారా ప్రతి కి.మి. లకు ఒక అవుటులైన్‌తో ఆయకట్టు నీరు అందిస్తారన్నారు. ఈ ప్రాజెక్టుకు ఎటువంటి భూసేకరణ అవసరం లేదని కలెక్టర్ అన్నారు. వాతావరణ కాలుష్యం,పురావస్తు కట్టడాలు, వ్యవసాయ ఇతరత్ర సమస్యలు వస్తాయి అనే దానిపై ప్రజాభిప్రయ సేకరణ జరుగుతు న్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుతో తగినన్ని అయకట్టు పోను మిగులు ఆయకట్టుకు సాగునీరు జరుగుతుందని ఆయన అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతు రివర్సి వాటర్‌తో పోచంపాడ్‌కు నీళ్లు చేరుతాయన్నారు. అక్కడి నుండి వరద కాల్వలకు నీరు వస్తుందని అన్నారు. ప్యాకెజి 21 ద్వారా దాదాపు 20వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 2బై2 6 ఫీట్ల లోప ఫైప్ లైన్ వేస్తారని దీంతో వ్యవసాయానికి ఏ ఇబ్బంది ఉండదని అన్నారు. ప్రతి 3 ఎకరాలకు అవుట్‌లెట్ ద్వారా నీరందిస్తారని ఇంకా ఏదైన ప్రాంత భూములు మిగిలితే వాటికి లిఫ్ట్ ద్వారా నిరందించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఎకరానికి నీరు 24 గంటల కరెంటు, 365 రోజులు నీరు లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎస్ఆర్ఎస్పి నిండుకుండాల ఉంటుందన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ మాట్లా డుతూ తెలంగాణ ప్రాంత కరువును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టినట్టు తెలంగాణ సస్య శ్యామంకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని, కేంద్ర ప్రభుత్వం సహకరించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జి జేసి ముషారఫ్‌ఫారుఖి, మార్క్‌ఫెడ్ ఛైర్మేన్ లోక బాపురెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్, కాళేశ్వర ం ప్రాజెక్టు ఎస్ఇ సి. గంగాధర్, ఆత్మారావు, డిఎన్‌డి గంగాధర్, పర్యావరణ ప్రాంతీయ కార్యాలయ అధికారి కే. రవీందర్, పర్యావరణ ఇంజనీర్ లక్ష్మణ్, రామకృష్ణ, రాహుల్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

పోలీస్ దిగ్బందంలో మెట్‌పల్లి...

జిల్లాలోని మెట్‌పల్లి పట్టణాన్ని పోలీసులు దిగ్బదించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన కాలేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణను గురువారం మెట్‌పల్లిలో నిర్వహించారు. దీంతో పట్టణంలో పోలీసులు పెద్దఎత్తున పహారా కాశారు. బుధవారం పెద్దపల్లి జిల్లాలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో రసాభసాగా జరగడం,టీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు తోపులాడుకోవడం, పోలీసులు లాఠీచార్జ్ వరకు వచ్చింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందు జాగ్రరత్త చర్యల్లో భాగంగా మెట్‌పల్లి లో భారీగా పోలీసులు మోహరించారు.

వైఎస్ జగన్‌కు స్వల్ప అస్వస్థత



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం కారణంగా ఆయన 13 రోజుల పాటు అక్కడ పర్యటించారు. వర్షంలో కూడా తడవడంతో ఆయనకు జలుబు, జ్వరం వచ్చిందని వైసిపి వర్గాలు తెలియజేశాయి. ప్రస్తుతం ఆయన హైదరా బాద్‌కు చేరుకున్నారు. కొద్ది రోజుల పాటు విశ్రాంతి అవసరమని జగన్‌కు వైద్యులు సూచించారు.

బిసి సభను జయప్రదం చేయాలి



భానుపురి, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలో జరిగే బిసి యువజన సభను జయప్రదం చేయాలని తెలంగాణ బిసి విద్యార్ది సంఘం రాష్ట్ర అద్యక్షులు యం. అంజియాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ప్రేస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ ఈనెల 29న జరిగే బిసి విద్యార్ది యువజన సభను జయప్రదం చేయాలని, జిల్లాలో ఉన్న మండల, గ్రామల నుంచి బిసివిద్యార్దులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అద్యక్షులు గునగంటి సైదులుగౌడ్, విద్యార్ది సంఘం అద్యక్షులు రాగం రాజశేఖర్‌యాదవ్, రాష్ట్ర కోఆర్డినేటర్ యరసాని కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, వీరబాబు, ఎ.కృష్ణ , రాము, నాగరాజు, మురళి, డేగ శ్రీను, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

స్వైన్‌ఫ్లూ ఘంటికలు

- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న రోగుల సంఖ్య
- హైద్రాబాద్‌లో పలువురికి కొనసాగుతున్న చికిత్స
- చల్లని వాతావరణంలో వైరస్ వ్యాప్తి



కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి : మళ్లీ స్వైన్‌ఫ్లూ ఘంటికలు మోగు తున్నాయి. ఈ వ్యాధి లక్షణాలతో ఉమ్మడిజిల్లాలోని పలు ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ఇప్పటికే రాజన్నసిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం కట్టలింగంపల్లికి చెందిన తిరుపతి అనే యువకుడు బుధవారం హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు స్వైన్‌ఫ్లూతో మృతి చెందాడు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ఎక్కల్‌దేవి ప్రకాష్ హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీరే కాకుండా ఉమ్మడి జిల్లాలోని అనేక పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జనం విషజ్వరాలతో భాదపడుతున్నారు. వీరిలో చాలామందికి స్వైన్‌ఫ్లూ సోకిందని పలు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వైద్య సిబ్బంది స్వైన్‌ఫ్లూ వ్యాధిపట్ల తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. చందుర్తి మండలంలోని కట్టలింగంపల్లికి చెందిన తిరుపతికి స్వైన్‌ఫ్లూ సోకిన ఆ జిల్లా అధికారులు ఆ మండలాన్ని సందర్శించ లేదని తెలుస్తుంది. జగిత్యాలజిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డులో నివాసం ఉంటున్న ప్రకాష్ పరిసర ప్రాంతాలను కూడా వైద్య సిబ్బంది సందర్శించక పోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో డెంగ్యుతో కూడా ఇప్పటి వరకు పదుల సంఖ్యలో మరణించినట్లు అనాధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. ఇకనైన ఉమ్మడి జిల్లాలోని వైద్యులు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, ఆ ప్రాంతంలో వైద్య పరిక్షలు నిర్వహించి, స్వైన్‌ఫ్లూపై ప్రజల్లో అవగాహన పెంచి జాగ్రత్తల గురించి వివరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్లక్ష్యం వద్దు...

చల్లని వాతావరణంలో స్వైన్‌ఫ్లూ వైరస్ వ్యాధి చెంది అవకాశం ఉంది. వ్యాధి లక్షణాలను గుర్తించి నిర్లక్ష్యం చేయకుండా చికిత్స తీసుకోవాలి. లేకుంటే తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు దారి తీసి ప్రాణాలు మీదకు వస్తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణిలు, వృద్దులు, దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బందులు పడేవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. జ్వరం, గొంతు, తల, ఒళ్లునొప్పులు, ముక్కుకారడం, నీరసం లక్షణాలు అయిదు రోజుల కంటే ఎక్కువ ఉంటే అనుమానించాల్సిందే. సాధారణ ఫ్లూలో కూడా ఈ లక్షణాలు ఉన్నా సంశయించాలి. వైద్యులను సంప్రదిస్తే వెంటనే చికిత్స అందించడానికి వీలు ఉంటుంది. ప్రస్తుతం టీకాలుఏ అందుబాటులో ఉన్నాయి.

ఈ జాగ్రత్తలు అవసరం...

–చల్లని వాతావరణంలో పిల్లలు, వృద్దులు, గర్భిణిలు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో వీరికి వేడి ఆహారం, పానీయాలు అందించాలి


–వ్యక్తిగత శుభ్రత చాలా అవసరం. కాళ్లు, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. పిల్లలకు అలవాటు చేయాలి.

–స్వైన్‌ఫ్లూ ఎక్కువగా ఉన్నప్పుడు గుంపుల్లోకి, పర్యాటక స్థలాలకు వెళ్లక పోవడం మంచిది. ఇతరులకు హెచ్1ఎస్1వైరస్ వ్యాపించడానికి ఆస్కారం ఉంటుంది. తుమ్మినా. దగ్గినా చేతి రుమాలు అడ్డుపెట్టుకోవాలి. దీని వల్ల వైరస్ వ్యాప్తి చెందకుండా నివారించ వచ్చు. సినిమా హాళ్లు, షాపింగ్‌మాల్స్‌కు వెళ్లి వచ్చిన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

మట్టి విగ్రహాలపై అవగాహన ర్యాలీ

భానుపురి, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్దానిక చంద్రన్నకుంటలో గల ఇండస్ స్కూల్ అద్యాపకులు, విద్యార్దులు గురువారం మట్టి విగ్రహల గురించి ప్రజలలో అవగాహన కోసం ర్యాలి నిర్వహించారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహల వలన పర్యవరణంతో పాటు నీటి వనరులను కలుషితమైతాయని అందుకే మట్టి గణేష్ విగ్రహాలను పెట్టాలని ప్రజలలో మార్పురావలని ర్యాలి నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ ఆకుల లవకుశ, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సిహెచ్. కృష్ణ విద్యార్దిని, విద్యార్దులు, అద్యాపకులు తదితరులు పాల్గోన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ముఖ్యనేతలతో టిటిడిపి అధ్యక్షుడి భేటీ



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ముఖ్య నేతలతో తెలుగు దేశం పార్టీ (టిడిపి) తెలంగాణ శాఖ అధ్యక్షుడు ఎల్. రమణ భేటీ అయ్యారు. ఈ కార్యక్రమానికి మోత్కు పల్లి నర్సింలు, రావుల చంద్రశేఖర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి తదితర నేతలంతా హాజర య్యారు. ఈ భేటీలో ప్రధానంగా ప్రభుత్వం చేపట్టనున్న భూసర్వే, విధి విధానాల లోపాలపై చర్చ జరిగింది.

మహిళల రక్షణకై షీటీంలు ఏర్పాటు : ఎఎస్ఐ


సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్, మహిళల రక్షణకై షీటీంలను రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిందని షీటీం ఎయస్ఐ మోహన్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో స్దానిక స్పందన డిగ్రి కళాశాలలో యన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లడుతూ అత్య వసర సమయంలో 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లకు ఎవరైనా పాల్పడినట్లు సమాచారం అందిసే వారిని వెంటనే అదుపులోకి తీసుకోవడం జరుగుతుందాన్నారు. యువోవ పడకుండా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాదించాలన్నారు. యువోవ పడకుండా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాదించాలన్నారు. కేసులైతే భవిష్యత్‌లో ఉద్యోగ అరహతలు కోల్పోతరని అన్నారు. అంతకుముందు పోలీస్ కళాజాత బృందంచే పాటలరూపంలో విద్యార్దులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాల్తు సైదరావు, డైరెక్టర్లు పి.అచ్యుతరామశర్మ, టి. వేణు, మల్లికార్జున్, యన్ఎస్ఎస్ పిఓలు సలిమ్, సతీష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్దిని,విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

ఫలించిన 40 ఏళ్ల పి.ఎం.పి, ఆర్.ఎం.పి ప్రాథమిక వైద్యుల కృషి



నరసాపురం, మేజర్‌న్యూస్ : గ్రామీణ వైద్యులకు చట్టబద్దత కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చనున్నామన్న ప్రకటనకు నరసాపురం పియంపి, ఆర్.ఎమ్.పి ప్రాథమిక వైద్య సంఘం మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భముగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కామినేని నాని, ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, పారా మెడికల్ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ సి.ఎల్ వెంకట్రావు లకు సంఘం అభినందనలు తెలిపింది. సంఘ అధ్యక్షులు కనకం వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ మారు మూల ప్రాంతాలల్లో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి వారి పురోగతికి చట్టబద్దత కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై రాష్ట్రంలోని 65 వేలకు పైగా ఉన్న ఆర్.యం.పి పి.యం.పి లు , వారి కుటుంభ సభ్యులు తెలుగుదేశ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటారన్నారు. సంఘ రాష్ట్ర పియంపి అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. నాగభూ షణం, వి.బి.టి రాజు, జిల్లా అధ్యక్ష కార్య దర్శులు వి.మురళీకృష్ణ , కోటేశ్వరావు, కుమారస్వామి, వైద్య పత్రిక సబ్‌ఎడిటర్ జయ చంద్రల కృషి ఎనలేని దని ప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి జి. సుగుణ రావు, ఎస్. బాబూరావు, మైలా సుబ్బారావు, అర్జునరావు, ఎస్. సువర్ణరాజు, పి.సతీష్ తదితరులు అభినందన సభలో పాల్గోన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ ఎటి మైదీన్ అరెస్టు



కడప, మేజర్‌న్యూస్ : పేరు మోసిన అంతర్జాతీయ ఎర్ర చందనం స్మగ్లర్ ఎటి మైదీన్‌ను కడప జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల కొత్తగా వచ్చిన ఎస్పి బాబూజీ ఎర్రచందనం స్మగ్లర్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. చెన్నైకి చెందిన మైదీన్ అనే స్మగ్లర్‌కు అంతర్జాతీయ స్థాయి లో అన్ని దేశాల స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. నెల రోజులుగా కడప పోలీసులు చెన్నైలో మకాం వేసి పట్టుకున్నారు. మైదీన్‌కు చెందిన రెండు బిఎండబ్ల్యూ, రెండు నిస్సాన్ కార్లు, ఒక టాటా వాహనం సహా 68 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మైదీన్‌కు చెన్నైలో ఇంద్ర భవనాలు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చాయి. అతనికి సొంత హెలీకాప్టర్ కూడా ఉన్నట్లు తెలియవచ్చింది. వందల కోట్ల రూపాయల ఆస్తులు బయట పడినట్లు సమా చారం. నాలుగు రోజుల క్రితమే మైదీన్‌ను అరెస్టు చేసినా మూడు రోజులు విచారణ జరిపిన అనంతరం గురువారం అరెస్టు చేసినట్లు పోలీసులు చూపించారు. గంగిరెడ్డితో అతనికి మంచి సంబంధాలు ఉన్నట్లు తెలియవచ్చింది. మైదీన్‌ను కోర్టులో హాజరు పరచిన తరువాత మళ్లీ కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది.

'ఎపి సినీ ఎగ్జిబిటర్స్ ఫెడరేషన్' ఏర్పాటుకు రంగం సిద్ధం

విజయవాడ, సూర్య బ్యూరో : ఇటీవల వాణిజ్య, వ్యాపార రంగాలను ఆందోళనకు గురిచేస్తున్న జీఎస్‌టి సినీ పరిశ్రమను కుంగదీసింది. ఇందుకు నిదర్శనం ఇటీవల తమిళనాడు రాష్ట్రం లో థియేటర్లను వరుసగా మూడు రోజులపాటు బంద్ చేయ టమే. నవ్యాంధ్రప్రదేశ్ విభజన జరిగినా తెలుగు సినీ పరిశ్రమ ఇప్పటివరకు ఒకటిగానే కొనసాగుతూ రెండు తెలుగు రాష్ట్రా లోనూ ఒకటిగా వుంటూ తెలుగు వారిని అలరిస్తుంది. ఇండస్ట్రీ ఒకటి గా కొసాగుతున్నా, కొన్ని ప్రత్యేక కారణాలనుసరించి అందులోని ఒక విభాగమైన ఎగ్జిబిషన్ (ఎగ్జిబిటర్స్) ప్రత్యేక అసోసియేషన్లుగా ఏర్పడక తప్పడం లేదని సినీ వర్గాలు పేర్కొంటున్నారు. తామందరు తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ లేమని, తాము విడివడినా తమ మధ్య అదే ఐక్యత కొనసాగు తుందంటున్నారు. ఏదిఏమైనా కూడా ఎటువంటి గడ్డు పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌కు రాకూడదని ముందుగానే ఏపీలోని థియేటర్ యాజమాన్యం ఫెడరేషన్‌గా ఏర్పాటయ్యేందుకు నిర్ణయం తీసుకుని ఈ మధ్య నగరంలో 13 జిల్లాలోని 1100 మంది థియేటర్ యజమానులు సమావేశమయ్యారు.

త్వరలో 'ఆంధ్రపదేశ్ సినీ ఎగ్జిబిటర్స్ ఫెడరేషన్' ఏర్పాటుకానున్నదని తెలిపారు. అలాగే త్వరలో కమిటీ సభ్యుల వివరాలు వెల్లడి చేనున్నామని తెలిపారు. థియేటర్ యజ మానులు ఎదుర్కొం టున్న అనేక సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ వేదిక కానున్నదని తెలిపారు. గత కొన్నేళ్ళుగా విజయవాడలో తమ అసోసియేషన్ థియేటర్ యజమానుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం వున్న థియే టర్ నిర్వహణే కష్టంగా వున్న ఈ సమయంలో 'జిఎస్‌టి' థియేటర్ యజమానులకు భారమే అవుతుందన్నారు. ఇందుకు ముఖ్యంగా ప్రస్తుతం వున్న 'ఎం.సి' (మెయింటెనెన్స్ ఛార్జీలు) పెరగా లని, అలాగే టిక్కెట్ ధరలు పెరగాలని... ఇలా పలు సమస్యలను థియేటర్ యజమానులు సమైక్యంగా ప్రభుత్వం నుంచి సాధించుకోవాల్సివుందని గుర్తు చేశారు.



ఇంద్రకీలాద్రి అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు

- నత్తనడక సాగుతున్న హైపవర్ లిఫ్ట్‌లు
- ఘాట్ రోడ్డు అభివృద్ధి, మల్లేశ్వరాలయం పునఃనిర్మాణం
- పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు
- రూ.1.50 కోట్ల వ్యయంతో హైపవర్ లిఫ్ట్‌లు
- దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం


విజయవాడ, సూర్య బ్యూరో : కనకదుర్గమ్మ వేంచేసి వున్న ఇంద్రకీలాద్రిపై మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపడుతున్న పనులను అధికారులు వేగవంతం చేశారు. దసరా ఉత్సవాల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో అభివద్ధి పనులు వూపం దు కున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు నత్తనడక సాగుతున్న హైపవర్ లిఫ్టులు, ఘాట్ రోడ్డు అభివృద్ధితోపాటు మల్లేశ్వరాలయం వునఃనిర్మాణం పను లు కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

రూ. 1.50 కోట్ల వ్యయంతో హైపవర్ లిఫ్టులు...

మల్లికార్జున మహా మండపం పక్కన నాలుగు హైపవర్ లిఫ్టులు రూ. 1.50 కోట్ల వ్యయంతో దేవస్థానం అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ పనులు కూడా శరవేగంతో సాగుతున్నాయి. దసరా ఉత్సవాల నాటికి లిఫ్టుల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు ఉన్నారు. థాయిలాండ్ నుంచి నాలుగు హైపవర్ లిఫ్టులు నాలుగు కంటైనర్లలో తెప్పించారు. వాటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ఇప్పటికే ఏడు అంతస్తుల వరకు నిర్మాణం పూర్తి చేశారు. వాటిని ఏర్పాటు చేస్ట్రి యల్ రన్ పూర్తి చేస్తే కాని దసరా ఉత్సవాల నాటికి అందు బాటులోకి రావు. లిఫ్టులను వద్దులు, వికలాంగులు, వీఐపీలకు వినియోగించా లని అధికారులు భావిస్తున్నారు. ఘాట్ రోడ్డు మార్గం నుంచి భక్తులు క్యూలైన్లో అమ్మవారి దర్శనం చేసుకొని మల్లికార్జున మహా మండప మార్గంలో కిందకు వస్తే ఎటువంటి తొక్కిసలాటకు తావు లేకుండా ఉంటుందని అధికారుల భావిస్తు న్నారు. ఆ విధంగా చేస్తే దర్శనం చేసుకొని వచ్చిన వారు, లిఫ్టులు వినియో గించే వారు వేర్వేరుగా వెళ్లేలా ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. సమన్వయ కమిటీ సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

దసరా ఉత్సవాల నాటికి నాలుగు హైపవర్ లిఫ్టులు అందుబాటులోకి తీసుకు వస్తాం. ప్రస్తుతం ఉన్న రెండు లిఫ్టులతో పాటు అదనంగా మరో నాలుగు లిఫ్టు లు వస్తే భక్తులకు అధిక శ్రమ లేకుండా అమ్మవారి దర్శనం చేసుకునేం దుకు వీలవుతుంది. మల్లేశ్వరాలయ అభివద్ధి పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. రాతి మండప నిర్మాణం, మల్లేశ్వరా లయ



గోపురానికి మరమ్మతులు చేయడానికి కొంత సమయం పడుతుంది. దసరా ఉత్సవాలకు ఆటంకం లేకుండా అభివద్ధి పనులు చేపడుతున్నామన్నారు అధికా రులు. ఏది ఏమైనా అమ్మవారి ఇంద్రకీలాద్రి నూతన శోభను సంతరించు కుంటుందనడంలో సందేహం లేదని భక్తులు భావిస్తున్నారు.

మాజీ సైనికుల పిల్లలకు ప్రధాన మంత్రి స్కాలర్ షిప్ పథకం ధరఖాస్తులు

విజయవాడ, సూర్య బ్యూరో : 201718 విద్యా సంవత్సరానికి ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకాన్ని కేంద్రీయ సైనికబోర్డు న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో వత్తి విద్యాకోర్సులు ప్రథమసంవత్సరం చదువుతున్న మాజీ సైనిక పిల్లలకు స్కాలర్‌షిప్ అందించేందుకు దరఖాస్తులు కోరడం జరుగుతోందని జిల్లా సైనిక సంక్షేమాధికారి వివి రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సైనికుల కుమారులు, కుమార్తెలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నవంబరు 15, 2017 లోగా దరఖాస్తులు చేయాల్సి వుంటుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు కోసం సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కెఎస్‌బి.జీవోవి.ఇన్ ద్వారా చివరి తేది వరకు వేచి వుండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఇంజనీరింగ్, మెడిసన్, బిఇడి, బిబిఎ, బిసిఎ, ఎమ్‌బిఎ, బిఫార్మా, ఎమ్‌సిఎ మొదలగు వత్తి విద్యా కోర్సులు చదివే మాజీ సైనికుల పిల్ల లు అర్హులు. విద్యార్ధులకు నెలకు రు. 2 వేలు, విద్యార్థినిలకు నెలకు రు. 2,500 చొపన స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయడం జరుగుతుంది. ఇంటర్ మీడియట్ లేదా డిగ్రీ కోర్సులలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునుటకు అర్హులుగా పరిగణించబడుతుంది. మరిన్ని వివరాల కోసం వెబ్‌సైటు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కెఎస్‌బి.జీవోవి.ఇన్ నుంచి గాని, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సులో గల జిల్లా సైనిక సంక్షేమ అధికారి, విజయవాడ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించ వచ్చు నన్నారు. వివరములకు 08662473330కు ఫోనుచేసి తెలుసుకోవచ్చన్నారు.

సెప్టెంబరు 20 నుంచి దసరా సెలవులు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెప్టెంబరు 20వ తేదీ నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు దసరా సెలవులను విద్యాశాఖ ప్రకటించింది. దసరా సెలవుల అనంతరం సమ్మెటీవ్ (ఎస్‌ఎ-1) -1 పరీక్షలు నిర్వహించనున్నారు. సంక్రాంతి సెలవులు జనవరి 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రకటించింది. ఎఫ్‌ఎ-2 పరీక్షలు సెప్టెంబరు 19వ తేదీలోగా, ఎఫ్‌ఎ-3 పరీక్షలు నవంబరు 20వ తేదీలోగా, ఎఫ్‌ఎ-4 పరీక్షలు 31 జనవరి 2018లోగా నిర్వహించాలని ఆదేశించింది. ఎస్‌ఎ-2 పరీక్షలు మార్చి 7వ తేదీ (2018) నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలు 2018 ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జూలై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, జనవరి ఫిబ్రవరి (2018) నెలల్లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. వేసవి సెలవులు 2018 ఏప్రిల్ 12 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఉంటాయి. గతంలో జూన్ 12వ తేదీన పాఠశా లలు వున:ప్రారంభం అయ్యేవి. అయితే జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని వురస్కరించుకుని జూన్ 1వ తేదీనే పాఠశాలలు తెరుస్తారు. ప్రతి ఏడాది మార్చి 23వ తేదీలోగా సిలబస్ పూర్తి చేయాలి. ఈ సారి జూన్ 1వ తేదీనే పాఠశాలలు వున:ప్రారంభం కానున్నాయి.

సిపిఎస్ విధానం రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం

జె.ఎ.సి. ఛైర్మన్ అశోక్‌బాబు పిలుపు

విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రీబ్యూటరీ పెన్షన్ (సిపియస్) విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని, సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో సిపియస్ ఉద్యోగులు నిర్వహిస్తున్న మిలియన్ మార్చ్, బహిరంగ సభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జె.ఎ.సీ ఛైర్మన్ ఆశోక్‌బాబు పిలుపు నిచ్చారు. సిపియస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలియన్ మార్చ్, బహిరంగ సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గురువారం విజయ వాడ లోని ఎ.పి.ఎన్.జి.వో రె నందు పి.ఆశోక్‌బాబు సంఘ నేతలతో కలసి ఆవిష్కరించారు.

అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు 2004 వ సంవత్సరం నుంచి ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు కాంట్రీ బ్యూటరీ పెన్షన్



విధానాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విధానం వలన ఉద్యోగులు వారి కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఎన్.జి.వో ఆసోసి యేషన్ ప్రభుత్వాల దష్టికి తీసుకువచ్చినప్పటికి పెడచెవిన పెట్టి సిపియస్ విధానాన్ని బలవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు సిపియస్ విధానం వల్ల కలుగుతున్న నష్టాన్ని ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చిన మీదట ఆయన స్పందించి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు ఫ్యామిలీ పెన్షన్, గ్రాడ్యూటీ మంజూరు చేయడం కొంత మేరకు ఊరట కలిగించినప్పటికి కేంద్ర ప్రభుత్వం సిపియస్ విధానాన్ని పూర్తిస్థాయిలో రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఎ.పి.జె.ఎ.సీ డిప్యూటి సెక్రటరీ జనరల్ ఎన్.చంద్రశేఖరరెడ్డి, కష్ణాజిల్లా ఛైర్మన్ ఎ.విద్యాసాగర్, సిపియస్ ఉద్యోగుల సంఘం జిల్లా ఆధ్యక్షులు పి. సత్యానారా యణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం అహర్నిశలు కృషి

- చంద్రన్న హయాంలోనే నవ్యాంధ్ర ప్రగతి పథం
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగవద్దు
- అభివృద్ధికి ఓటు వేసి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి
- ఆర్యవైశ్యుల అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి
- పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటాం
- నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా విజయం ఖాయం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి శిద్ధా రాఘవరావు

కాకినాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. కాకినాడ నగర పాలక సంస్థకు జరుగుతున్న ఎన్నికల్లో తెదేపా, బిజేపి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శిదాద రాఘవరావు పిలుపు



నిచ్చారు. తెదేపా అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించేందుకు కాకినాడకు వచ్చిన మంత్రి విలేఖర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ప్రయణిస్తోం దన్నారు. వైకాపా ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వాటికి లొంగకుండా అభివృద్ధికి ఓటు వేయ్యా లిందిగా మంత్రి పిలుపునిచ్చారు.

ఇటీవల జరిగిన నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిల్లో ప్రజ లు తెదేపా పక్షాన నిలిచారని, తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలవనున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతుంటూ జగన్ అధికారమే పరమావధిగా కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడు తునా రని విమర్శించారు. అనంతరం స్థానిక తెదేపా నాయకులతో కలిసి 30వ వార్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించి, తెదేపా అభ్యర్థి బాదం బాల కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించు వల్సిందిగా అభ్యర్ధించారు. ఆర్య వైశ్యలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమిత మైన ప్రేమన్నారు.

నంద్యాలలో ఆర్యవైశ్యలంతా తెదేపాకు మద్దతి చ్చారన్నారు. ఆర్యవైశ్యుల్లో పేద వారు ఎంతో మంది ఉన్నారని వారి ని అన్నీ రకాలుగా ఆదుకునే బాధ్యతను తాను తీసుకుం టానని ఇటీవల ముఖ్య మంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి విధి విధినాలను ఖరారు చేయవల్సిందని తెలియజేశారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేది తెదేపానని జగన్ కాదని స్పష్టం చేశారు. నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఆర్యవైశ్యులంతా తెదేపా, బీజేపి అభ్యర్థులకు ఓటెయ్యాలని మంత్రి అభ్యర్ధిం చారు. 12 సంవత్సరాల తర్వాత వస్తున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి పక్షాన నిలబడి తెదేపాకు ఓటెయ్యాలని మంత్రి పిలుపు నిచ్చారు. 30వ వార్డులో సాయంత్రం వర్షంలోనే పాద యాత్ర నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్ధించారు. ఈ పాద యాత్రలో మంత్రి శిద్ధా రాఘవరావుతో పాటు ఎంపీ రామ్మోహన్ నాయుడు, అభ్యర్థి బాదం బాల కృష్ణ పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు



నరసాపురం, మేజర్ న్యూస్ : కాకినాడ నగరం లో జరగుతున్న మునిసి పల్ కార్పోరేషన్ ఎన్నిక లలో భాగంగా 22,23 డివిజన్ లలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి వన మాడి శివప్రసాద్, గుత్తు ల జగదాంబల గెలుపును కోరుతూ ఆయా ప్రాంతాల ప్రజలను ఓట్లను అభ్యర్ధించి గెలిపించాలని అభ్యర్ధించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి , చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమాల్ని వివరించారు. రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. ప్రచారంలో నర సాపురం మున్సిపల్ వైస్-చైర్మన్ పొన్నాల నాగబాబు, ఎమ్‌పిపి వాతాడి కనకరాజు తదితర నాయకులు పాల్గోన్నారు.

ధర పెరిగిన శ్రీవారి లడ్డూ కవర్



విజయవాడ, సూర్య బ్యూరో : తిరుమల శ్రీవారి లడ్డూ కవరు ధర పెరిగింది. ప్లాస్టిక్ కవర్లపై జీఎస్టీ పడడంతో కవరుపై రూపాయి పెంచి రూ. 2 నుంచి రూ. 3కు విక్రయించాలని టీటీడీ నిర్ణయించింది. పెరిగిన ధరను బుధవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని తితిదే అధికారులు పేర్కొన్నారు.

ముగ్గురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్ట్

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ముగ్గురు అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు 1.60 లక్షల విలువ గల సొత్తు ఒక ద్విచక్ర వాహనం, 26 గ్రాముల బంగారం, 16,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తిరుమల అడిషనల్ ఎస్‌పి మురళీకృష్ణ తెలిపారు. వివిధ నేరాలకు పాల్పడిన ముగ్గురు అంతరాష్ట్ర దొంగలను తిరుమలలో అరెస్టు చేసి విచారించగా పలు చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు తెలిపినట్లు ఎస్‌పి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన శ్రీహరిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే నెల్లూరు జిల్లా, కనపర్తిపాడుకు చెందిన ముక్కు శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేసి, చోరీ సొత్తు 26 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కర్నూలు జిల్లా కల్లూరుకు చెందిన శివను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 16000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు మురళీకృష్ణ చెప్పారు. వీరిని గురువారం తిరుమల టూటౌన్ సిఐ వెంకటరవి అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చారన్నారు. ఈ అరెస్టులో సిసిఎస్ సిఐ తులసీరాం, వన్‌టౌన్ సిఐ రామక్రిష్ణ, ఎస్‌ఐలు వినోద్, బాల అంకయ్య, ధర్మారెడ్డిలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు దెబ్బతిన్న అతిథిభవనం (24టిఎంఎల్2,3)

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమలలో గురువారం వేకువజామున నుంచి భారీ వర్షం కురిసింది. అందులో భాగంగా పద్మావతి అతిథి గృహాలు వద్ద ఉన్న రాజేంద్రప్రసాదం గెస్ట్ హౌస్ వద్ద పిడుగు పడటంతో అతిథి భవనం దెబ్బతింది. అధికారులు వెంటనే అతిథి భవనం వద్దకు వెళ్లి మరమ్మతులు చేపట్టారు. తిరుమలలో వర్షం కారణంగా భక్తులు ఇబ్బందులు పడ్డారు.

తిరుమలలో వైభవంగా శ్రీవరాహస్వామి జయంతి (24టిఎంఎల్4)

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ఆదివరాహ క్షేత్రమైన తిరుమలలోని శ్రీ భూ వరాహస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం రాహస్వామి జయంతి ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశవూజ, వుణ్యాహవచనం చేశారు. ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, వివిధ రకాల పండ్లతో తయారు చేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో ఆగమ శాం ప్రకారం ప్రతి సంవత్సరం



శ్రీ వరాహస్వామి జయంతిని టిటిడి ఘనంగా నిర్వహిస్తోంది. స్థల మహత్యం ప్రకారం తిరుమలలో తొలివూజ, తొలి నివేదన శ్రీ వరాహస్వామి వారికే చేస్తారు. భక్తులు ముందుగా శ్రీ భూవరాహస్వామి వారిని ఆ తరువాత శ్రీవారిని దర్శించుకోవడం ఆచారం. శ్రీమహావిష్ణువు లోకకల్యాణం కోసం శ్రీ వరాహస్వామి వారి అవతారమెత్తి హిరణ్యాక్షుని సంహరించి భూదేవిని రక్షించినట్లు వురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో తిరుమల జెఇఓ శ్రీనివాసరాజు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.


భూగర్బ డ్రెయినేజీకి గీన్ సిగ్నల్



విజయవాడ, సూర్య బ్యూరో : గ్రామాల్లో మెరుగైన మౌలికసదు పాయాల కల్పనలో భాగంగా ప్రతిపా దించిన భూగర్బ డ్రెయినేజీ వ్యవస్థ అమలుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కర్నూలు మినహా అన్ని జిల్లాల్లోనూ అమలుచేసేందుకు అనుమ తిచ్చింది. మొత్తం 144 గ్రామీణ నియో జక వర్గాల్లో నిర్మాణానికి రూ. 553.09 కోట్ల వ్యయం అవుతుందని పంచా యతీరాజ్‌శాఖ చేసిన ప్రతిపాదనకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. మొత్తం 2196 కి.మీ. దూరం భూగర్బ డ్రెయినేజీ వ్యవస్థను నిర్మిస్తారు. ఒక్కో కిలోమీటరు నిర్మాణానికి సగటున రూ. 23.98 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ విధం గా భూగర్బ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల చాలా వరకు గ్రామా లలో మౌలిక సదుపాయాలు కొంత వరకు మెరుగు అవుతాయి.

తిరుమలలో వైభవంగా శ్రీవరాహస్వామి జయంతి

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ఆదివరాహ క్షేత్రమైన తిరుమలలోని శ్రీ భూ వరాహస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం రాహస్వామి జయంతి ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశవూజ, వుణ్యాహవచనం చేశారు. ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, వివిధ రకాల పండ్లతో తయారు చేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో ఆగమ శాం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీ వరాహస్వామి జయంతిని టిటిడి ఘనంగా నిర్వహిస్తోంది. స్థల మహత్యం ప్రకారం తిరుమలలో తొలివూజ, తొలి నివేదన శ్రీ వరాహస్వామి వారికే చేస్తారు. భక్తులు ముందుగా శ్రీ



భూవరాహస్వామి వారిని ఆ తరువాత శ్రీవారిని దర్శించుకోవడం ఆచారం. శ్రీమహావిష్ణువు లోకకల్యాణం కోసం శ్రీ వరాహస్వామి వారి అవతారమెత్తి హిరణ్యాక్షుని సంహరించి భూదేవిని రక్షించినట్లు వురాణాల ద్వారా తెలు స్తోంది. ఈ కార్యక్రమంలో తిరు మల జెఇఓ శ్రీనివాసరాజు, టిటిడి అధికా రులు పాల్గొన్నారు.

కాళీపట్నం జమీందారీ భూములకు శాశ్వత పరిష్కారం


ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు

నరసాపురం, మేజర్‌న్యూస్ : 70 సంవత్సారాలుగా పరిష్కారం కానీ కాళీ పట్నం జమిందారీ భూ సబంధ దీర్ఘకాలిక సమసపై స్థానిక రైతులతో ప్రభుత్వ సలహాదారుడు పరకాల ప్రభాకర్, నరసాపురం



ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు వెలగపూడి సచివాలయంలో కాళీపట్నం భూ రైతులతో చర్చలు జరిపారు. సమస్య శాశ్వత పరిష్కారానికి కలసికట్టుగా కృషి చేయాలని ఈ సమస్యతో అనేక దశాబ్దాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమస్య తొందర్లోనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం రాజీలేని విధంగా కృషి చేస్తుందని పరకాల, బండారులు తెలిపారు. జమిందారు భూ సమస్య పరిష్కారానికి ఒక కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వ సలహాదారు పరకాల, ఎమ్మెల్యే బండారులు తీర్మానిం చగా కమిటీ నియామకానికి రైతులు అంగీకారం తెలి పారు. కమిటీ తుది నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటా మని రైతులు తెలిపారు. కాళీపట్నం నుండి వంద మందికి పైగా రైతులు ఈ చర్చలో పాల్గోన్నారు. ఈ కార్యక్ర మం లో నాయకులు బండారు పటేల్ రాజా నాయుడు, జక్కం శెట్టి వెంకటేశ్వరావు, మేడిది బాబ్జి, కవురు ఆదినారా యణ, సరిపల్లి సుబ్బరాజు, డాక్టర్ కొ ప్పినీడి వెంకటే శ్వరావు, సత్తినేని మెహనరావు, తోటకూర శివాజీరాజు , గట్టెం శ్రీను, ఇందుకూరి శ్రీనివాస రాజు, నడుంపల్లి రామకృష్ణం రాజు, కదలి నాగేశ్వరావులు పాల్గోన్నారు.

వేలాంగిణి ప్రత్యేక రైళ్లలో బెర్తుల ఖాళీలు సద్వినియోగం చేసుకోవాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రముఖ వుణ్య క్షేత్రమైన వెళాంగిణి వెళ్లే భక్తుల సౌక ర్యార్థం రైల్వే శాఖ ఏర్పాటు చేసి ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని విజయ వాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలి పారు. రైలు నెంబరు 07061 కాకినాడ పోర్ట్ నుంచి వెళాంగిణి వెళ్లే రైల్లో థర్డ్ ఏసీలో 41 బెర్తులు, స్లీపర్‌లో 127 (సెప్టెంబరు 5వ తేదీ). రైలు నెంబరు 07413 వెళాం గిణి విజయవాడ ప్రత్యేక రైల్లో థర్డ్ ఏసీలో 75 బెర్తులు, స్లీపర్‌లో 689 బెర్తులు (సెప్టెంబరు 6). రైలు నెంబరు 07412 విజయవాడ వెళాంగిణి ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీలో 98 బెర్తులు, స్లీపర్‌లో 779 బెర్తులు (సెప్టెంబరు 8వ తేదీ).రైలు నెంబరు 07062 వెళాంగిణి కాకినాడ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీలో 39 బెర్తులు, స్లీపర్‌లో 162 బెర్తులు (సెప్టెంబరు 9). ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

జై జై గణేషా!

స్వాగతం వినాయకా.. సుస్వాగతం గణనాయకా.. ఏకదంతా.. మోదక ప్రియా.. లంబోదరా.. గజాననా... అంటూ ఆ విఘ్నేశ్వరుడిని భక్తితో పూజించడానికి సర్వం సిద్ధమైంది. ఊరూ వాడూ వినాయక మంటపాలు వెలుస్తున్నాయి. నగరాలు, పట్టణాల నుంచి గణేష్ మట్టి విగ్రహాలు పల్లెలకు కదలి పోతున్నాయి. ఎక్కడ చూసినా వినాయక చవితి సందడే సందడి. ఎందుకంటే వినాయక చవితి భారతీయ పండుగలలో ఒకటి. పార్వతీపరమేశ్వరుల పుత్రుడైన వినాయకుడి పుట్టిన రోజు. పురాణ గాథలలో శివుడు వినాయకుడిని అందరు దేవతలలోకి మిన్నగా ప్రకటించిన రోజు. పండుగ బాద్రపద మాసంలో శుక్ల చతుర్థి రోజు ప్రారంభమై చతుర్దశి రోజు ముగుస్తుంది. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, గోవా రాష్ట్రాలలో ప్రముఖంగా ఈ పండుగ ఆచరిస్తారు. నేపాల్, అమెరికా, కెనడా, మారిషస్, సింగపూర్, థాయిలాండ్, కంబోడియా, బర్మా, ఫిజీ దేశాల్లో హిందువులు పండుగ ఘనంగా జరుపుకుంటారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గణపతి పప్పా మోరియా అంటూ..స్వామిని ఓ సారి స్మరించుకుందాం!!



విఘ్నేశ్వరుని కథ

పూర్వము గజ రూపము కల రాక్షసుడొకడు పరమ శివుని కొరకు ఘోరమైన తపస్సు చేసాడట. అతని తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడట. దాంతో ఆ రాక్షసుడు, స్వామీ! నీవు ఎల్లప్పుడూ నా ఉదరము నందే నివసించాలి' అని కోరాడట. శివుడు అతని కోరికను మన్నించి, గజాసురుని కడుపులో ప్రవేశించి నివసించ సాగాడు. కొద్ది రోజులకు పార్వతీ దేవికి ఈ విషయం తెలిసి చాలా విచారించి, మహా విష్ణువును ప్రార్థించి, గజాసురుని బారి నుంచి కాపాడమని వేడుకుంటుందట. శ్రీహరి గంగిరెద్దు మేళమే సరైన ఉపాయాంగా తలచి, నందీశ్వరుని గంగిరెద్దుగా, బ్రహ్మాది దేవతలను వివిధ వాయిద్య కారులుగా మార్చి, గజాసురుని పురానికి వెల్లి సన్నాయి వాయిస్తూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు, 'మీకేం కావాలో కోరుకోమన్నాజచ. దీంతో విష్ణుమూర్తి నందీశ్వరుడు శివుని వెతుక్కుంటూ వచ్చాడు. కాబట్టి నీ దగ్గర ఉన్న శివుడిని ఇచ్చెయ్యిమని విష్టుమూర్తి కోరాడట.

వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే అని గ్రహించిన గజాసురుడు, తనకిక మరణం తప్పదని భావించి, నా శిరస్సును లోకమంతా ఆరాధించ విధంగా అనుగ్రహించమని, తన చర్మాన్నీ వస్త్రంగా ధరించమని వేడుకున్నాడట. శివుడు అభయమిచ్చిన తరువాత, విష్ణుమూర్తి నందికి సైగ చేయగా, నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటకు వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడట.

వినాయక జననము

కైలాసములో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదముగావించి లోపలికి వెళ్లాడు.

అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల 'గజాననుడు'గా పేరు పొందాడు. అతని వాహనము అనిందృుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనము నెమలి. అతను మహా బలశాలి.

విఘ్నేశాధి పత్యము

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి 'మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని' కోరారు.

ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, 'మీలో ఎవరైతే ముల్లోకముల లోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో వాళ్లే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో 'తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా ? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఎదైనా తరుణోపాయం చెప్ప'మని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు. కుమారా! నారాయణ మంత్రం ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. అది విన్న గజాననుడు షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో అని సందేహించకుండా, ఆమంత్రాన్ని భక్తి శ్రద్ధలతో జపిస్తూ.. మూడు మార్లు తల్లి దండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసములోనే ఉండి పోయాడు. అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యము ఇవ్వండీ అన్నాడట. ఆ విధంగా బాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకములైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకము, వడ పప్పు సమర్పించారట. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరు కున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా ? పొట్ట వంగితేనా ? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వచ్చేసాయి. పార్వతీ దేవి దుఃఖిస్తూ... 'ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్లు, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారని శపించిందట.

ఋషి పత్నులు నీలాప నిందలు పొందుట

> సత్రాజిత్తు శ్రీకృష్ణుడి దగ్గరకి వచ్చాడు. అతని దగ్గర శమంతక మణి ఉంది. అది సూర్యవరము వల్ల పొందాడు. శ్రీ కృష్ణుడది చూసి ముచ్చటపడి తనకిమ్మని అడిగాడు. 'అది రోజుకు ఎనిమిది బారువులు బంగారము నిస్తుంది. అలాంటిది ఏ మూర్ఖుడు కూడా వదులుకోడు ' అన్నాడు సత్రాజిత్తు. దాంతో శ్రీకృష్ణుడు ఊరుకున్నాడు. ఇదిలా ఉండగా ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠంలో ధరించి వేటాడడానికి అడవికి వెళ్లాడు. అక్కడ ఒక సింహం ఆ మణిని చూసి మాంసమనుకుని అతనిని చంపి మణిని తీసుకుని పోతూండగా జాంబవంతుడనే ఒక భల్లూకము సింహమును చంపి మణిని తన గుహకు తీసుకుని పోయి తన కూతురికి ఆట వస్తువుగా యిచ్చాడు. ఇదంతా తెలియని సత్రాజిత్తు 'ఇంకేముంది మణి నివ్వలేదని కోపంతో శ్రీకృష్ణుడే నా తమ్ముడ్ని చంపి మణి తీసుకున్నాడని ' చాటింపు వేసాడు. శ్రీ కృష్ణుడు 'తను భయపడినట్టుగా నీలాపనిందలు రానేవచ్చాయి.

ఆ సమయంలోనే సప్త ఋషులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్నికి ప్రదిక్షణాలు చేస్తున్నారు. అగ్ని దేవుడు ఆ ఋషి పత్నులను చూసి మోహించాడు. కాని ఋషుల శాపాలకు భయ పడ్డాడు. అతని కోరిక గ్రహించిన అగ్ని దేవుని భార్య, ఒక్క అరుంధతీ రూపము తప్ప మిగతా అందరి రూపమూ ధరించి అతనికి ప్రియం చేసింది. ఋషులది చూసి తమ భార్యలేనని తలచి వాళ్లను వదిలి వేశాడట. దీనికి కారణము, వారు చంద్రుని చూడటమే! అయితే విషయం తెలియక దేవతలు, మునులు వెళ్లి శ్రీ మహా విష్ణువుకు విన్నవించుకోగా ఆయన సర్వజ్ఞుడు కాబట్టి, అసలు విషయం తెలుసు కుని ఋషులకు వివరించి, వాళ్ల కోపం పోగొట్టాడు. కైలాసమునకు వచ్చి విఘ్నేశ్వరుని పొట్టను పాముతో కుట్టించి అమరత్వాన్ని ప్రసాదించాడు. అప్పుడు దేవతలు మొదలగు వారంతా 'ఓ పార్వతీ! నీవిచ్చిన శాపం వల్ల లోకానికే ముప్పు. నీ శాపాన్ని ఉపసంహరించపకొమ్మని వేడుకున్నారట. అపుడు పార్వతి కూడా తన కుమారుని ముద్దాడి, 'ఏ రోజైతే చంద్రుడు నా కుమారుడిని చూసి నవ్వాడో ఆ రోజు చంద్రుని చూడ రాదు' అని శాపోపశమనమును కలుగ చేసింది. ఆ రోజు బాద్రపద శుద్ధ చతుర్థి. ఆ రోజు చంద్రుని చూడకుండా అందరూ జాగ్రత్తగా ఉన్నారు. ఇలా కొన్నాళ్లు జరిగింది.

> భాద్రపద శుక్ల చవితినాడు మధ్యాహ్నంవేళ వినాయక జననం జరిగింది. నరరూపంలోఉన్న వరపుత్రుడైన వినాయకుడిని లోకకల్యాణంకోసం పరమేశ్వరుడు గజముఖుడిగా మార్చాడు. పార్వతీదేవి నలుగుపిండి ముద్దతో చేసిన బాలుడిని త్రిశులంతో శిరస్సుని ఖండించి మరలా ఆ బాలుణ్ణి బతికించేందుకు గజముఖాన్ని అతికించి ప్రాణపతిష్ఠ చేశారు. కారణజన్ముడైన గజాననుడు గజాసురుణ్ణి సంహరించి లోకాలను కాపాడాడు. గజాసురుడితోపాటు లోకుల్ని విపరీతంగా బాధపెడుతున్న మరో సమస్య విఘ్నాలు. రకరకాల విఘ్నాలతో విసిగి వేసారిపోయిన ఏడేడు లోకాలూ విఘ్నాలకు ఓ మహనీయుడిని అధిపతిని చేయమని పరమేశ్వరుణ్ణి ప్రార్థించారు. కుమార స్వామికీ, విఘ్నేశ్వరుడికీ ఈ విషయ గట్టి పోటీ జరిగింది.

శమంతకోపాఖ్యానము

ద్వాపర యుగములో ద్వారకలోనున్న కృష్ణుడి దగ్గరకు నారదుడు వచ్చి ఆ కబురూ ఈ కబురూ చెప్పి చంద్రుని మీద శాపం విషయం కూడా చెప్పాడట. ఆ శాపం పొందిన వినాయక చవితి ఈ రోజే కాబట్టి నేను తొందరగా వెళ్ళాలి అనేసి స్వర్గానికి వెళ్లిపోయాడు. కృష్ణుడు కూడా ప్రజలందరికీ చంద్రుడ్ని చూడవద్దని చాటింపు వేసాడట. అతనికి పాలంటే ప్రీతి కదా! తనే స్వయంగా పాలుపితుకుదామని, అకాశం కేసి చూడకుండా ఆవు దగ్గర కెళ్ళి పాలు పితుకుతూంటే పాలలో చంద్రబింబం కనిపించింది. 'హతవిధీ! నేనేమీ నీలాప నిందలు పడాలో కదా!' అనుకున్నాడట.

కొన్నాళ్లకు సత్రాజిత్తు శ్రీకృష్ణుడి దగ్గరకి వచ్చాడు. అతని దగ్గర శమంతక మణి ఉంది. అది సూర్యవరము వల్ల పొందాడు. శ్రీ కృష్ణుడది చూసి ముచ్చటపడి తనకిమ్మని అడిగాడు. 'అది రోజుకు ఎనిమిది బారువులు బంగారము నిస్తుంది. అలాంటిది ఏ మూర్ఖుడు కూడా వదులుకోడు ' అన్నాడు సత్రాజిత్తు. దాంతో శ్రీకృష్ణుడు ఊరుకున్నాడు. ఇదిలా ఉండగా ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠంలో ధరించి వేటాడడానికి అడవికి వెళ్లాడు. అక్కడ ఒక సింహం ఆ మణిని చూసి మాంసమనుకుని అతనిని చంపి మణిని తీసుకుని పోతూండగా జాంబవంతుడనే ఒక భల్లూకము సింహమును చంపి మణిని తన గుహకు తీసుకుని పోయి తన కూతురికి ఆట వస్తువుగా యిచ్చాడు. ఇదంతా తెలియని సత్రాజిత్తు 'ఇంకేముంది మణి నివ్వలేదని కోపంతో శ్రీకృష్ణుడే నా తమ్ముడ్ని చంపి మణి తీసుకున్నాడని ' చాటింపు వేసాడు. శ్రీ కృష్ణుడు 'తను భయపడినట్టుగా నీలాపనిందలు రానేవచ్చాయి. దానినెలాగైనా రూపుమాపాలి ' అని సంకల్పం చేసి సపరివారంగా అడవిలోకి వెళ్ళి వెతకడం మొదలుపెట్టాడు. అక్కడ ప్రసేనుడి శవం, సింహం అడుగుజాడలు, గుహవైపుకి భల్లూకం అడుగు జాడలు కనిపించాయి. ఆ దారి వెంట పోయి గుహలోకి వెళ్ళి ఉయ్యాలకు కట్టి ఉన్న మణిని తీసుకుని వస్తూంటే ఎవరో వింత మనిషి వచ్చాడని జాంబవతి కేకలు వేసింది. అది విన్న జాంబవంతుడు కోపంగా శ్రీహరి మీదకి యుద్ధానికి దిగాడు. వాళ్ళిద్దరి మధ్య యిరువయ్యైనిమిది రోజులు రాత్రంబగళ్ళు హోరాహోరి యుద్ధం జరిగింది. రాను రాను జాంబవంతుడు క్షీణించడం మొదలుపెట్టాడు. అప్పుడతడు తనతో యుద్ధం చేస్తున్నది ఎవరో కాదు త్రేతాయుగంలో రావణాసురుని సంహరించిన శ్రీరామ చంద్రుడే అని గ్రహించాడు. వెంటనే చేతులు జోడించి 'దేవాదిదేవా! ఆర్తజనరక్ష!నిన్ను త్రేతాయుగంలో భక్తజన పాలకులైన శ్రీరామ చంద్రునిగా గుర్తించాను. ఆ జన్మలో నీవు నా మీద అభిమానంతో కోరిక కోరుకోమంటే నేను తెలివి తక్కువగా నీతో యుద్ధం చేయాలని కోరుకున్నాను. నీవు ముందు ముందు తీరుతుందన్నావు. అప్పటినుంచీ నీ నామస్మరణ చేస్తూ నీ కోసం ఎన్నో యుగాలుగా ఎదురు చూస్తున్నాను. నాయింటికి వచ్చి నా కోరిక నెరవేర్చావు. ధన్యుడిని స్వామీ! నాలో శక్తి క్షీణిస్తోంది. జీవితేచ్ఛ నశిస్తోంది. నా అపచారము మన్నించి నన్ను కాపాడు. నీవే తప్ప నితః పరంబెరుగను ' అని పరిపరి విధాల ప్రార్థించాడట. శ్రీకృష్ణుడు దయతో జాంబవంతుడి శరీరమంతా తన చేత్తో నిమిరి 'జంబవంతా! శమంతక మణిని అపహరించానన్న నింద వచ్చింది. దాన్ని రూపుమాపడానికి వచ్చాను. నువ్వు అ మణినిస్తే నేనువెళ్ళివస్తాను ' అన్నాడు. జాంబవంతుడు సంతోషంగా మణిని, తన కూతురు జాంబవతినీ కూడా కానుకగా ఇచ్చాడు. తనతో వచ్చిన తన బంధుమిత్ర సైన్యంతో, శమంతకమణితో, జాంబవతితో సత్రాజిత్తు దగ్గరకెళ్ళి అందరి సమక్షంలో జరిగింది వివరించాడు. సత్రాజిత్తు పశ్చాత్తాపం చెంది లేని పోని నిందలు వేసినందుకు క్షమాపణ కోరాడు. ఆ పాపపరిహారంగా తన కుమార్తె అయిన సత్యభామని భార్యగా స్వీకరించమని అ మణిని కూడా కానుకగా ఇచ్చాడు. శ్రీకృష్ణుడు సత్యభామని స్వీకరిం చి, మణిని మృదువుగా తిరస్కరించాడు. ఒక శుభముహూర్తమున శ్రీకృష్ణుడు సత్యభామనీ, జాంబవతినీ పెళ్ళి చేసుకున్నాడు. దానికి వచ్చిన దేవాది దేవతలు, ఋషులు శ్రీకృష్ణుడితో స్వామీ! మీరు సమర్థులు కనుక నీలాపనిందలు తొలగించుకున్నారు. మాబోటి అల్పుల మాటేమిటి? అన్నారు. శ్రీహరి వారియందు దయతలిచి 'బాద్రపద శుద్ధ చవితిరోజు ప్రమాదవశమున చంద్ర దర్శనము అయినా, ఆ రోజు ప్రొద్దున గణపతిని యధావిధిగా పూజించి శమంతకమణి కథను విని పూజాక్షతలు తలమీద వేసుకుంటే ఎటువంటి అపనిందలు పొందరు గాక 'అని ఆనతీయగా దేవతలు, మునులు సంతోషించారు. 'కాబట్టి అప్పటినుంచి ప్రతి సంవత్సరము బాద్రపద శుద్ధ చరుర్థి రోజు దేవతలు, మహర్షులు, మనుష్యులు, అందరూ తమ తమ శక్తి కొద్దీ గణపతిని పూజించి తమ తమ కోరికలను నెరవేర్చుకుంటూ సుఖంగా ఉన్నారట.



వినాయక నిమజ్జనం

బాద్రపద శుద్ధ చవితి తరువాత వినాయకుడికి నవరాత్రి పూజలు చెసిన తరువాత, మట్టి వినాయకులను ఆడంబరముగా తీసుకొని వెళ్ళి దగ్గరలో ఉన్న నదిలో కాని సముద్రములో కాని నిమజ్జనం చేస్తారు.

చవితినాడే విఘ్నేశ్వరుణ్ణి ఎందుకు పూజించాలి?

భాద్రపద శుక్ల చవితినాడు మధ్యాహ్నంవేళ వినాయక జననం జరిగింది. నరరూపంలోఉన్న వరపుత్రుడైన వినాయకుడిని లోకకల్యాణంకోసం పరమేశ్వరుడు గజముఖుడిగా మార్చాడు. పార్వతీదేవి నలుగుపిండి ముద్దతో చేసిన బాలుడిని త్రిశులంతో శిరస్సుని ఖండించి మరలా ఆ బాలుణ్ణి బతికించేందుకు గజముఖాన్ని అతికించి ప్రాణపతిష్ఠ చేశారు. కారణజన్ముడైన గజాననుడు గజాసురుణ్ణి సంహరించి లోకాలను కాపాడాడు. గజాసురుడితోపాటు లోకుల్ని విపరీతంగా బాధపెడుతున్న మరో సమస్య విఘ్నాలు. రకరకాల విఘ్నాలతో విసిగి వేసారిపోయిన ఏడేడు లోకాలూ విఘ్నాలకు ఓ మహనీయుడిని అధిపతిని చేయమని పరమేశ్వరుణ్ణి ప్రార్థించారు. కుమార స్వామికీ, విఘ్నేశ్వరుడికీ ఈ విషయ గట్టి పోటీ జరిగింది. బుద్ధి కుశలతతో విఘ్నేశ్వరుడు తన ఆధిపత్యాన్ని నిరూపించుకుని గణాధిపతి అయ్యాడు. విఘ్నాలు దరిచేరకపోవడమనే వరం భాద్రపద శుక్ల చవితినాడు వినాయకుడిని పూజించేవాళ్లకి దొరికే మొట్టమొదటి లాభం. భాద్రపద శుక్ల చవితినాడు వినాయకుడికి ఈశ్వరుడు గణాధిపత్యాన్ని ఇచ్చాడు కనుక ఈ రోజున స్వామిని సేవించుకుంటే సర్వ విఘ్నాలూ తొలగిపోతాయి.

సులభ ప్రసన్నుడు గణపతి

వినాయకుడిని పూజిస్తే సూక్ష్మగ్రాహ్యత, సూక్ష్మబుద్ధి అలవడతాయి. అమోఘమైన జ్ఞాపక శక్తి లభిస్తుంది. ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో, ఎలా మాట్లాడాలో బోధపడుతుంది. పత్రితో వినాయకుడికి పూజ చేస్తే సకల భోగభాగ్యాలనూ అనుగ్రహిస్తాడు. ముఖ్యంగా దూర్వారయుగ్మంతో స్వామిని పూజించుకుంటే అఖండ ధనరాశుల్ని ప్రసాదిస్తాడు. మిగతా ఏ దేవుళ్లను పూజించాలన్నా కాస్తో కూస్తో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. కానీ.. వినాయకుడిని పూజించడానికి దమ్మిడీ ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. కాస్త గరికపోచల్ని తీసుకెళ్లి మహానుభావా అని కాళ్లమీద పడి ఓ దణ్ణం పెట్టుకుంటే చాలు గణపతి కరిగిపోతాడు.







పెళ్ళిడుకొచ్చారు...



అందం.. అభినయం.. ఇవి రెండు ఉంటే చాలు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా మార్క్ పడినట్టే. ఒక్క సినిమా హిట్ అయితే చాలు.. హీరోయిన్‌గా తమ హవా ప్రారంభమైనట్టే. సినిమా పరిశ్రమలో అవకాశాలు ఒక పట్టాన రావనేది వాస్తవం. ఒకవేళ వెతుక్కుంటూ వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటే నాలుగు రాళ్ళు వెనకేసుకోవచ్చు. హీరోయిన్‌గా కెరీర్ స్టార్ట్ అయిన తరువాత ఎంత తక్కువ టైంలో ఎన్ని ఎక్కువ సినిమాలకు సైన్ చేస్తే అంత క్రేజ్ వచ్చినట్టే. అందుకు ప్రతి ఒక్కరూ అంది వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ కెరీర్ ప్లాన్ చేసేసుకుంటారు. సినిమాలు ఉన్నంత వరకు బిజీగా కనపడే హీరోయిన్‌లు కొంత గ్యాప్ వస్తే ఒక్కొక్కరు ఒక్కోలా ప్లాన్ చేసుకోవడం మామూలే. అలా చూసుకుంటే గతంలో వెండితెరపై హీరోయిన్‌లుగా అగ్ర హీరోలందరితో సినిమాలు చేసి పెళ్ళి వయసు వచ్చిందని ఏ సాఫ్ట్‌వేర్‌నో, బిజినెస్‌మేన్‌నో, పొలిటీసియన్‌నో పెళ్ళి చేసుకుని లైఫ్‌లో సెటిల్ అయిన వాళ్ళు చాలా మందే ఉన్నారు. కొన్నాళ్ళకు పెళ్ళయి ఒకళ్ళిద్దరు పిల్లల్ని కనిన తరువాత మళ్ళీ సినిమా రంగం మీద ఆసక్తి కలిగి రీ ఎంట్రీ ఇవ్వడం కూడా మామూలే. నిన్న మొన్నటి దాకా మన స్టార్ హీరోలందరి సరసన నటించి అగ్ర కథానాయికలుగా పేరు తెచ్చుకున్న వాళ్ళు కొత్త తరం ఇండస్ట్రీలోకి ప్రవేశం చేయడంతో హీరోయిన్‌లుగా అవకాశాలు తగ్గి లేడీ ఓరియంటెడ్ పాత్రలతో సరిపెట్టుకొనే వాళ్ళు కొంతమంది కాగా స్పెషల్ క్యారెక్టర్‌లుగా చేయడంతో కెరీర్ బావుందని వాటితో సరిపెట్టుకొనే వాళ్ళు ఇంకొందరు.. అయితే పెళ్ళి వయసు వచ్చినప్పటికీ అవకాశాలు వస్తున్నాయి కదా అని పెళ్ళిని వాయిదా వేసుకుంటూ తమ కెరీర్‌ను సాగిస్తున్న వారిలో అనుష్క, నయనతార, తమన్నా, శ్రియ, శ్రుతిహాసన్, త్రిషలు ముఖ్యులుగా చెప్పుకోవచ్చు. వీళ్ళందరూ ఒకప్పుడు మంచి వయసులో ఉన్నప్పుడు స్టార్స్‌గా అగ్ర హీరోల సరసన ఓ వెలుగు వెలిగి వారికి సమానంగా రెమ్యూనరేషన్ డిమాండ్ చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే పర్‌ఫార్మెన్స్ పరంగా స్టార్ హీరోలకు ఏ మాత్రం తగ్గకుండా చేసేవారు. కాకపోతే ఇప్పుడు అగ్ర హీరోల సరసన వచ్చిన అవకాశాలను వదులుకోకుండా సినిమాలు చేస్తూనే అప్పుడప్పుడు లేడీ ఓరియంటెడ్ పాత్రల్లో మెరుస్తూ తమ అభిరుచులను తీర్చుకుంటున్నారు. ఇప్పుడొస్తున్న కుర్రహీరోల వయసుకు వీరి వయసుకు మధ్య తేడా కూడా ఉండడంతో హీరోయిన్‌లుగా పాత్రలు రాకపోవడం ఒక కారణం కాగా.. నిన్నటి తరం హీరోలుగా ఉన్న సీనియర్ హీరోలకు ఇప్పుడొచ్చే నూతన కథానాయకలకు వయసు తేడా ఉండడంతో ఏజ్ తేడాతో పాటు నటనానుభవం కూడా కొంత తేడా ఉండడంతో ఈ హీరోయిన్‌లనే ఫిక్స్ చేస్తుండడంతో కూడా ఒక రకంగా హీరోయిన్‌లుగా బిజీగా ఉండడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఇక వీరి వయసు గురించి ఒకసారి మాట్లాడుకుంటే దాదాపు థర్టీ ప్లస్‌లో ఉన్నారు. పెళ్ళి వయసు వచ్చినప్పటికీ అవకాశాలు వస్తున్నాయి కదాని పెళ్ళి మీద ఆసక్తి కనబరచడంలేదనేది వాస్తవం. అలా చూసుకుంటే.. ఇటీవల బాహుబలితో సంచలనం విజయం సాధించి దేవసేనగా మంచి క్రేజ తెచ్చుకుంది అనుష్క. ప్రభాస్ కాంబినేషన్‌లో వీరి నుండి బిల్లా, మిర్చి వంటి హిట్ సినిమాలు వచ్చాయి. అదీగాక వీళ్ళిద్దరి కెమెస్ట్రీ కూడా ఆన్ స్క్రీన్ మీద చూడడానికి చాలా బావుంటుందని ఇండస్ట్రీ టాక్. అలాగే బాహుబలి తరువాత ప్రభాస్– అనుష్కలు ఇద్దరు పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు కూడా ఇండస్ట్రీలో హల్‌చల్ చేశాయి. కానీ ఆ తరువాత అవి వట్టి రూమర్స్ అని తేలాయి. అయితే అనుష్క ఇంట్లో ఈ స్వీటీకి పెళ్ళి చేయాలని దానికోసం సంబంధాలు కూడా చూస్తున్నారని తెలుస్తుంది. అయితే తగిన మ్యాచ్ ఏది సెట్ కాకపోవడంతో అనుష్క పెళ్ళి కోసంపూజలు, వ్రతాలు కూడా చేస్తున్నారని టాక్. పెళ్ళి మాటలు జరుగుతున్నప్పటికీ అనుష్క సినిమాలు చేయడంలో ఆసక్తిగానే ఉంది. హ్యాపిడేస్, 100% లవ్, బద్రినాథ్, ఊసరవెల్లి, రెబల్, అభినేత్రి, బాహుబలి తదితర చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది తమన్న. బాహుబలిలో అవంతికగా తను పోషించిన పాత్రకు చాలా మంచి అప్లాజ్ వచ్చింది ఈ మిల్కీబ్యూటీకి. హీరోయిన్‌గా అవకాశాలు కొంత తగ్గడంతో స్పెషల్ క్యారెక్టర్స్‌పై ఇంట్రస్ట్ చూపిస్తోంది తమన్న. కాకపోతే ప్రస్తుతం కెరీర్ స్లోగా ఉన్న ఈ మిల్కీబ్యూటీ త్వరలో పెళ్ళి చేసుకోబోతోందని ఫిలింనగర్ సమాచారం. తర్వాత.. నీ మనసు నాకు తెలుసు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై వర్షంతో ప్రేక్షకుల్లో మంచి స్థానం సంపాదించుకుంది త్రిష. ఇప్పటి వరకు ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన త్రిష స్టార్ హీరోలందరి సరసన నటించింది. హీరోయిన్‌గా కొంత హవా తగ్గడంతో లీడ్ రోల్స్ చేయడంలో మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం స్పెషల్ క్యారెక్టర్స్‌కు ఇంట్రస్ట్ చూపిస్తుంది త్రిష. కెరీర్‌లో హీరోయిన్‌గా టాప్ స్టేజ్‌కి వెళ్ళిన త్రిష గతంలో రానాతో ప్రేమాయణం సాగించినట్టుగా కొన్ని వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం చేతిలో పెద్దగా సినిమాలు లేని త్రిష ఆలోచనలు పెళ్ళి మీదకు మళ్ళాయని త్వరలో పెళ్లి చేసుకోబోతోందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం.









ఇటీవల మంచి సక్సెస్‌ఫుల్ చిత్రాలతో ముందుకు దూసుకుపోతోంది శ్రుతి హాసన్. సంఘమిత్ర చిత్రంతో వార్తల్లో కెక్కింది శ్రుతి. ఈ సినిమా కోసం కథకనుగుణంగా యుద్ధ పోరాటాల కోసం కత్తి విన్యాసాలు నేర్చుకున్న విషయం కూడా తెలిసిందే. ఇంతలో ఏమైందో కానీ సంఘమిత్ర సినిమా శ్రుతి చేయడంలేదనే వార్త హాట్‌టాపిక్‌గా మారింది. ఈ సినిమా చేయకపోవడానికి కారణం తగిన స్క్రిప్టు కరక్ట్‌గా లేదని, యూనిట్ పక్కా ప్లానింగ్‌లో లేదని శ్రుతిహాసన్ చెప్పడం విశేషం. అయితే అసలు విషయం మాత్రం శ్రుతిహాసన్ ప్రేమలో పడిందని త్వరలో పెళ్ళి చేసుకునే ఆలోచనలో శ్రుతి ఉన్నట్టు సంఘమిత్ర సినిమా కమిట్ అయితే రెండు మూడు ఏళ్ళు సినిమా కోసం లాక్ అవాల్సి వస్తుందని, అప్పటి దాకా ఆగే ఓపిక తనకు లేకపోవడంతో ఈ సినిమా నుంచి తప్పుకున్నట్టు తెలుస్తుంది. ఇదే క్రమంలో దాదాపు అగ్ర కథానాయకులతో నటించిన శ్రియ తాజాగా బాలకృష్ణతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కొత్త తరం నాయికల ప్రవేశంతో హీరోయిన్‌గా శ్రియకు అవకాశాలు తగ్గాయనే చెప్పాలి. సీనియర్ హీరోలతో తప్పా కుర్ర





లతో అవకాశాలు లేక సీనియర్ హీరోలతో వచ్చిన సినిమాలు చేస్తూ మధ్యమధ్యలో స్పెషల్ సాంగ్స్ చేస్తూ కెరీర్ వెళ్ళదీస్తుంది శ్రియ. కాగా ప్రస్తుతం స్లో కెరీర్‌తో ముందుకు వెళ్తున్న శ్రియ త్వరలో వివాహం చేసుకోబోతోందని తెలుస్తుంది. ఈ వార్త ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతుంది. లక్ష్మి, తులసి, దుబాయ్‌శీను, అదుర్స్, సింహా, శ్రీరామరాజ్యం, బాబు బంగారం వంటి సూపర్ హిట్ చిత్రాలతో వరుస సక్సెస్‌లను అందుకుంటూ తనకంటూ ఒక బ్రాండ్ మార్క్‌ను క్రియట్ చేసుకుని కోట్ల రూపాయల రెమ్యూనరేషన్ డిమాండ్ చేసే రేంజ్‌కు వెళ్ళింది నయనతార. అయితే ప్రస్తుతం నూతన హీరోల రాకతో హీరోయిన్‌గా అవకాశాలు తగ్గడంతో కొత్త తరహా పాత్రలపై మొగ్గు చూపుతోంది నయన్. ఆ తరహాలో వచ్చిందే డొర. ఇటీవల డొర సినిమాలో లేడీ ఓరియంటెడ్‌గా లీడ్‌రోల్‌ను ప్లే చేసింది నయనతార. ఇదంతా రీల్ లైఫ్‌లో ఒక నయన్‌ది ఒక భాగమైతే రియల్ లైఫ్‌లో త్వరలో పెళ్ళి చేసుకోబోతోందని వార్త సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. గతంలో శింబుతో ప్రేమాయణం కొనసాగించి ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది నయనతార. ఇద్దరు పెళ్ళి కూడా చేసుకోబోతున్నారని అందరూ అనుకున్నారు. అంతలో ఏమైందో కానీ ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తడంతో ఇద్దరూ ఎవరికి వారు సైలెంట్ అయి కెరీర్‌పై శ్రద్ధ చూపించారు. ఆ తర్వాత మళ్ళీ నయనతార ప్రభుదేవాతో కొన్నాళ్ళు ప్రేమలో పడి మళ్ళీ వార్తల్లో కెక్కి సంచలనం సృష్టించింది. వీళ్ళిద్దరు కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారి పెళ్ళి పెళ్ళి దాకా వెళ్ళి ఆగిపోయారు. ఇవన్నీ సినిమా పరిశ్రమలో కామనే. మరి ఇండస్ట్రీలో పెళ్ళి పరంగా ఇంత క్రేజ్ తెచ్చుకున్న నయనతార త్వరలో పెళ్ళి చేసుకోబోతోందని తెలుస్తుంది.



మళ్ళీ ప్రేమిస్తే

రామా రీల్స్ పతాకంపై జాన్ సుధీర్ పూదోట నిర్మాతగా 'ప్రేమిస్తే' భరత్, రుహాని శర్మ, అంగనా రాయ్ హీరో, హీరోయిన్లుగా నిర్మిస్తున్న చిత్రం మళ్ళీ ప్రేమిస్తే. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. సెప్టెంబర్ నెలలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ప్రేమిస్తే చిత్రం తర్వాత భరత్ చేస్తున్న ప్రేమ కథా చిత్రం. భరత్ తనను ప్రేమించిన అమ్మాయి మోసం చేస్తే తను పడ్డ స్ట్రగుల్ ని ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు దర్శకుడు. విజయ్ కురకాల సంగీత దర్శకత్వంలో 5 పాటలను ఎంతో చక్కగా రూపుదిద్దారు. ప్రేమిస్తే చిత్రం తర్వాత ఈ 'మళ్ళీ ప్రేమిస్తే' చిత్రం అంత ఘన విజయం సాధిస్తుందని చిత్ర నిర్మాత, దర్శకులు ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు.



సినీ రాజకీయ సమక్షంలో ప్రేమిక పాటల విడుదల



ఎస్ వి ఎన్ రావు సమర్పణలో దేశాల ఆర్ట్ మూవీస్ పతాకంపై, స్టార్ లైన్ మూవీస్ నిర్మాణం లో తనీష్ ,శృఎతి యుగళ్ హీరో ,హీరోయిన్ లుగా నటించిన చిత్రం ప్రేమిక నూతన నిర్మాత దేశాల లక్ష్మయ్య నిర్మిస్తుండగా .మహేంద్ర దర్శకత్వం వహించారు.

చిత్రం ఆడియో ఇటీవల రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు మధ్య అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు :యమ్ యల్ ఎ రసమయి బాలక్రిష్ణ ,నేను లోకల్ దర్శకుడు త్రినాథ్ రావ్, డాన్స్ మాస్టర్ గణేష్, ,మన్నెం గోవర్ధన్ రెడ్డి,కోవ లక్ష్మి ,పురాణం సతీష్, బుక్కా గోపాల్,చిన్మయి,ఉమ, వెంకట కృఎష్ణ, జలగం జగన్,శివకుమార్,బొంతు శ్రీదేవి, గట్టు రామచంద్ర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

చిత్రం ఆడియో పాటలు మాంగో మ్యూజిక్ ద్వారా విడుదలయ్యాయి.తెలుగు కబాలి ప్రొడ్యూసర్, గణేష్ మాస్టర్, త్రినాద్ రావు లు బిగ్ సి డి రిలీజ్ చేశారు. ఆడియో సి ,డీ.లను త్రినాథ్ రావు చేతులు మీదగా చిత్ర యూనిటీకి అంద జేసారు.చిత్రసమర్పకుడు ఎస్ వి ఎన్ రావు మాట్లాడుతూ... .లవ్ అండ్ మదర్ సెంటిమెంట్ తో నాచురాలిటీకి అతి దగ్గర లో పల్లెటూరి బ్యాగ్రౌండ్ లోనడిచే ఈ కథ లో కొంతమంది అల్లరి చిల్లర గా అమ్మాయిలు వెనుకతిరిగే యువకులకు ,అమ్మాయిల్ని పెళ్లి చేసుకోవాలంటే ప్రేమిస్తే సరిపోద్ది , అదే అమ్మాయిని పోషించాలంటే సంపాదించాలి అన్న నిజం తెలుసుకున్న మరుక్షణం వాళ్ళ జీవితంలో కి ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి, వాళ్ళ ప్రేమలోను ,జీవితంలో ను గెలిచారా? ఓడారా ? అన్నది ఈచిత్రం లోని ముఖ్యఅంశం, ఎమోషన్ కమర్షియల్ టచ్ తో ఉద్వేగ భరితంగా ఈ కథ రూపుదిద్దుకున్నది . మంచి మెలోడితో ఎనిమిది పాటలను నూతన సంగీత దర్శకుడు దిలీప్ బండారి కంపోజ్ చేశారు.

టీజర్‌తో అటెన్షన్ తీసుకొచ్చిన శర్వానంద్ మహానుభావుడు



శర్వానంద్ హీరోగా, మెహరీన్ హీరోయిన్‌గా, మారుతి దర్శకత్వంలో యు.వి.క్రియోషన్స్ బ్యానర్ లో వంశి, ప్రమోద్‌లు సంయుక్తంగా తెరకెక్కిస్తున్న చిత్రం మహానుభావుడు. ఒక్క సాంగ్ మినహా షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం టీజర్ ని విడుదల చేశారు. హీరో శర్వానంద్ చాలా ఢిఫ్రెంట్ క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు. నా పేరు ఆనంద్ నాకో ఓసిడి వుంది.. ఓ సిడి అంటే బిటెక్, ఎమ్ టెక్ టాంటి డిగ్రీలు కాదు డిజార్డర్.. ఈ లక్షణాలు అతి శుభ్రం, విపరీతమైన నీట్ నెస్.. అంటూ వాయిస్ ఓవర్ తో స్టార్ట్ చేసారు.. మేకింగ్ పరంగా యు.వి క్రియేషన్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాలేదనే విషయం టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ చెప్పె మాట్.. ఇటలీ, ఆస్ట్రియా, క్రోయెషియా లాంటి విదేశాల్లో మరియు పోలాచ్చి, రామెజిఫిల్మ్‌సిటి, హెదరాబాద్ లో ని అందమైన లోకేషన్స్‌లో షూటింగ్ జరుపుకుంది. పక్కా ఫ్యామిలి ఎంటర్‌టైనర్ ఈ చిత్రం తెరకెక్కింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమి సందర్భంగా విడుదల చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ.. మా బ్యానర్ లో శర్వానంద్ హీరోగా చేస్తున్న మూడవ చిత్రం మహానుభావుడు క్యారక్టరైజేషన్‌తో కామెడి పండించగల చాలా అరుదైన దర్శకుల్లో మారుతి మహానుభావుడు. ఈరోజు విడుద ల చేసిన మా టీజర్ చూస్తే కామెడి ఏ రేంజిలో ఉండబోతుందో అర్థమవుతుంది. ట్రైలర్ ని త్వరలోనే విడుదల చేస్తాము.

సెప్టెంబర్ రెండో వారంలో ప్రాజెక్ట్ విడుదల

ఎస్.కె. అబ్దుల్లా సమర్పణలో ఎస్.బి.కె ఫిల్మ్ కార్పోరేషన్ నిర్మిస్తోన్న చిత్రం ప్రాజెక్ట్ . ఈ చిత్రంలో సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు సి.వి.కుమార్. నిర్మాతలు ఎస్.కె. బషీద్, ఎస్.కె. కరిమున్నీసా. ఈ చిత్రం సెప్టెంబర్ రెండో వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన ఎస్.కె. బషీద్ చిత్ర విశేషాలను మీడియాకి వివరించారు. ఆయన మాట్లాడుతూ.. మా ఈ ప్రాజెక్ట్ జెడ్ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. / సర్టిఫికెట్‌ని సెన్సార్ సభ్యులు ఇచ్చారు. చిత్రం చాలా బాగా వచ్చింది. సందీప్‌కిషన్ ఈ చిత్రంలో డిఫరెంట్ రోల్‌లో నటించాడు. అతడి కెరీర్‌లో ఈ చిత్రం పెద్ద హిట్ చిత్రంగా నిలబడుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఈ చిత్రం కాన్సెప్ట్ అంత కొత్తగా ఉంటుంది. జిబ్రాన్ చాలా మంచి మ్యూజిక్‌ని ఇచ్చాడు. ప్రేక్షకులు డిజప్పాయింట్ అయ్యే మూవీ మాత్రం కాదని పక్కాగా చెబుతున్నా. రాబోయే పది సంవత్సరాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయనేదే ఈ చిత్ర కథ. సెన్సార్ వాళ్ళు కూడా ఈ చిత్రం చాలా బాగుందని టీమ్‌ని మెచ్చుకున్నారు. త్వరలో ఆడియో ఫంక్షన్‌ని నిర్వహించి, సెప్టెంబర్ రెండోవారంలో చిత్రాన్ని ప్రేక్షుల ముందుకు తీసుకువస్తాము. ఈ చిత్రంతో పాటు మరో రెండు చిత్రాలు మా బ్యానర్‌లో రెడీ అవుతున్నాయి. మా ఈ ప్రాజెక్ట్ విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాను..అని అన్నారు.



పైసా వసూల్ సెన్సార్ పూర్తి

తమ్ముడూ... నేను జంగిల్ బుక్ సినిమా చూడల . కాని అందులో పులి నాలాగే ఉంటుందని చాలామంది చెప్పారు. అది నిజమో కాదో మీరే చెప్పాలి... మందేసిన మదవుటేనుగునిరా! క్రష్ ఎవ్రీవన్'...

అంటూ డైలాగులతో, 'మావా.. ఏక్ పెగ్గు లా..' పాటతో నందమూరి బాలకష్ణ అభిమానులను ఖుషీ చేశారు. టీజర్, స్టంపర్ తో 'పైసా వసూల్'పై భారీ అంచనాలు నెలకొనేలా చేశారు దర్శకుడు పూరి జగన్నాథ్. నిర్మాత వి. ఆనందప్రసాద్ రాజీపడకుండా నిర్మించారని టీజర్, స్టంపర్ చూపించాయి. భవ్య క్రియేషన్స్ పతాకంపై ఆయన నిర్మించిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 1న గ్రాండ్ రిలీజ్ కు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా వి. ఆనందప్రసాద్ మాట్లాడుతూ – సెన్సార్ బోర్డ్ యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. సినిమా బాగా వచ్చింది. బాలకృఎష్ణ గారి అభిమానులు కోరుకునే అంశాలన్నీ పుష్కలంగా ఉన్నాయి. ఫుల్ ఎనర్జిటిక్ క్యారెక్టర్ ని బాలయ్య అద్భుతంగా పోషించారు. డూప్ లేకుండా ఆయన చేసిన యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులను థ్రిల్ కు గురి చేస్తాయి. అభిమానులను ఖుషీ చేస్తాయి. పూరి జగన్నాథ్ గారు ఓ కొత్త బాలయ్యను చూపించారు. అనూప్ రూబెన్స్ ఇచ్చిన పాటలకు మంచి స్పందన లభిస్తోంది. మా బేనర్ లో బాలయ్యతో మేం నిర్మించిన ఈ తొలి చిత్రం ఘనవిజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.

శ్రీయ, ముస్కాన్, కైరా దత్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్‌హాలీవుడ్ నటుడు కబీర్ బేడి ప్రత్యేక పాత్ర పోషించారు. ఇంకా అలీ, పృఎథ్వీ, పవిత్రా లోకేష్, విక్రమ్ జిత్ తదితరులు నటించారు.

అశ్వనీ లోహానీ చేతులకే రైల్వే పగ్గాలు



న్యూఢిల్లీ: రైల్వేబోర్డు సారథిగా పగ్గాలు చేపట్టడానికి బోర్డులోనే ముగ్గురు సీనియర్ అధికారులు ఉన్నా వారెవరూ కాకుండా ఎయిరిండియా సీఎండీ అశ్వనీ లోహానీని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం రెండు సంస్థల్లోనూ చర్చనీయాంశంగా మారింది. లోహానీకి గతంలో రైల్వేలో పనిచేసిన నేపథ్యం ఉంది. దాంతోపాటు ఎయిరిండియాకు నిర్వాహణ పరమైన కీలక సంస్కరణలు తీసుకురావడంలో ఆయన వేసిన ముద్ర కూడా ప్రభుత్వ ఎంపికకు ప్రధానకారణంగా భావిస్తున్నారు. ఎయిరిండియా వర్గాలు మాత్రం ఈ వార్త తమను ఏమాత్రం రుచించలేదని అంటున్నాయి. మృదుభాషిగా ఉంటూనే కఠిన చర్యలు తీసుకోవడంలో లోహానీ మహా దిట్ట. నైతిక స్థైర్యం దిగజారిపోయిన ఉద్యోగుల్లో ఆయన కొత్త స్ఫూర్తిని నింపారని ఎయిరిండియా సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. ప్రతి ఉద్యోగితో కరచాలనం చేసిన ఏకైక చైర్మన్ ఆయనేనన్నారు. ఈ నెలాఖరుకు ఆయన అక్కడ పగ్గాలు చేపట్టి రెండేళ్లు పూర్తవుతుంది. సంస్థలో ఖర్చుల్ని క్రమబద్ధం చేయడంలో కృతకృత్యులయ్యారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.300 కోట్ల నిర్వహణాపరమైన లాభాలను ఆర్జించడంలో, మొత్తం ఆదాయాన్ని రూ.22,146 కోట్లకు చేర్చడంలో లోహానీది కీలక పాత్ర. నికర నష్టాలూ రూ.3643 కోట్లకు తగ్గాయి.


ప్రభుత్వాన్ని దించేందుకు వ్యూహం

- తమిళనాడులో దినకరన్ వర్గం యత్నం
- స్పీకర్ ద్వారా బల నిరూపణకు యత్నాలు
- శశికళ వ్యవహారాలపై దర్యాప్తు ముమ్మరం
- 19 ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు విజ్ఞప్తి



చెన్నై: అన్నాడీఎంకే వర్గాల విలీనంతో అన్నీ సర్దుకుంటాయనుకున్నా, ప్రభుత్వానికి కొత్త సమస్యలు తలనొప్పి తెచ్చిపెడుతున్నాయి. ముఖ్యమంత్రిని మార్చాలని టీటీవీ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. దీంతో తమిళనాట మరోమారు రాజకీయం వేడెక్కింది. పురట్చి తలైవి అమ్మ పేరవై రాష్ట్ర కార్యదర్శి పదవి నుంచి మంత్రి ఉదయ్‌కుమార్‌ను తప్పించి ఆయన స్థానంలో ఎమ్మెల్యే మారియప్పన్ కెన్నడీని దినకరన్ తాజాగా నియమించారు. మంత్రి వీరమణి కామరాజ్, ఎమ్మెల్యే రాజన్ చెల్లప్పలను పార్టీ పదవుల నుంచి, మరో మంత్రి విజయభాస్కర్‌ను కరూర్ జిల్లా పార్టీ కార్యదర్శి పదవి నుంచి తొలగిస్తున్నట్లు కూడా ప్రకటించారు. విజయభాస్కర్ స్థానంలో ఎమ్మెల్యే వి.సెంథిల్ బాలాజీని నియమించినట్లు దినకరన్ తెలిపారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం దృష్టి పెట్టారు. పలువురు మంత్రులతో సమావేశమై వ్యూహరచన చేసినట్లు సమాచారం. దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు పుదుచ్చేరిలోని రిసార్ట్‌లో బస చేయడంతో క్యాంపు రాజకీయం మళ్లీ మొదలైంది. స్పీకర్ ధనపాల్‌ను ముఖ్యమంత్రిగా, దిండిగల్ శ్రీనివాసన్‌ను ఉపముఖ్యమంత్రిగా చేస్తామని టీటీవీ తన మద్దతుదారులకు ఒక సందేశం పంపారన్న ప్రచారం సాగుతోంది. అలా చేస్తే 28 మంది దళిత వర్గం, దేవర్‌కులానికి చెందిన ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకోవచ్చని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న 19 మందికి తోడు మరో 13 మంది తమవైపు చేరుతారని పేర్కొంటూ టీటీవీ దినకరన్, దివాకరన్‌లు కలిసి ఈ పథకం రచించారని ప్రచారం సాగుతోంది. శాసనసభ నియమావళి ప్రకారం 24 మంది ఎమ్మెల్యేలు కోరితే స్పీకర్ బల నిరూపణకు అనుమతించాల్సి ఉన్నందున ఆ మేరకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఆదాయాన్ని మించిన ఆస్తుల కేసులో కారాగార శిక్ష అనుభవిస్తున్న శశికళ, సమీప బంధువు ఇళవరసి చెరసాల నుంచి లోపాయికారీగా బయటకు వచ్చి రాజకీయ అనుయాయుల నివాసానికి వెళ్లేవారని వచ్చిన ఆరోపణలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు కర్ణాటక అవినీతి నియంత్రణ దళం (ఏసీబీ) ఉన్నతాధికారులు ప్రకటించారు. సంబంధిత అధికారులు ఈ అంశంపై బుధవారం బెంగళూరులో స్పందిస్తూ ఈ విషయం వెల్లడించారు. శశికళ, ఇళవరసి చెరసాలకు సమీపంలోని హొసూరు రోడ్డులో ఉంటున్న ఓ ప్రజాప్రతినిధి ఇంటికి వెళ్లి వచ్చేవారని ప్రస్తుత రహదారి సురక్షిత విభాగం డి.ఐ.జి. (పూర్వపు కారాగార శాఖాధికారిణి) రూపా అనడకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారని సమాచారం. ఆ ప్రజా ప్రతినిధి నివాసంలో తమిళనాడు ప్రభుత్వ పరిపాలన తీరు తెన్నుల్ని సమీక్షించి విధాన నిర్ణయాలు, రాజకీయాలపై చెన్నై నుంచి వచ్చిన రాజకీయ నేతలతో మంతనాలు సాగించేవారని అనుమానిస్తున్నారు. కారాగార శిక్షననుభవిస్తున్న శశికళ తన కేసులో ఇచ్చిన తీర్పును సమీక్షించాలంటూ చేసుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు బుధవారం తోసిపుచ్చింది. తమిళ రాజకీయం గంటకో మలుపు తిరుగుతోంది. పళనిస్వామి ప్రభుత్వాన్ని కూల్చేందుకు శశికళ, దినకరన్ వర్గం ప్రయత్నిస్తోంది. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు పళనిస్వామి, పన్నీర్ సెల్వం వర్గం తంటాలు పడుతోంది. దినకరన్ వెంట ఉన్న 19 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని ప్రభుత్వ చీఫ్ విప్ రాజేంద్రన్ గురువారం శాసనసభ స్పీకర్‌కు పి ధనపాల్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై దినకరన్ వర్గం స్పందించింది. చీఫ్ విప్ ప్రతిపాదనపై కోర్టును ఆశ్రయిస్తామని ఎమ్మెల్యే తంగ తమిళ సెల్వం తెలిపారు. ముఖ్యమంత్రి పళనిస్వామిని మార్చాలని మాత్రమే తాము కోరుతున్నామన్నారు. దినకరన్‌కు సీఎం పదవిపై ఆశలేదని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆయన పార్టీని నడపడం లేదని ఎమ్మెల్యే వట్రివేల్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పన్నీర్ సెల్వంను కూడా పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వీరిద్దరినీ తప్పించి వేరెవరికి పదవులు అప్పగించినా తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. కొంత మంది అవినీతి మంత్రులను కూడా తప్పించాల్సిన అవసరముందన్నారు. బలపరీక్షలో పళనిస్వామి సర్కారుకు వ్యతిరేకంగా ఓటు వేస్తామన్నారు. కాగా, పుదుచ్చేరి రిసార్ట్‌లో ఉన్న దినకరన్ వర్గం ఎమ్మెల్యేలను బెంగళూరు తరలించనున్నట్టు వార్తలు వస్తున్నాయి.

వారి డిగ్రీలపై పరిశీలన పూర్తి చేయండి



న్యూఢిల్లీ: నకిలీ డిగ్రీలతో న్యాయవాదులుగా చలామణీ అవుతున్నవారిని ఏరివేయడానికి వీలుగా న్యాయవాదుల డిగ్రీ పట్టాల పరిశీలనను పూర్తి చేసేందుకు అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు చివరి అవకాశం ఇస్తున్నట్లు సుప్రీం కోర్టు బుధవారం ప్రకటించింది. అన్ని బార్ కౌన్సిళ్ల నుంచి సమాధానాలు వచ్చిన తర్వాత స్థాయీ నివేదికను తమకు సమర్పించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ)ని ఆదేశించింది. డిగ్రీ పట్టాల పరిశీలన నిమిత్తం దరఖాస్తుల్ని సమర్పించడానికి న్యాయవాదులకు 15 రోజుల గడువునిస్తున్నట్లు జస్టిస్ ఆర్.కె.అగర్వాల్, జస్టిస్ ఎ.ఎం.సప్రేల ధర్మాసనం తెలిపింది. న్యాయవాదులు ఈ దరఖాస్తుల్ని సమర్పించాక పరిశీలన ప్రక్రియను నెలరోజుల్లోగా రాష్ట్రాల బార్ కౌన్సిళ్లు పూర్తి చేయాలని ఆదేశించింది. విశ్వవిద్యాలయాలు ఈ డిగ్రీల పరిశీలనకు ఎలాంటి రుసుములు వసూలు చేయకూడదు. పరిశీనల పూర్తయ్యాక అర్హులైన న్యాయవాదుల జాబితాను రాష్ట్రాల బార్ కౌన్సిళ్లు రూపొందించి, ఎన్నికలకు తేదీలను ప్రకటించాలి. ఈ పనిని డిసెంబరు 31లోగా పూర్తి చేసి, బీసీఐకి సమాధానం పంపాలి. పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించడానికి, న్యాయవాదుల పేర్లతో ఓటర్ల జాబితాను రూపొందించడానికి సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తిని కేటాయించాల్సిందిగా కోరాలని బీసీఐని ఆదేశిస్తున్నాం. అవసరమైన చర్యలన్నీ బీసీఐ తక్షణం తీసుకోవాలి అని స్పష్టం చేసింది. తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది.

సుష్మా ఎక్కడ ఉన్నారు?



విదిషా: కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మస్వరాజ్ సొంత పార్లమెంటు నియోజకవర్గమైన మధ్యప్రదేశ్‌లోని విదిషకు దూరంగా ఉంటున్నారు. దీంతో ఆ ప్రాంతానికి చెందిన ప్రజలకు ఆమెపై ఎక్కడలేని కోపం వచ్చింది. ఈ నేపథ్యంలో విధిషాలోని పలు కూడళ్లలో సుష్మా కనిపించుట లేదు అనే పోస్టర్లు విరివిగా వెలిశాయి. దీనిలో అదృశ్యమైన ఎంపీ కోసం వెతుకులాట అని పైన ముద్రించారు. ఈ పోస్టర్ ఆనంద్ ప్రతాప్ సింగ్ అనే వ్యక్తి పేరిట వెలువడింది. విదిషా ఎంపీ సుష్మా స్వరాజ్ ఒకవేళ ఎవరికైనా కనిపిస్తే మీకోసం ఇక్కడి ప్రజలంతా ఎదురు చూస్తున్నారని చెప్పండి అని దానిలో పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ సోని ఈ విషయంపై మాటాడుతూ ఈ పోస్టర్ గురించి నాకింత వరకూ తెలియలేదు. అనారోగ్యంతో బాధపడుతున్నసుష్మ ఎక్కువగా ప్రయాణాలు సాగించలేరు. అయినా ఆమె ఇటీవలే భోపాల్‌ను సందర్శించారు. అప్పుడు ఈ ప్రాంతానికి చెందినవారు ఆమెను కలుసుకున్నారని వివరించారు.

పంజాబ్, హర్యానాలో అప్రకటిత బంద్



- అత్యాచారం కేసులో ఆధ్యాత్మిక గురువు
- రామ్ రహీమ్‌పై నేడు వెల్లడికానున్న తీర్పు
- హర్యానా పంజాబ్, చండీగఢ్‌లో అసాధారణ ఏర్పాట్లు
- 'దేవుడిపై నమ్మకముంది కోర్టుకు వస్తా'

న్యూఢిల్లీ: వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు డేరా సచ్చా సౌదా అధిపతి బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్. పంజాబ్, హరియాణాల్లో లక్షలాది భక్తులున్న అతను హత్య, అత్యాచారం కేసుల్లో నిందితుడు. ఇద్దరు మహిళాభక్తులపై లైంగికదాడి కేసులో అతనిపై ఈనెల 25న పంచకులలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. ఈ తీర్పు నేపథ్యంలో పంజాబ్, హరియాణా, చండీగఢ్ (కేంద్రపాలిత) ప్రభుత్వాలు కనీవినీ ఎరుగనిరీతిలో భద్రత ఏర్పాట్లు చేశాయి. భారీఎత్తున అల్లర్లు చెలరేగే అవకాశాలుండటంతో రెండు రాష్ట్రాల పోలీసు, భద్రత సిబ్బంది విస్తృతంగా మోహరించారు. అదనంగా కేంద్రం 110 కంపెనీల బలగాలను పంపించింది. మరో 115 కంపెనీలను పంపించాలని హరియాణా ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. అవసరమైతే కర్ఫ్యూ విధించడానికి సిద్ధం చేస్తున్నారు. పరిస్థితులను బట్టి సైన్యం సహకారం తీసుకుంటామని హరియాణా ప్రకటించింది. ఈనెల 25న రామ్ రహీమ్‌ను వ్యక్తిగతంగా హాజరు కావాలని సీబీఐ కోర్టు ఆదేశించడంతో.. అతనికి సంఘీభావం ప్రదర్శించేందుకు ఇప్పటికే లక్ష మంది అనుచరులు పంచకులలోని తమ ఆధ్యాత్మిక కేంద్రానికి చేరుకున్నారు. ఈ సంఖ్య భారీగా పెరగవచ్చని అంచనా. జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పంచకులకు రాకపోకలు సాగించే అన్ని బస్సులను రద్దు చేశాయి. 2002లో ఇద్దరు సాధ్వీల (మహిళా భక్తులు)పై అత్యాచారానికి పాల్పడినట్లు రామ్ రహీమ్ సింగ్‌పై కేసు నమోదైంది. 2007లో అభియోగాలు నమోదు కాగా.. బాధిత మహిళల వాంగ్మూలాన్ని సీబీఐ నమోదు చేసిన అనంతరం విచారణ ప్రారంభమైంది. ఒక జర్నలిస్టు హత్యకేసులో కూడా నిందితుడు. అత్యాచారం కేసుకు రామ్ రహీమ్ వ్యక్తిగతంగా హాజరు కాకుండా వీడియో కాన్ఫరెన్సును కోరవచ్చని సమాచారం. కాగా రామ్ రహీమ్ సింగ్ ఎట్టకేలకు గళం విప్పారు. శాంతి, సంయమనం పాటించాలని తన భక్తులకు సూచించారు. కోర్టుకు హాజరవుతానని ట్విటర్ ద్వారా వెల్లడించారు. చట్టం పట్ల నాకు అమితమైన గౌరవముంది. చట్టాలను ఎల్లప్పుడు గౌరవిస్తాను. నడుంనొప్పితో బాధపడుతున్నప్పటికీ న్యాయస్థానం ఎదుట హాజరవుతాను. దేవుడిపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. మీరంతా శాంతియుతంగా ఉండాలని హిందీలో రహీమ్ సింగ్ ట్వీట్ చేశారు. తన ఆశ్రమంలో ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 15 ఏళ్ల నాటి రేప్ కేసులో పంచకుల సీబీఐ కోర్టు రేపు తీర్పు వెలువరించనుంది. ఈ నేపథ్యంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతలు కాపాడేందుకు ఎటువంటి భద్రతా ఏర్పాట్లు చేపట్టారో తెలువుతూ సవివరమైన నివేదిక సమర్పించాలని పంజాబ్-హర్యానా హైకోర్టు.. హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది. జాట్ల ఆందోళన సందర్భంగా చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించింది.

మొహర్రం నాడు నిమజ్జనానికి వద్దు



కోల్‌కతా: దుర్గామాత విగ్రహాల నిమజ్జనం, ముస్లింలు భక్తిపూర్వకంగా సంతాపం పాటించే మొహర్రం ఒకేరోజున రావడం పశ్చిమ బెంగాల్‌లో ఉత్కంఠ రేపుతోంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకేరోజున రావడంతో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ బుధవారం దుర్గాపూజ నిర్వాహకులు, ముస్లిం మతపెద్దలు, ఇతర మతాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు వేడుకలు ఒకేరోజున ఉన్న నేపథ్యంలో మతసామరస్యాన్ని పాటించే దిశగా వ్యవహరించాలని ఆమె కోరారు. దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సెప్టెంబర్ 30వ తేదీన ప్రారంభం అవుతుందని, అయితే, అక్టోబర్ 1న మొహర్రం దృష్ట్యా ఆ రోజు విగ్రహాల నిమజ్జనానికి అనుమతించబోమని, అక్టోబర్ 2వ తేదీ నుంచి నాలుగో తేదీ వరకు యథాతథంగా నిమజ్జనం సాగుతుందని ఆమె ఈ సమావేశంలో స్పష్టం చేశారు. మత ఉద్రిక్తతలు, ఘర్షణలు తలెత్తకూడదన్న ఉద్దేశంతోనే అక్టోబర్ 1న దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి అనుమతించడం లేదని పేర్కొన్నారు. విగ్రహాల నిమజ్జనం, మొహర్రం ఊరేగింపులు ఎదురుపడితే.. అవాంఛనీయ ఘటనలు జరుగుతాయనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అయితే, మమత నిర్ణయంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం ద్వారా హిందు, ముస్లింలను విడగొట్టడానికి, రాజకీయ లబ్ధి పొందడానికి మమత సర్కారు ప్రయత్నిస్తున్నదని మండిపడింది.

పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు



వాషింగ్టన్: ఉగ్రవాదులకు ఊతమిస్తుండడాన్ని పాకిస్థాన్ కొనసాగించినట్లయితే దానికి తగ్గ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇద్దరు అమెరికా మంత్రులు హెచ్చరించారు. నాటో-యేతర కూటమిలో ప్రధాన భాగస్వామి హోదాను పాక్ కోల్పోవాల్సి వస్తుందన్నారు. వందల కోట్ల డాలర్ల మేర సాయాన్ని అమెరికా నుంచి పాకిస్థాన్ పొందుతున్నా, ఉగ్రవాదులకు ఆశ్రయాన్ని మాత్రం కొనసాగిస్తోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఒకరోజులోనే ఈ ఇద్దరు నేతలు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈసారి పాకిస్థాన్‌పై ట్రంప్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఖాయమని అమెరికా రక్షణ మంత్రి జేమ్స్ మాటిస్ చెప్పారు. గతంలోనూ ఇలాంటి హెచ్చరికలు చేసినా చర్యలు తీసుకోకపోవడంపై బుధవారం ఆయన్ని విలేకరులు ప్రశ్నించారు. ఏం జరుగుతుందో చూస్తూ ఉండండని ఆయన సమాధానమిచ్చారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్‌లపై ట్రంప్ వ్యూహాన్ని ఆచరణలో పెట్టడానికి సన్నాహాలు చేయాల్సిందిగా సైనిక బలగాల ఉన్నతాధికారుల్ని ఆయన ఆదేశించారు. అమెరికా-పాక్ మధ్య విశ్వాసం తగ్గుతోంది. పాకిస్థాన్‌లో తాలిబన్, ఇతర సంస్థలు ఎదుగుతున్న తీరును చూస్తే ఒకానొక దశలో అవి పాక్ ప్రభుత్వ సుస్థిరతకే సవాల్‌గా నిలుస్తాయనేది స్పష్టమవుతోందన్నారు. భారత్‌ను నెపంగా చేసుకుని ఉగ్రవాదులకు పాకిస్థాన్ మద్దతునిస్తోందని అమెరికా జాతీయ భద్రత మండలి అధికార ప్రతినిధి మైఖేల్ అంటన్ చెప్పారు. ఉగ్రవాదులకు పాక్ నేరుగా మద్దతునిస్తోందని ఆరోపించారు.

భారత వ్యాపారవేత్తపై ట్రంప్ విద్వేష జ్వాల

ట్రంప్ ఓ జుగుప్సాకర వ్యక్తి



న్యూయార్క్: అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్త రవిన్ గాంధీపై.. దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు విద్వేషపూరిత దూషణలకు దిగారు. శ్వేతజాతి ఆధిపత్యవాదులను ట్రంప్ వెనకేసుకురావడాన్ని నిరసిస్తూ.. ఇకపై అధ్యక్షుడి ఆర్థిక ఎజెండాకు మద్దతు ఇవ్వబోనని ఇటీవల రవిన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థకు వ్యాసం రాశారు. అయితే దీనిపై ట్రంప్ మద్దతుదారులు అక్కసు వెళ్లగక్కారు. ఆన్‌లైన్ వేదికగా రవిన్‌ను అభ్యంతరకర పదజాలంతో దూషించారు. వాటిలో ట్రంప్ మహిళాభిమాని ఒకరు తనకు పంపిన వాయిస్‌మెయిల్‌ను రవిన్ బయటపెట్టారు. నీ చెత్తనంతా తీసుకొని భారత్‌కు వెళ్లిపో. నిక్కీ హేలీ (ఐరాసలోని అమెరికా రాయబారి, భారత సంతతి మహిళ)ని వెంట తీసుకువెళ్లు. ఇక్కడున్న బౌద్ధ విగ్రహాలనూ కూలుస్తాం. వెళ్లి చెత్తతో నిండిన నీ దేశాన్ని శుభ్రపరుచుకో అంటూ అసభ్యమైన భాషలో మహిళ చేసిన వ్యాఖ్యలున్న ఆడియో క్లిప్‌ను సామాజిక మాధ్యమాల్లో రవిన్ పోస్ట్ చేశారు. భద్రత సిబ్బంది ఉన్న ఇంట్లో ఉంటున్న నాకు సమస్యలు ఎదురుకాకపోవచ్చు. సామాన్యులు ఎన్నో బాధలకు గురవుతున్నారు అని రవిన్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిజంగా ఓ జుగుప్సాకరమైన వ్యక్తి సుమా! అంటూ హిల్లరీ క్లింటన్‌వ్యాఖ్యానించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారం రోజుల్లో పోటాపోటీగా జరిగిన చర్చా కార్యక్రమాల్లో ఒకసారి ట్రంప్ వ్యవహరించిన తీరుతో తనకు ఒళ్లంతా తేళ్లు..జెర్రులు పాకినంత కంపరం పుట్టిందని ఆమె అన్నారు. హిల్లరీరాసిన వాట్ హ్యాపెండ్ పుస్తకంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అందులోని కొన్ని భాగాలను అమెరికా టీవీ నెట్‌వర్క్ ఎంఎస్ఎన్‌బీసీలో చదివి వినిపించారు. అమెరికా మీడియాలో అత్యధికులు ఏ మాత్రం నిజాయితీ లేనివారంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దుమ్మెత్తిపోశారు. జాతి విద్వేషకులకు ఓ వేదికను ఇస్తున్న లాబీయింగ్ సాధనాలుగా మీడియాను అభివర్ణించారు. మంగళవారం అరిజోనా, ఫీనిక్స్‌లలో జరిగిన ర్యాలీల్లో ది న్యూయార్క్ టైమ్స్, ది వాషింగ్టన్‌పోస్ట్, సీఎన్ఎన్‌లపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఫాక్స్ న్యూస్‌పై మాత్రం ప్రశంసలు కురిపించారు. ఫీనిక్స్‌లో టంప్ పాల్గొన్న ఓ భారీ బహిరంగ సభా వేదిక వెలుపల భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు పెప్పర్ స్ప్రేను ప్రయోగించారు.

గో మూత్రంతో రూ. 60 వేలు ఆదాయం



న్యూఢిల్లీ: గోమూత్రంతో సంపాదన కూడా సాధ్యమవుతుందట. ఏడాదికి రూ. 50 నుంచి 60 వేల వరకూ సంపాదించవచ్చుట. అంటే ప్రతీ నెలా రూ. 5 వేల రూపాయలు అందుతాయన్నమాట. దీనిపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పలు వివరాలు అందించారు. ఇటీవల మంత్రివర్యులు పాడి పరిశ్రమ, రైతుల సమస్యలు, ఉపాధి మార్గాలతో కూడిన ఒక లేఖను ప్రధాని మోదీకి రాశారు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఒక ఆవు మల, మూత్రాదుల ద్వారా సంబంధిత రైతు ప్రతీయేటా రూ. 50 నుంచి 60 వేల వరకూ సంపాదించవచ్చని దానిలో పేర్కొన్నారు. అలాగే ప్రతీ పంచాయతీలో గోశాలలను ఏర్పాటుచేసి వాటిని సంరక్షించడం వలన రూ. 30 వేల నుంచి 50వేల వరకూ ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. దీనికితోడు పలువురికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు.

తలాఖ్ తీర్పు స్పష్టంగా ఉంది



న్యూఢిల్లీ: ట్రిపుల్ తలాఖ్ కు ఇస్లాం సాంప్రదాయాలకు వ్యతిరేకమన్న సుప్రీం కోర్టు ఆరు నెలలో అందుకు అవసరమైన చట్టం చేయాలంటూ పార్లమెంట్‌కు సూచించిన విషయం తెలిసిందే. అయితే ధర్మాసనం ఇచ్చిన తుది తీర్పు కాపీలో స్పష్టత కొరవడిందంటూ సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ గురువారం మరోసారి అంశాన్ని అత్యున్నత న్యాయస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తరవున వాదనలు వినిపించిన సిబల్ తీర్పు కాపీలోని చివరి పేజీ(395వ) ప్రతిని సమర్పించి తీర్పుపై స్పష్టత కోరారు. బెంచ్ లోని మెజార్టీ సభ్యుల అభిప్రాయం విషయంలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని చెప్పారు. అయితే తామిచ్చిన తీర్పు చాలా స్పష్టంగా ఉందని, ఎలాంటి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రధాన న్యాయమూర్తి ఖేహర్ బదులిచ్చారు. ఒకవేళ దీనిపై మరింత వివరణ కావాలంటే మాత్రం దరఖాస్తు చేసుకోవచ్చంటూ సిబల్ కు సూచించింది. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో 3;2 నిష్పత్తిలో ట్రిపుల్ తలాఖ్ పై తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే.

రక్షణ కల్పించాల్సిన వారే

శ్రీనగర్: ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసే దొంగ అవతారమెత్తాడు. ఓ నిస్సహాయ వ్యక్తి వద్ద నుంచి సొమ్ములు కొట్టేసిన ఘటన జమ్ముకాశ్మీర్‌లో వెలుగు చూసింది. రోడ్లపైన అడుక్కునే బిచ్చగాడి వద్ద నుంచి ఓ హెడ్ కానిస్టేబుల్ డబ్బులు కొట్టేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై స్పందించిన పోలీసు అధికారులు నిందితుడిని విధుల నుంచి తొలగించి అరెస్టు చేశారు. జమ్ముకశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో మునవ్వర్ హుస్సేన్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

ఆధార్ లింక్ అవసరమా?

- ఆధార్‌పై అభ్యంతరాలను ప్రస్తావించని సుప్రీం కోర్టు
- వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కాదని కేంద్రం వాదన
- ఆధార్ విధానం వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘిస్తోంది
- 2015లో సుప్రీంకోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు




ముంబై : వ్యక్తిగత గోప్యతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చర్చనీయాంశంగా మారింది. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డులకు, మొబైల్ కంపెనీ సిమ్‌లకు ఆధార్ కార్డు లింక్‌పై సందిగ్ధత ఏర్పడింది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని పేర్కొన్న సుప్రీంకోర్టు, ఆధార్‌పై అభ్యంతరాలను ప్రస్తావించలేదు. కానీ ఆధార్ విషయంలోనే ఈ వ్యక్తిగత గోప్యత అంశం తెరపైకి వచ్చింది. ఆధార్ కార్డు లింక్ విషయంపై విచారణ సమయంలో వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కాదని కేంద్రం వాదించింది. దీంతో అసలు కేసు మొదలైంది. ఆధార్ విధానం వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘిస్తోందంటూ 2015లో సుప్రీంకోర్టును పిటిషనర్లు ఆశ్రయించారు. వీటిపై పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం ప్రజా బాహుళ్యంలో గోప్యత వివరాలు దుర్వి ని యోగమయ్యే అవకాశాలున్నాయని ఆగస్టు 2న పేర్కొంది. కానీ నేడు వెలురించిన తీర్పులో మాత్రం ఆధార్ గురించి ప్రస్తావించకపోవడం సందిగ్ధత పరిస్థితికి దారితీసింది. బ్యాంకు ఖాతాలు, ప్రభుత్వ పథకాలు వంటి వాటికి తప్ప నిసరి చేస్తున్న ఆధార్ కార్డు వివరాలు, వ్యక్తిగత గోప్యత కిందకే వస్తాయని పలువురు న్యాయవా దులంటున్నారు. ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ నిబంధనలు తీసుకురావడం అప్రకటిత ఎమర్జెన్సీ కిందకే వస్తుందన్నారు.

ఆధార్ అప్‌లోడ్‌తో అన్ని వివరాలు బహిర్గతమవుతాయని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇప్పటికే దేశవ్యాప్తంగా 80 శాతం ఆధార్ కార్డు ప్రక్రియ పూర్తయింది. బ్యాంకు ఖాతాలకు ఆధార్ కార్డును లింక్‌చేసే గడువు ఈ ఏడాది చివరి వరకు ఉండగా... ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ చేయాలంటే ఆధార్ నెంబర్ ఉండాలనే నిబంధన దాదావు పూర్తయింది. పాన్ కార్డులకు ఆధార్‌ను లింక్ చేసే ప్రక్రియను కూడా ప్రభుత్వం చేపట్టింది. ఇవన్నీ వ్యక్తిగత గోప్యత కిందకు వస్తాయా? వస్తే ప్రభుత్వం తప్పనిసరి చేస్తున్న ఆధార్ కార్డు వివరాలు మనం ఇవ్వకపోయినా పర్వాలేదా? అనేది ఇప్పుడు తేలాల్సి ఉంది. ఈ పీటముడిపై ఏర్పడిన సందిగ్ధతను తొలగించేందుకు ఐదుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం గోప్యత అనే ప్రాథమిక హక్కును ఆధార్ కార్డు ఉల్లంఘిస్తుందా? అనే దానిపై తీర్పు చెప్పనుంది.

28 నుంచి కౌన్ బనేగా కరోడ్‌పతి



న్యూఢిల్లీ: అమితాబ్ బచ్చన్ ప్రయోక్తగా వ్యవహరిస్తున్న టీవీ రియాలిటీ షో కౌన్ బనేగా కరోడ్‌పతి మరోసారి అందరినీ అలరించేందుకు సిద్ధమైంది. సోనీ ఛానల్‌లో ఈ నెల 28 నుంచి ఇది ప్రసారం కానుంది. మొదటి ఎపిసోడ్‌లో గత 17 సంవత్సరాల కేబీసీ ప్రయాణాన్ని ప్రసారం చేయనున్నారు. గత సీజన్లకు మించి ఈసారి షోకు మరిన్ని హంగులను జతచేశారు. ఈసారి ఫోన్ ఏ ఫ్రెండ్ ఫార్మెట్‌లో మార్పులు చేశారు. పోటీదారుల కాల్ స్థానంలో వీడియో కాల్ ఏ ఫ్రెండ్ మాధ్యమంలో ప్రశ్న అడగాల్సి ఉంటుంది. అలాగే జోడీదార్ అనే కొత్త ఫీచర్‌ను పరిచయం చేస్తున్నారు. దీని వలన వివిధ దశల్లో ఫ్రెండ్ సహాయం తీసుకునే అవకాశం కలుగుతుంది. ఈసారి షోలో సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు అవకాశం కల్పించడంలేదు. షో ఆరు వారాల పాటు ప్రసారం కానుంది. షోలో ప్రశ్నలను మరింత కఠినంగా తీర్చిదిద్దారు. అలాగే ప్రేక్షకులకు కూడా ఈ పోటీలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.



భారత ఉపరాష్ట్రపతి

శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు

తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి
విచ్చేస్తున్న సందర్భంగా

హార్దిక స్వాగతం

పౌర సన్మానం

మరియు

ప్రధానమంత్రి పట్టణ గృహ నిర్మాణ పథకం క్రింద 2లక్షల 25వేల గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

26 ఆగస్టు, 2017, ఉదయం 11.00 గం॥లకు, స్థలం: సచివాలయం, వెలగపూడి, అమరావతి.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-